సాక్షి 24|7
నాగర్‌కర్నూల్
బుధవారం 23-8-2017

సరిహద్దు చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న రవాణాశాఖ అధికారులు (ఫైల్)



లైసెన్స్, రిజిస్ట్రేషన్ల కోసం బారులు తీరిన వాహనదారులు (ఫైల్)



ఆదాయం అదుర్స్

రవాణాశాఖ ఖజానా గలగల

- జోగుళాంబ గద్వాల జిల్లాకు మొదటిస్థానం
- ఐదో స్థానం దక్కించుకున్న మహబూబ్‌నగర్
- జిల్లా ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు 113.85శాతం నమోదు
- పాయింట్లు అమలులోకి వస్తే మరింత పెరిగే అవకాశం
- సత్ఫలితాలనిస్తున్న అవగాహన కార్యక్రమాలు

సాక్షి, గద్వాల: రాష్ట్రంలోనే జోగుళాంబ గద్వాల జిల్లా రవాణా శాఖపరంగా ఆదాయంలో దూసుకుపోతోంది. కొత్త జిల్లాల ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు ప్రతినెలా ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్‌కు తగ్గకుండా వాహన పన్నులు వసూలు చేస్తూ ముందంజలో నిలుస్తోంది. తెలంగాణ సరిహద్దు, అక్షరాస్యత, అభివృద్ధిలో వెనకబడిన జిల్లాగా ముద్రపడినా వాహన పన్నుల వసూళ్లలో మాత్రం అదుర్స్ అనిపించింది. గత ఏడాది అక్టోబర్ నుంచి ఈ ఏడాది జూలై వరకు పరిశీలిస్తే జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. ఇక మహబూ బ్‌నగర్ జిల్లాకు ఐదో స్థానం దక్కింది. జోగుళాంబ గద్వాలకు, మహబూబ్‌నగర్ జిల్లాలకు అంతర్‌రాష్ట్ర సరిహద్దులు

మిగతా 2వ పేజీలో ▶

> *కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత గత అక్టోబర్ నుంచి జూలై 31 నాటికి జోగుళాంబ గద్వాల జిల్లాకు రూ.25.72 కోట్ల లక్ష్యం నిర్దేశించగా రూ.29.28 కోట్లు అంటే 113.85శాతం ఆదాయం వసూలైంది. ఇచ్చిన లక్ష్యం కంటే 13శాతం అంటే రూ.3.56కోట్లు అదనంగా వసూలైనట్లయింది. అదే విధంగా మహబూబ్‌నగర్ జిల్లా రూ.52.46 కోట్ల లక్ష్యంలో రూ.48.2 5 కోట్ల వసూలుతో 91.98 శాతం ఆదాయాన్ని నమోదు చేసి టాప్-10లో స్థానం దక్కించుకుంది.*

సింగోటానికి అరుదైన గౌరవం

- కామన్ సర్వీస్ సెంటర్ నిర్వహణలో దేశంలోనే మొదటి స్థానం
- ఐదు నెలల్లో రూ.4కోట్ల లావాదేవీలు
- ఢిల్లీలో నిర్వాహకురాలిని సత్కరించిన కేంద్ర న్యాయశాఖ మంత్రి

- కొల్లాపూర్ రూరల్

వివరాలు మెయిన్‌లో..

మినీ FOCUS సాక్షి బుధవారం ఆగస్టు | 23 | 2017

నేటి మినీ ఫోకస్ 9 లో..



జిల్లాకేంద్రం ఆస్పత్రిలో పిల్లలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వార్డు

చైల్డ్ కేర్

- జిల్లా ఆస్పత్రిలో మెరుగైన సేవలు
- శిశువుల కోసం ప్రత్యేక వార్డు
- పిల్లల వైద్య నిపుణుల నియామకం
- నిరుపేద తల్లిదండ్రులకు తగ్గిన భారం

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన చేసిన తర్వాత ఏరియా ఆస్పత్రులను ప్రభుత్వం జిల్లా ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసి, మెరుగైన సేవలు అందించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగానే ప్రభుత్వ ఆస్పత్రిలోనే ప్రసవాలు జరగాలనే ఉద్దేశంతో అమ్మ ఒడి, కేసీఆర్ కిట్ వంటి పథకాలు తీసుకొచ్చింది. దీంతో పేద, మధ్య తరగతి గర్భిణుల ప్రసవాల సంఖ్య ఆస్పత్రిలో

మిగతా 2వ పేజీలో ▶

వెంటిలేటర్ ఏర్పాటుచేయాలి



ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని వసతులు ఉన్నా ప్రైవేటు వైద్యమే మిన్న అనుకునే వారు ఆ ఆలోచన విధానం మార్చుకోవాలి. అనవసరంగా సిరప్‌లు వాడి పిల్లలను అనారోగ్యం పాలు చేయవద్దు. ఆరునెలల వరకు తల్లిపాలనే పట్టించడం వల్ల పిల్లలు బలంగా ఎదుగుతారు. ప్రభుత్వం అందించే భుజం, వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి. దీంతో పాటు ఫొటోథెరపీలో కూడా ఉంచవచ్చు. క్యాల్షియం, డీ-3 వంటి మందులను వాడాలి. ఇవి ప్రభుత్వ ఆస్పత్రిలోనే అందుతాయి. ప్రభుత్వం వెంటిలేటర్ కూడా ఏర్పాటు చేసి, అన్ని రకాల వైద్యులను నియమిస్తే పూర్తి వైద్యం అందుతుంది.

– డాక్టర్ రోహిత్

ఆదిత్యుడి వర్ణశోభితం ..






నాగర్‌కర్నూల్‌లో మంగళవారం సాయంత్రం సూర్యాస్తమయం వర్ణశోభితంగా కనిపించి కనువిందు చేసింది. సోమవారం సూర్యగ్రహణం అనంతరం మంగళవారం ఈ దృశ్యాలు కనిపించడంతో ప్రజలు ఆసక్తిగా చూశారు. గ్రహణానంతరం ఇలా కనిపించడంతో దీనిని ఆకాశ అద్భుతంగా పలువురు అభివర్ణించారు. ఆదిత్యుడి అస్తమయం అద్భుతంగా ఉందన్నారు.

– 'సాక్షి' స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నాగర్‌కర్నూల్

చైల్డ్ కేర్

▶ మొదటి పేజీ తరువాయి



చిన్నారిని పరీక్షిస్తున్న డాక్టర్ రోహిత్

రోజురోజుకు పెరుగుతోంది. ఇంతవరకు బాగానే ఉన్నా ప్రసవ అనంతరం చిన్న పిల్లలకు వైద్యం అందించడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని గుర్తించిన ప్రభుత్వం ఇటీవల చిన్నపిల్లల వైద్య నిపుణులను సైతం నియమించారు. నాగర్‌కర్నూల్ ఏరియా ఆస్పత్రిలో డాక్టర్ రోహిత్ ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు ప్రత్యేక వార్డును ఏర్పాటు చేసి వైద్యం అందిస్తున్నారు. ముఖ్యంగా అప్పుడే పుట్టిన పిల్లలకు శ్వాస ఆడకపోయినా, కళ్ల సంబంధిత సమస్యలు, టీకాల వంటివి వేయించడంలో శ్రద్ధ వహిస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఆస్పత్రిలోనే గర్భిణులు ప్రసవించడం కోసం సుముఖత చూపుతున్నారు.

తల్లిదండ్రులకు తగ్గిన భారం

గతంలో చిన్న పిల్లల వైద్య నిపుణులు లేకపోవడంతో ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవించిన చిన్నపిల్లల బాగు కోసం ప్రైవేటు ఆస్పత్రుల వెంట పరుగులు పెట్టాల్సిన పరిస్థితి. అప్పుడే పుట్టిన పిల్లవాడికి ఉమ్మ నీరు తీయడంతో పాటు భుజం టీకాలు, వ్యాధి నిరోధక టీకాలు వంటివి వేయించడం కోసం వేల రూపాయలు ఖర్చు చేసుకోవాల్సిన పరిస్థితి ఉండేది. ఒక్కో చిన్నారికి తమ తల్లిదండ్రులు దాదాపు రూ.10వేల వరకు ప్రైవేటు ఆస్పత్రిలో చెల్లించుకునేవారు. ప్రస్తుతం ఆస్పత్రిలో వైద్యుల నియామకంతో భారం తగ్గడంతో పాటు ఆందోళన తగ్గింది. దీంతో పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఆస్పత్రిలోనే వైద్యం పొందుతున్నామనే భావన పెరుగుతోంది.

పెరిగిన ప్రసవాల సంఖ్య

జిల్లాలోని 20మండలాల్లో 24ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, నాలుగు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లతో పాటు జిల్లాలోని ఏరియా ఆస్పత్రి ఉన్నా అన్ని ఆస్పత్రుల్లో అన్ని రకాల వైద్యులు లేకపోవడంతో చేసేది లేక ప్రైవేటు ఆస్పత్రులకే వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. రెండు నెలల క్రితం రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ కిట్‌తో పాటు అమ్మ ఒడి పథకం తీసుకురావడంతో ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య నాలుగింతలైంది. గతంలో ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాలు జరగడమంటే గొప్ప విషయంగా చెప్పుకునే వారు. అలాంటిది ఒక్కో ప్రాథమిక హెల్త్ సెంటర్‌లో నెలకు 20చొప్పున ప్రసవాలు జరగాలని నిబంధన విధించడంతో అధికారుల్లోనూ గుబులు మొదలైంది. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని ఆశా, అంగన్‌వాడీలు సైతం ప్రభుత్వ ఆస్పత్రిలోనే ప్రసవాలు చేయించుకోవాలనే ప్రచారం ముమ్మరం చేస్తున్నారు. దీంతో జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఒకటికి నాలుగురెట్లు ప్రసవాలు పెరుగుతున్నాయి. ఇందులో భాగంగానే ఏరియా ఆస్పత్రిలో నూతనంగా నియమించిన చిన్నపిల్లల వైద్య నిపుణుడికి తీరిక లేకుండా పోతుంది. దీంతో ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యం అందుతుందని సామాన్యుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

ఆదాయం అదుర్స్ !

▶ మొదటి పేజీ తరువాయి

ఉండటంతో నిర్దేశించిన లక్ష్యానికి తగినట్లుగా ఆదాయం వచ్చింది. మొత్తంగా కొత్త జిల్లాల ఆవిర్భావం తర్వాత గత 10 నెలల్లో తెలంగాణ రాష్ట్రంలోని 31 జిల్లాలకు సంబంధించి ఆదాయాన్ని పరిశీలిస్తే 88.40శాతం నమోదైంది. జోగుళాంబ గద్వాల జిల్లా మాత్రం 113.85శాతం ఆదాయంతో తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచింది. అయితే, ఆదాయం ఫుల్‌గా ఉన్నప్పటికి.. సిబ్బంది నియామకం, సౌకర్యాలలో మాత్రం ఆర్టీఏ పరిస్థితి దారుణంగా ఉంది. వాటిని అధిగమిస్తే ఆదాయం మరింత పెరిగే అవకాశం ఉంది.



జోగుళాంబ గద్వాల జిల్లా డీటీఓ కార్యాలయం

రాష్ట్రానికి రూ.2,376.34కోట్ల ఆదాయం..

గతేడాది అక్టోబర్ నుంచి జూలై 31 నాటికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రవాణా శాఖకు రూ.2,688.07కోట్ల ఆదాయం వసూలు చేయాలని లక్ష్యం ఉండగా 2,376.34 కోట్ల ఆదాయాన్ని వాహన పన్నుల రూపంలో వసూలు చేసింది. రవాణాశాఖకు వాహనాల త్రైమాసిక పన్నులు, జీవితకాల పన్నులు, ఫీజులు, సేవల పన్ను, జరిమానాలు, తదితర వాటి ద్వారా ప్రతి ఏటా ఆదాయం వస్తోంది. తెలంగాణలోని 31 జిల్లాలను పరిశీలిస్తే జోగుళాంబ గద్వాల జిల్లా రికార్డు స్థాయిలో ఆదాయాన్ని ఆర్జించింది. జిల్లా ఆవిర్భావం తర్వాతా అక్టోబర్ నుంచి గతనెల(జులై–31) నాటికి జోగుళాంబ గద్వాల జిల్లాకు రూ.25.72కోట్ల లక్ష్యం ఉండగా రూ.29.28కోట్లు అంటే 113.85శాతం ఆదాయాన్ని వసూలు చేసింది. ఇచ్చిన లక్ష్యం కంటే 13శాతం అంటే 3.56కోట్లు అదనంగా వసూలు చేసి చేసింది. అదే విధంగా మహబూబ్‌నగర్ జిల్లా లక్ష్యం రూ.52.46 కోట్లు కాగా, రూ.48.2 5 కోట్లు వసూలుతో 91.98 శాతం ఆదాయాన్ని నమోదు చేసి టాప్–10లో స్థానం దక్కించుకుంది.

చెక్‌పోస్టుల ద్వారా ఆదాయం

జోగుళాంబ గద్వాల జిల్లాలోని ఆలంపూర్ వద్ద ఉన్న రవాణాశాఖ అంతర్‌రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు నుంచి ఆదాయం ఎక్కువగా రావడం వల్ల టార్గెట్‌కు మించి ఆదాయం నమోదవుతోంది. ఆంధ్రప్రదేశ్–తెలంగాణ సరిహద్దున ఉన్న ఈ జాతీయ రహదారి నుంచి వేలాది వాహనాలు ఇతర రాష్ట్రాలకు వెళ్తుంటాయి. ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా అనుమతి పత్రాలు పొందాల్సి ఉంటుంది. దీనివల్ల ప్రభుత్వానికి భారీగా ఆదాయం వస్తోంది. అదే విధంగా జిల్లాలో నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు సత్ఫలితాలను ఇచ్చాయి. మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని మహబూబ్‌నగర్ – కర్నాటక రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన కృష్ణా సమీపంలో అంతర్‌రాష్ట్ర రవాణా చెక్‌పోస్టు ద్వారా కూడా మహబూబ్‌నగర్ జిల్లా రవాణాశాఖకు ఆదాయం సమకూరుతోంది. ఆదాయం ఫుల్‌గా ఉన్నప్పటికీ జోగుళాంబ గద్వాల జిల్లా రవాణాశాఖలో కనీస సౌకర్యాలు లేని పరిస్థితి. సరిపడా ఉద్యోగులు లేకపోవడం, సొంతభవనం లేక పోవడం వల్ల ఇక్కట్ల మధ్యే విధులు నిర్వహిస్తున్న పరిస్థితి ఉంది. ప్రభుత్వం సౌకర్యాలు పెంచితే మరింత ఆదాయం వచ్చే అవకాశం ఉంది.

పాయింట్ల విధానం అమలైతే మరింత ఆదాయం

రోడ్డు భద్రత నిబంధనలు అమలు చేయడంలో ప్రభుత్వం పాయింట్ల విధానాన్ని అమలులోకి తెచ్చింది. నిబంధనల ఉల్లంఘనకు పాల్పడుతున్న వారికి పాయింట్లు ఇస్తూ 12పాయింట్లు దాటితే లైసెన్స్ రద్దు చేసే విధానం అమలులోకి తీసుకొచ్చింది. ఈ విధానం ప్రస్తుతం హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ ప్రాంతాలలో అమలు చేస్తున్నారు. పీడీఏ మిషన్లు, సర్వర్లు పూర్తిగా అందుబాటులోకి వస్తే ఈ విధానం అన్ని జిల్లాల్లో అమలు చేసే అవకాశాలున్నాయి. తద్వారా ఆదాయం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

అవగాహన కార్యక్రమాలతో సత్ఫలితాలు



జోగుళాంబ గద్వాల జిల్లా ఆవిర్భావం తర్వాతా మొదటిసారిగా నిర్వహించిన సమావేశంలోనూ కలెక్టర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే రవాణాశాఖను మొదటిస్థానంలో నిలపాలని టార్గెట్‌గా నిర్ణయించుకున్నాం. అందుకు అనుగుణంగా నాలుగు నెలల పాటు రోడ్డు భద్రత నిబంధనలు, వాహన చట్టాలపై అవగాహన కల్పించేందుకు ప్రజాదర్బార్లు నిర్వహించడం జరిగింది. జిల్లాలోని 12 మండలాలకు ఎంవీఐలను పంపి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. దీనికితోడు పోలీసు తనిఖీలు పెరగడం వల్ల వాహనదారుల్లో మార్పు వచ్చింది. దీని వల్ల ఆదాయం పెరిగింది.

– గంధం లక్ష్మి, జిల్లా రవాణాశాఖ అధికారి, జోగుళాంబ గద్వాల

ఎస్సీ వర్గీకరణపై స్పందించకుంటే పతనం తప్పదు

అచ్చంపేట: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే విషయంలో చొరవ చూపని రాజకీయ పార్టీలకు వచ్చే ఎన్నికల్లో మాదిగల సత్తా చూపించే విధంగా పనిచేస్తామని ఎంఎస్‌ఎఫ్ జిల్లా ఇన్‌చార్జ్ సౌట కాశీం మాదిగ అన్నారు. అచ్చంపేటలోని సాహితీ పారామెడికల్ కళాశాలలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలుపుతున్న రాజకీయ పార్టీలు చట్టబద్ధత విషయంలో ఎందుకు చొరవచూపడం లేదని ప్రశ్నించారు. మాదిగ విద్యార్థి నాయకులు ప్రతి గ్రామంలోని మాదిగ విద్యార్థులను చైతన్యం చేసే దిశగా పనిచేయాలని కోరారు. వర్గీకరణతోనే ఎస్సీ ఉపకులాల భవిష్యత్ ఆధారపడి ఉందని, వచ్చే పార్లమెంటు సమావేశాల్లోగా చట్టబద్ధత కల్పించని పక్షంలో 2019లో అచ్చంపేట నియోజకవర్గం నుంచి ఎంఆర్‌పీఎస్ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిని బరిలో నిలుపుతామని చెప్పారు. కార్యక్రమంలో ఎంఎస్‌ఎఫ్ డివిజన్ కార్యదర్శి లక్ష్మణ్, వివిధ కళాశాలల అధ్యక్షులు శివకృష్ణ, బాబు, అనిల్, వెంకటేష్, లక్ష్మి పాల్గొన్నారు.

సెమినార్‌కు విద్యార్థులను ఎంపికచేయాలి

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: జిల్లాలోని జెడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలల్లో 8 నుంచి పదో తరగతి వరకు చదివే విద్యార్థులకు 'స్వచ్ఛభారత్–విజ్ఞాన సాంకేతిక పాత్ర–వాగ్దానాలు– సవాళ్లు' అనే అంశంపై గ్రామ, మండలస్థాయిలో సెమినార్లను నిర్వహించాలని జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు ఆదేశించారు. మంగళవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో సెమినార్లు నిర్వహించి గెలుపొందిన విద్యార్థుల వివరాలను ఈనెల 25లోగా మండల అధికారులకు పంపాలన్నారు. అనంతరం మండలకేంద్రాల్లో ఈనెల 30వ తేదీ లోగా సెమినార్లు నిర్వహించి వారి వివరాలను జిల్లాకేంద్రానికి పంపాల్సి ఉందన్నారు. మండలాల నుంచి ఎంపికైన ఒక విద్యార్థి పేరును జిల్లా సైన్స్ ఆఫీసర్ కృష్ణారెడ్డికి పంపాలన్నారు. జిల్లాస్థాయిలో సెమినార్ సెప్టెంబర్ 12వ తేదీన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెమినార్‌లో హిందీ, ఇంగ్లిష్ లేదా గుర్తింపు పొందిన ఇతర ఏ భాషలోనైనా నిర్వహించవచ్చని పేర్కొన్నారు.

చేటుతెచ్చిన తెలుగు పద్యం

- నిప్పంటించుకున్న విద్యార్థి చికిత్స పొందుతూ మృతి
- విద్యార్థి కుటుంబానికి ఆర్డీఓ, డీఈఓ పరామర్శ
- రూ.1.50లక్షల ఆర్థికసాయం అందజేస్తామన్న అధికారులు


విద్యార్థి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఆర్డీఓ, డీఈఓ తదితరులు

శ్రీరంగాపూర్(కొత్తకోట): ఓ తెలుగు పద్యం తన ప్రాణాలమీద వస్తుందని ఊహించలేకపోయాడు ఆ విద్యార్థి.. ఉపాధ్యాయుడు కొట్టిన దెబ్బలు ఆ చిరు ప్రాయాన్ని తీవ్రంగా గాయపరిచాయి. ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన త్రీ ఆర్స్ కార్యక్రమంలో భాగంగా కచ్చితంగా పాఠాలు చదవాలని ఉపాధ్యాయులు ఒత్తిడి తీసుకురావడం అతని పాలిట శాపంగా మారింది. తెలుగు పద్యం సరిగ్గా నేర్వలేదని టీచర్ చితకబా దడంతో ఆ విద్యార్థి మనస్తాపానికి గుర య్యాడు. ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకోగా.. పరిస్థితి విషమిం చడంతో సోమవారం రాత్రి కన్నుమూ శాడు. శేరుపల్లికి చెందిన నాగన్న, జయమ్మ దంపతులకు ఇద్దరు కొడు కులు. మొదటి కొడుకు వెంకటేష్ ప్రస్తుతం ఉపాధ్యాయ శిక్షణ కోర్సు చేస్తుండగా, రెండవ కుమారుడు ఆనంద్(11) శేరుపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మూడవ తరగతి చదువుతు న్నాడు. తెలుగు పద్యం బాగా నేర్వకపో వడంతో ఉపాధ్యాయుడు కొట్టాడని ఈనెల 17న సాయంత్రం ఒంటిపై కిరో సిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. 80శాతం కాలిన గాయా లతో హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం అందించినా లాభం లేకపోయింది. పరిస్థితి విషమించడంతో సోమవారం రాత్రి చనిపోయాడు. ఉపాధ్యాయుడు కొట్టడంతోనే తాను ఆత్మహత్య చేసు కున్నట్లు విద్యార్థి ఆనంద్ మరణ వాంగ్మూలం ఇచ్చాడని పోలీసులు తెలిపారు. ఐదురోజులుగా మృత్యువుతో పోరాడుతున్న తమ కుమారుడు తుది శ్వాస విడవడంతో ఆ తల్లిదండ్రుల రోద నలు మిన్నంటాయి.

తల్లిదండ్రుల మండిపాటు

శేరుపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మూడవ తరగతి విద్యార్థి ఆనంద్‌ను పద్యం నేర్చుకురానందుకు కొట్టడంతో మనస్తాపానికి గురై ఆత్మ హత్య చేసుకోవడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఉపాధ్యా యుడు, పాఠశాల హెచ్ఎంపై గాని అటు అధికారులు, ఇటు పోలీసులు ఇప్పటివ రకు చర్యలు తీసుకోకపోవడంపై కుటుం బసభ్యులు, గ్రామస్తులు మండిపడుతు న్నారు. విద్యార్థులను దండించకూడ దన్న నిబంధనను ఉల్లంఘించి ఎంతో భవిష్యత్ ఉన్న ఓ విద్యార్థి మృతికి కారణ మైన వారిపై చట్టప్రకారం చర్యలు తీసు కోవాలని కోరుతున్నారు.

పరామర్శించిన అధికారులు

విద్యార్థి ఆనంద్ మృతదేహాన్ని మంగళవారం శేరుపల్లి గ్రామానికి తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. వనపర్తి ఆర్డీఓ చంద్రారెడ్డి, డీఈఓ సుశీందర్‌రావు, కొత్తకోట సీఐ సోంనారాయణ సింగ్, తహసీల్దార్ శ్రీనివాస రావు బాధిత కుటుం బసభ్యులను పరామర్శించారు. కలెక్టర్ తరపున బాధిత కుటుంబానికి రూ.1.50లక్షల ఆర్థికసహాయం ప్రకటించారు. విద్యార్థి సోదరుడికి అదే పాఠశాలలో విద్యావలంటీర్‌గా ఉద్యోగం, తండ్రికి ఎలాంటి డిపాజిట్ లేకుండా ఏడు గొర్రెలను అంద జేస్తామని భరోసాఇచ్చారు. విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం తరపున అన్నివిధా లుగా ఆదుకుంటామని హామీఇచ్చారు.

కడుపునొప్పి భరించలేక మహిళ ఆత్మహత్య


మృతురాలు లక్ష్మి

ఊట్కూర్: కడుపునొప్పి భరించలేక వివాహిత మహిళ పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం ఊట్కూర్‌లో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. కర్వ వీధికి చెందిన సాయిబన్న కూతురు లక్ష్మి(19)ని మూడు నెలల క్రితం పగిడిమారి గ్రామానికి చెందిన లింగప్పతో వివాహం జరిపించారు. మృతురాలు రాఖీ పండుగకు పుట్టింటికి వచ్చింది. కడుపునొప్పి బరించలేక తెల్లవారుజామున పురుగుమందు తాగింది. దీంతో స్పృహతప్పిపడింది. గమనించిన కుటుంబ సభ్యులు గమనించి నారాయపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మహబూబ్‌నగర్ జిల్లా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ విషయమై కేసున మోదుచేసి విచారిస్తున్నట్లు ఎస్ఐ విజయకుమార్ తెలిపారు.

గుండెపోటుతో కండక్టర్ మృతి


కృష్ణకుమార్(ఫైల్)

వీపనగండ్ల: బస్సులో ప్రయాణిస్తూ కండక్టర్ మృతి చెందిన సంఘటనతో మండల కేంద్రంలో విషాదఛాయలు అలముకున్నాయి. వీపనగండ్లకు చెందిన జె.కృష్ణకుమార్(28) షాద్‌నగర్ డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. మంగళవారం నాగర్‌కర్నూల్ నుంచి మహబూబ్‌నగర్‌కు వెళ్లే బస్సులో ప్రయాణిస్తూ గుండెపోటుతో మృతి చెందాడు. మే 14న కొల్లాపూర్ మండలం ముక్కాయిపల్లి గ్రామానికి చెందిన వీఆర్వో కల్పనతో ఆయన వివాహమైంది. నాగర్‌కర్నూల్‌లో నివాసం ఉంటున్న వీరు ఉద్యోగ రిత్యా బస్సులో గుండెపోటుకు గురై మృతి చెందడంపై గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. వివాహం చేసుకున్న కొద్దిరోజులకే ఇలా జరగడంతో ఇరువురి కుటుంబాల్లో విషాదం నెలకొంది.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి..

గద్వాల క్రైం: రైలు ఢీ కొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం గద్వాల్‌లో చోటు చేసుకుంది. రైల్వే హెడ్ కానిస్టేబల్ ముజీబ్ రహిమాన్ కథనం మేరకు.. పట్టణంలోని రెండో రైల్వే గేట్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి(25) రైలు ఢీ కొని మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి ఒంటిపై నీలంరంగు గళ్లచొక్కా, ఎరుపురంగు కలిగి ఉన్నాడని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గద్వాల ఏరియా ఆసుపత్రికి తరలించామన్నారు. వివరాలకు 9966444427కు సంప్రదించాలని తెలిపారు.

మద్యం పట్టివేత

అలంపూర్: ఉండవల్లి మండల పరిధిలోని కంచుపాడు వద్ద మద్యం పట్టుబడినట్లు ఎస్ఐ చంద్రమోహన్ రావు తెలిపారు. గ్రామానికి చెందిన బోయ మట్టిలేటి 40 మద్యం సీసాలు తరలిస్తుండగా పోలీసుల సాధారణ తనిఖీల్లో పట్టుబడినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మారమునగాలకు చెందిన నర్సన్ గౌడ్ 50 మద్యం సీసాలు పట్టుబడినట్లు ఎస్ఐ చంద్రమోహన్ రావు తెలిపారు.

బైకులు ఢీకొని వ్యక్తికి గాయాలు

ఖిల్లాఘనపురం: ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న సంఘటనలో ఇద్దరికి కాళ్లు విరిగిన సంఘటన ఖిల్లాఘనపురం మండలం పర్వతాపురంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనంమేరకు పర్వతాపురానికి చెందిన శ్రీనువాసరెడ్డి ఘనపురం నుంచి స్వగ్రామానికి వెళ్తున్నాడు. అదే సమయంలో పర్వతాపురానికి చెందిన నవీన్ ఘనపురం వైపు వస్తున్నాడు. రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయి. వీరిని చికిత్స నిమిత్తం వారిని మహబూబ్‌నగర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ఐదుక్వింటాళ్ల రేషన్‌బియ్యం పట్టివేత

అలంపూర్: ఉండవల్లి పరిధిలోని బైరాపురం శివారులో మంగళవారం 5 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుబడినట్లు ఎస్ఐ చంద్రమోహన్ రావు తెలిపారు. కర్నూలుకు చెందిన కుర్వ జగదీష్ అనే వ్యక్తి సింగవరం తదితర గ్రామాల్లో రేషన్ బియ్యం పోగు చేసి తరలిస్తుండగా బైరాపురం చౌరస్తాలో పట్టుకున్నట్లు తెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

కుక్క దాడిలో ఐదుగురికి గాయాలు

కుక్క దాడిలో ఐదుగురికి గాయాలు

గద్వాలన్యూటౌన్: కుక్కలు దాడిచేసి ఐదుగురిని గాయపర్చిన సంఘటన మంగళవారం గద్వాల మండలం అనంతపురంలో చోటుచేసుకుంది. ఆ గ్రామానికి చెందిన బాలుడు అన్వర్ తన ఇంటిఎదుట ఆడుతుండగా అటుగా వచ్చిన కుక్క అన్వర్‌పై దాడిచేసి గాయపర్చింది. ఆ తర్వాత రాములమ్మ, ఈశ్వరమ్మతో పాటు మరో ఇద్దరు వారి వారి ఇళ్ల ఎదుట పనులు చేసుకుంటుండగా అదే కుక్క వారిపై సైతం దాడిచేసింది. గమనించిన గ్రామస్తులు దానిని వెంబడించి చంపివేశారు. గ్రామంలో కుక్కల సంఖ్య పెరిగిందని తాము తరచూ భయాందోళన చెందుతున్నామని సమస్యల పరిష్కరించాలని తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహిళ మృతి

పెద్దమందడి: ఆడపడుచు మృతిచెందిన సంఘనకు తానను బాధ్యురాలిని చేస్తారేమోనని అనుమానపడి ఓ మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. చికిత్స పొందుతూ విషమించడంతో మంగళవారం మృతిచెందింది. మృతురాలి తండ్రి కథనం మేరకు కొత్తకోట మండలం రాణిపేట చెందిన బోటేమియా రెండవ కూతురు సైదాబేగం (22)ను రెండేళ్ల కిందట పెద్దమందడి వెల్టూర్‌కు చెందిన మొల్ల కాశీంకు ఇచ్చి వివాహం జరిపించారు. కొంతకాలం పాటు భార్యాభర్తలిద్దరూ అన్యోన్యంగానే ఉన్నారు. బతుకుదెరువుకు కొన్ని నెలల క్రితం కర్ణాటక రాష్ట్రంలోని సిరిమొగ్గ జిల్లాకు వలస వెళ్లారు. అక్కడే జీవనం సాగిస్తున్నారు. తన ఆడపడుచు అయిన మహిమూదాతో గొడవ పడడంతో ఆమె బావిలో పడి ఆత్మహత్య చేసుకుంది. ఆడపడుచు మరణానికి తానే కారణమని భావించి సైదాబేగం క్షణికావేశంలో జూలై13న ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. పరిస్థితి విషమించడంతో జులై 29న వనపర్తి జిల్లా ఆస్పత్రికి తీసుకొచ్చారు. చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ లెనిన్ తెలిపారు.

పురుగుమందు నీళ్లు తాగి..

అయిజ: పంటపొలానికి ఉపయోగించే పురుగు మందు కలిపిన నీళ్లను తాగిన రెండు ఎద్దులు అక్కడికక్కడే మృతిచెందాయి. నగరపంచాయతీ పరిధిలోని తుపత్రాల గ్రామంలో అదేగ్రామానికి చెందిన కుర్వ గుండన్న తన పంటపొలంలో పురుగు మందు చల్లేందుకు ఒక డ్రమ్ము నీళ్లలో సరిపడినంత పురుగు మందు కలిపి పెట్టాడు. పంటకు మందు పిచికారీ చేస్తున్న సమయంలో అతని రెండె ఎద్దులు డ్రమ్ములో పురుగు మందు కలిపిన నీటిని తాగాయి. పనిచేస్తున్న రైతు అది గమనించలేదు. ఎద్దులు మృతిచెందడంతో రైతు కన్నీటిపర్యంతమయ్యాడు.

సోలార్ అక్రమాలు బట్టబయలు


సర్వే చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

మూసాపేట(దేవరకద్ర): మండలంలోని నందిపేట సమీపంలో నెలకొల్పుతున్న సోలార్ కంపెనీ యాజమాన్యం ప్రభుత్వ, ప్రైవేటు భూములను కబ్జాచేసి కంచె ఏర్పాటు చేసింది. ఆగ్రహించిన గ్రామస్తులు మూడు రోజులుగా ఆందోళన చేపడుతున్నారు. ఎట్టకేలకు స్పందించిన అధికారులు సర్వే చేయించిన తరవాత అక్రమాలకు గురైతే పరిశీలిస్తామని ఎస్ఐ నరేందర్ చెప్పారు. మంగళవారం రెవెన్యూ అధికారులతో భూములను సర్వే చేయించారు. భూములు కబ్జాకు గురైనట్లు సర్వేలో వెల్లడైంది. దీంతో నక్షాలో ఉన్న దొంగ భూములు, ప్రైవేటు రైతుల భూములను ఆక్రమించుకున్నట్లు తేలింది. వాటిని రెండు రోజుల్లో సరిచేయాలని లేదంటే అధికారికంగా తామే సరి చేస్తామని రెవెన్యూ అధికారులు కంపెనీ యాజమాన్యాన్ని హెచ్చరించారు. నక్షా ప్రకారం ప్రభుత్వ భూమిలో ఉన్న ప్లాట్లను తొలగించాలని, లేదంటే వాటిని ధ్వంసం చేస్తామని హెచ్చరించారు. సర్వేకు వచ్చిన వారిలో గిర్దావర్, వీర్వోలు, సర్వేయర్, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

భగీరథ పనుల్లో అపశ్రుతి


మృతి చెందిన కార్మికుడు

కల్వకుర్తి రూరల్: మండలంలోని సుద్దకల్ గ్రామంలో మిషన్‌భగీరథ పనుల్లో మంగళవారం అపశ్రుతి చోటు చేసుకుంది. భగీరథ పనుల్లో భాగంగా పని చేస్తున్న క్రేన్ రాడ్ అక్కడే పని చేస్తున్న సోనుయాదవ్ (30)పై పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయంపై ఎస్ఐ జలంధర్‌రెడ్డి, సంఘటన స్థలానికి చేరుకుని విచారించారు. సోనుయాదవ్‌ది బీహార్ రాష్ట్రమని సాయిబజాజ్ ఇంజినీరింగ్ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీలో కార్మికుడిగా పని చేస్తున్నాడని వెల్లడించారు. ప్రమాదం వెనుక ఉన్న అన్ని వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని ఎస్ఐ చెప్పారు. అక్కడే పని చేస్తున్న కార్మికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

తమ్ముడి మృతి తట్టుకోలేక అన్న..


విలపిస్తున్న కుటుంబ సభ్యులు

బాలానగర్(జడ్చర్ల): తమ్ముడి అంత్యక్రియల్లో పాల్గొని అన్న గుండెపోటుతో మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లిలో మంగళవారం చోటుచేసుకుంది. తమ్ముడు కష్టయ్య(35) గుండెపోటుతో సోమవారం మృతి చెందాడు. దీంతో అంతా తానై అన్న అంజయ్య(40) అంత్యక్రియలు నిర్వహించి తమ్ముడు చావును తట్టుకోలేక అంత్యక్రియలు నిర్వహిస్తుండగా గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో గ్రామంలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలముకున్నాయి. మతుడు కష్టయ్యకు ఒక కూతురు, కుమారుడు ఉన్నారు. మృతుడు అంజయ్యకు కుమారుడు, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. దీంతో ఆ కుటుంబానికి ఉన్న దిక్కు సైతం లేక భార్యా పిల్లలు రోడ్డున పడ్డారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు.

నేడు ఎంవీఎస్‌లో జాతీయ సదస్సు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ కళాశాలలో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ జి.యాదగిరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మారుతున్న ప్రపంచీకరణ నేపథ్యంలో వినియోగదారుల హక్కులను తెలుసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని, దేశంలో ఎన్నో వస్తువులు ఉత్పత్తి అవుతున్నాయని, వాటి వల్ల అన్యాయం జరుగుతున్నా, వినియోగదారులు న్యాయం పొందలేకపోతున్నారని పేర్కొన్నారు. దీనిపై పూర్తిస్థాయిలో ప్రజలు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈమేరకు దేశంలోని ప్రముఖ యునివర్సిటీల ముఖ్యులు ఈ సదస్సుకు హాజరవుతారని, ముఖ్యఅతిథిగా పీయూ వైస్ చాన్స్‌లర్ రాజరత్నం హాజరవుతారని పేర్కొన్నారు.

కపిలవాయికి దేవులపల్లి రామానుజరావు పురస్కారం

కందనూలు(నాగర్‌కర్నూల్): తెలంగాణ వైతాళికుడు, కవి దేవులపల్లి రామానుజరావు శతజయంతి పురస్కారానికి తనను ఎంపిక చేయడం ఎంతో సంతోషంగా ఉందని ప్రముఖ పండితుడు, పరిశోధకుడు, జిల్లాకు చెందిన కవి కపిలవాయి లింగమూర్తి అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్ చైర్మన్ ఎ.శివారెడ్డి సోమవారం ఈ విషయం తెలిపారని మంగళవారం 'సాక్షి'కి చెప్పారు. ఈనెల 24న హైదరాబాద్‌లోని తిలక్‌రోడ్డులో గల సారస్వత పరిషత్ ప్రాంగణంలో నిర్వహించే దేవులపల్లి శత జయంతి వేడుకల్లో ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ పురస్కారం కింద రూ.25వేలు నగదు అందించి, శాలువా, జ్ఞాపికతో సత్కరించనున్నారు.

చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ ఎత్తివేయాలి

గద్వాల: కేంద్ర ప్రభుత్వం చేనేత ఉత్పత్తులపై విధించిన జీఎస్టీని తక్షణమే ఎత్తివేయాలని జాతీయ చేనేత జన సమాఖ్య కన్వీనర్ మాచర్ల మోహన్‌రావు డిమాండ్ చేశారు. చేనేత కార్మికులను చైతన్యపర్చేందుకు ఏర్పాటు చేసిన జీపుజాతా మంగళవారం గద్వాలకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత పరిశ్రమను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సెప్టెంబర్ 9న జీఎస్టీకి అనుకూలంగా జరుగుతున్న ప్రతినిధుల సమావేశాన్ని అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమానికి చేనేత కార్మికులు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు మ్యాడం రామకృష్ణ, చిన్న నాగరాజు, నీలి నాగన్న, ఆనంద్, తిప్పన్న పాల్గొన్నారు.

నిబంధనలు తొలగించాలి

ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో కేంద్రమంత్రికి వినతి

చిన్నచింతకుంట(దేవరకద్ర): బీడీ కార్మికుల ఇళ్ల మంజూరులో నిబంధనలు తొలగించాలని, ప్రతి కార్మికుడికి ఇల్లు మంజూరు చేయాలని ఐఎఫ్‌టీయూ సహాయ కార్యదర్శి దేవదానం కోరారు. సోమవారం కేంద్ర కార్మికశాఖ మంత్రి బండారు దత్తాత్రేయను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని చిన్నచింతకుంట, అమరచింత, మరికల్ మండలాల్లో జూరాల, నెల్లికొండి, సింగంపేట, ఉండెకోడ్, లంకాల గ్రామాలలోని కార్మికులు 213మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఇంకా చాలామంది కార్మికులు దరఖాస్తు చేసుకోలేదని పేర్కొన్నారు. దరఖాస్తు ఫారంలో నిబంధనలు మార్చి, కొత్త దరఖాస్తులు అందించాలని కోరారు. కార్యక్రమంలో కోళ్ల వెంకటన్న, పి.అరుణ్ కుమార్, చింతలయ్య, సాంబశివుడు ఉన్నారు.


కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ప్రతి టోర్నీలో ప్రతిభ చూపాలి


క్రీడాకారులను అభినందిస్తున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్

పాలమూరు: రాష్ట్ర స్థాయిలో జరిగే ప్రతి టోర్నమెంట్‌లో జిల్లా క్రీడాకారులు ప్రతిభ చూపాలని, జిల్లా ఖ్యాతి పెంచాలని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అన్నారు. ఈనెల 19, 20, 21తేదీల్లో వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేటలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్స్ సాఫ్ట్‌బాల్ టోర్నీలో జిల్లా బాలురజట్టు విజేతగా నిలిచింది. వారిని మంగళవారం కలెక్టరేట్‌లో ఆయన అభినందించి మెమోంటోలు అందజేశారు. ఈ జట్టులో రాచాల హైస్కూల్ విద్యార్థులు, కొత్తాబాద్, ఎదిర జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఉన్నారు. కార్యక్రమంలో డీఎస్‌డీవో సత్యవాణి, సాఫ్ట్‌బాల్ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్, సాఫ్ట్‌బాల్ కోచ్‌లు సాధిక్‌అలీ, నాగరాజు, రాఘవేందర్, సర్దార్, తాహేర్, రాజేశ్వర్, యోగా సెక్రటరీ విలియం పాల్గొన్నారు.

మొయినుద్దౌలా గోల్డెన్ కప్‌కు జేపీఎన్‌సీ విద్యార్థి


షకీర్‌ఖాన్

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: ప్రతిష్టాత్మక మొయినుద్దౌలా గోల్డెన్ క్రికెట్ కప్‌కు జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి షకీర్‌ఖాన్ ఎంపికయ్యారని కళాశాల డైరెక్టర్ రవికుమార్ ఒక మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో తమ కళాశాల నుంచి చాలా మంది విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించారని పేర్కొన్నారు. చదువులతో పాటు విద్యార్థులకు ఆటలు కూడా చాలా ముఖ్యమని, కళాశాలలో ప్రత్యేకంగా ఆటలపై ఆసక్తి గలవారిని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో కళాశాల కార్యకర్త వెంకటరామారావు, ప్రిన్సిపాల్ మురళి పాల్గొన్నారు.

'ట్రిపుల్ తలాక్‌పై సుప్రీంకోర్టు తీర్పు చరిత్రాత్మకం'

గద్వాల : ట్రిపుల్ తలాక్‌పై సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకమని బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు అఫ్సర్‌పాష పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ట్రిపుల్ తలాక్‌పై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ గట్టిగా సమర్థిస్తున్నామని చెప్పారు. సుప్రీం ఇచ్చిన తీర్పును మతపరంగా కాకుండా సామాజికకోణంలో చూడాలని సూచించారు. ఈ తీర్పుతో ముస్లిం మహిళలకు న్యాయం జరుగుతుందన్నారు. ఉమ్మడి సివిల్‌కోర్టు కోసం బీజేపీ మొదటి నుంచి పోరాటం చేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దుల్లయ్య, నాయకులు జగన్నాథం, రవికుమార్ ఎక్బోటే పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

24న జాబ్‌మేళా

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఈనెల 24న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు డీఆర్‌డీఏ జగదీశ్వర్‌రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కేఎస్ బేకర్స్ కంపెనీలో సేల్స్‌బాయ్స్, పిజ్జా, బర్గర్ మేకింగ్ బాయ్స్, క్లినింగ్ బాయ్స్ ఉద్యోగాల కోసం జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు సెల్ నంబర్ 7288882214లో సంప్రదించాలని కోరారు.

మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది


మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానిస్తున్న కొట్లకిషోర్

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల అభ్యున్నతి కోసం కట్టుబడి ఉందని టీఆర్‌ఎస్ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ముజీబుద్దీన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రానికి విచ్చేసిన ఆయనను ఎన్‌ఆర్‌ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ కొట్లకిషోర్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీలను గత ప్రభుత్వాలు ఓటు బ్యాంక్‌గానే చూశాయని, కాని తమ సీఎం కేసీఆర్ మైనార్టీలను మనుషులుగా గుర్తించారని చెప్పారు. మైనార్టీల్లో వెలుగులు నింపేందుకు మైనార్టీ గురుకులాలు ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కిందన్నారు. మైనార్టీలకు రిజర్వేషన్ ఇచ్చేందుకు సీఎం తీవ్రంగా కృషి చేస్తున్నారని చెప్పారు. టీఆర్‌ఎస్ నాయకులు మోహన్‌బాబు, ఇంతియాజ్, ఇసాక్, అహ్మదుద్దీన్, పల్లె రవి, మోసిన్‌ఖాన్, ఇద్రిస్, వాహిద్ పాల్గొన్నారు.

సీపీఎస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

టీసీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌రాజు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): రాష్ట్రంలో పనిచేస్తున్న సీపీఎస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌రాజు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అమలవుతున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను వెంటనే రద్దు చేయాలని కోరుతూ మంగళవారం సీపీఎస్ పెన్షన్ స్కీం ఉద్యోగులు తహసీల్దార్ ప్రభాకర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1న ఉద్యోగులంతా సామూహిక సెలవు పెట్టనున్నామని తెలిపారు. సీపీఎస్ ఉద్యోగుల పాలిటశాపంగా మారిన సీపీఎస్ పెన్షన్ స్కీంను వెంటనే రద్దు చేయాలని కోరారు. ఉద్యోగులకు వెంటనే డెత్ కం రిటైర్‌మెంట్ గ్రాట్యుటీని ప్రకటించాలని కోరారు. చనిపోయిన వారి స్థానంలో కుటుంబంలో ఒకరికి తక్షణమే ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం వెంటనే 653, 654, 655 జీఓలను వెంటనే రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌వి క్రాంతికుమార్, సర్వేయర్ రంగయ్య, రవిప్రకాష్, రాంమోహన్, నర్సిములు, రాధిక, వెంకటయ్య, పెంటయ్య, లక్ష్మయ్య, అరవింద్, జయరాం పాల్గొన్నారు.


తహసీల్దార్ ప్రభాకర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు



హలో సాక్షి..

నాగర్‌కర్నూల్ : 9493080108,
రూరల్ : 9553955696
టౌన్ : 9505219990
విద్యావిభాగం : 9059215121, 9704575988,
నాగర్‌కర్నూల్ క్రైం : 8886289624
కందనూలు : 9705377191
తాడూరు : 9440069118
తెలకపల్లి : 9705347087
తిమ్మాజీపేట : 8500180506

కల సాకారమయ్యేనా?

- మటన్ మార్కెట్ నిర్మాణంపై నీలినీడలు
- నిరుపయోగంగా వధశాల
- అపరిశుభ్ర వాతావరణంలో మాంసం విక్రయాలు



రోడ్లపైనే మాంసాన్ని విక్రయిస్తున్న దృశ్యం



జిల్లా కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న మటన్ మార్కెట్

నాగర్‌కర్నూల్‌టౌన్: పట్టణంలో మటన్ విక్రయిస్తున్న వ్యాపారులకు శాశ్వత మటన్ మార్కెట్ ఏర్పాటు కల సాకారం కాకపోవడంతో విక్రయదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో పరిశుభ్ర వాతావరణంలో అమ్మకాలు చేపట్టాల్సిన మాంసం ప్రధాన రహదారిపై విక్రయిస్తుండటంతో దుమ్ము, ధూళి పడిన అపరిశుభ్ర మాంసాన్ని వినియోగదారులు కొనుగోలు చేసి రోగాల పాలవుతున్నారు. పట్టణంలో మటన్ విక్రయించేందుకు వ్యాపారులు 45మంది ఉన్నారు. వీరందరికీ స్థానిక కూరగాయల మార్కెట్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తామని ఎన్నికల్లో పోటీ చేసే ముందు ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి హామీ ఇచ్చారని, గెలుపొంది మూడు సంవత్సరాలు అయినా దీనిపై ఎటువంటి స్పష్టత నివ్వడం లేదని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఎమ్మెల్యే దామోదర్‌రెడ్డి కూడా ఇచ్చిన హామీపై నోరు మెదపడం లేదని వారు వాపోతున్నారు.

నిరుపయోగంగా వధశాల..

మేకలు, గొర్రెలను కోసి పట్టణంలో శుభ్రపర్చేందుకు అప్పటి ఎమ్మెల్యే నాగం జనార్దన్‌రెడ్డి వారికి 8 షాపులతో కూడిన వధశాలను నగర పంచాయతీ పక్కన నిర్మించారు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా ఇది నిరుపయోగంగా మారి పందులకు నిలయాలుగా మారాయి.

నివేదికలు పంపించాం



ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్న మటన్ మార్కెట్‌కు అన్ని సౌకర్యాలు కల్పించి అదనంగా మరికొన్ని షాపులు నిర్మించేందుకు రూ. 25లక్షలతో డిజైన్ తయారు చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపాం. ఆమోదం రాగానే పనులు ప్రారంభిస్తాం.

– జయంత్‌కుమార్‌రెడ్డి, కమిషనర్, నాగర్‌కర్నూల్

మార్కెట్‌ను ఏర్పాటు చేయాలి



పట్టణంలో ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీ మేరకు మా వ్యాపారస్తులకు ప్రత్యేకంగా మటన్ మార్కెట్ ఏర్పాటు చేస్తే మాకు కూడా సౌకర్యవంతంగా ఉంటుంది. రోడ్లపై అమ్మాల్సిన అవసరం ఏమీ ఉండదు. ప్రజలకు కూడా పరిశుభ్రమైన మటన్ విక్రయించే అవకాశం ఏర్పడుతుంది.

– రాఘవ, మటన్ విక్రయదారుడు

కంపచెట్లను తొలగించాలి



తెలకపల్లి: మండలంలోని తాళ్లపల్లికి వెళ్లే రోడ్డు కంపచెట్లు అల్లుకుని అధ్వానంగా ఉంది. బీటీ రోడ్డు మంజూరైనా తాళ్లపల్లి నుంచి కొంత మేర బీటీ రోడ్డు వేసి నిలిపిశారు. మిగతా రోడ్డు బురదమయంగా మారి అపరిశుభ్రంగా ఉంది. మట్టిరోడ్డుకిరువైపులా కంపచెట్లు పెరిగి తాళ్లపల్లి, కారువంగ, తెలకపల్లి గ్రామాల రైతులు పొలాలకు వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నారు. వెంటనే కంపచెట్లు తొలగించాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9493080108

న్యూస్ బాక్స్

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి



విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షిస్తున్న హెచ్‌ఎం

తెలకపల్లి: విద్యార్థులకు తరగతిగదిలో అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధించాలని కాంప్లెక్స్‌హెచ్‌ఎం వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సీపీఎస్ పాఠశాలను సందర్శించి విద్యార్థులు వివిధ సబ్జెక్టులను ఎలా అభ్యసిస్తున్నారో ప్రశ్నలడిగి జవాబులు రాబట్టారు. ట్రిపుల్‌ఆర్ మానిటరింగ్‌లో భాగంగా విద్యార్థులను పరిశీలించారు. ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను శ్రద్ధగా వినాలని సూచించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి పెట్టి ఏ–గ్రేడ్‌లోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటయ్య, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏడో వేతన సవరణ సంఘం సిఫారుసు అమలు చేయాలి

నాగర్‌కర్నూల్: యూజీసీ ఆధీనంలో ఉన్న యూనివర్సిటీలకు, డిగ్రీ కళాశాలల అధ్యాపకులకు రెండు సవంత్సరాలు పూర్తయినా ఏడో వేతన సవరణ సంఘం సిపారసులను అమలు చేయకపోవడంతో పాలెం వేంకటేశ్వర డిగ్రీ కళాశాల అధ్యాపకులు నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా యూనివర్సిటీ, డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులందరికి కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన ఏడోవేతన సవరణ సంఘం సిఫారసులను అమలు చేసిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే దేశవ్యాప్తంగా యూనివర్సిటీ అధ్యాపకులమంతా కలిసి సమ్మెకు పలుపునివ్వాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ప్రిన్సిపల్ రాజేందర్ సింగ్, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

అడవిపందుల నివారణపై అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

నాగర్‌కర్నూల్: మొక్కజొన్న పంటలో అడవి పందుల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల రావెఫ్ విద్యార్థులు మంగళవారం పాలెంలోని పలువురు రైతులకు అవగాహన కల్పించారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ జగన్మోహన్‌రెడ్డి, డాక్టర్ శిరీష, డాక్టర్ రాహుల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ అడవి పందులు పొలంలోకి రాకుండా ఉండాలంటే అడవి చుట్టూ చీరలు కట్టాలని సూచించారు. ఆ చీరలు చూసి అడవి పందులు భయపడి పొలంలోకి రావని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు లత, సౌజన్య, లావన్య, సోనల్, గీర్వాని, సుష్మ, తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయాలి

నాగర్‌కర్నూల్ విద్యావిభాగం: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లోని బోడుప్పల్ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించే సీపీఎస్ ఉపాధ్యాయ సంఘ, మహాధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ పోరాట సమిటీ సభ్యుడు శ్రీధర్‌శర్మ, గోవర్ధన్, లక్ష్మణ్‌నాయక్, సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్‌నారాయణరెడ్డి, ఎంఏ.సాదిక్ కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట డీఈఓ కార్యాలయం, పెద్దముద్దునూర్ జెడ్పీహెచ్‌ఎస్ ఆవరణలో వాల్‌పోస్టర్లను వేర్వేరుగా విడుదల చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సహ అధ్యక్షుడు నాగేశ్వర్ కమలేకర్, జిల్లా కోశాధికారి గౌస్ పాష, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్‌శర్మ, పీఆర్టీయూ గౌరవ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, తపస్ వెంకట్‌రెడ్డి, డీటీఎఫ్ అధ్యక్షుడు గోవర్ధన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎన్.కిష్టయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రామస్వామి, ఎస్టీయూ అధ్యక్షులు పర్వత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

ఉపాధ్యాయులను నియమించాలి



తెలకపల్లి: మండల పరిధిలోని గట్టురాయి పాకుల ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉంది. ఒకటి నుంచి ఏడు వరకు తరగతులు ఉన్నాయి. 160మంది విద్యార్థులకు గానూ ఇద్దరే ఉన్నారు. మిగతా ఖాళీల్లో ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులకు సక్రమమైన విద్య అందడం లేదు. అధికారులు స్పందించి సక్రమమైన విద్య అందించేలా చూడాలి.

– బాలస్వామిగౌడ్, గట్టురాయిపాకుల

సీసీ రోడ్డు నిర్మించాలి



మండల పరిధిలోని బొప్పల్లిలో సీసీ రోడ్డు నిర్మించ లేదు. ఇటీవల మండలంలో అన్ని గ్రామాల్లో సీసీ రోడ్డు ఏర్పాటు చేశారు. కానీ కేవలం బొప్పల్లిలో వేయకపోవడంతో వీధులు అపరిశుభ్రంగా మారాయి. ఇళ్లకు వెళ్లాలంటే బురదలో కంపచెట్ల మధ్య నడుచుకుంటూ తిరుగుతున్నాం. వృద్ధులు, చిన్నారులు జారి పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్య తీర్చాలి.

– కాశన్న, బొప్పల్లి

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, తూర్పు, పశ్చిమ తీర ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్ గంగా పరివాహక ప్రాంతాలు, జార్ఖండ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, తూర్పు రాజస్తాన్, దక్షిణ హరియాణా, ఢిల్లీల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో కూడా అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

గుంటూరు వాతావరణం / మహబూబ్‌నగర్ వాతావరణం

గరిష్టం కనిష్టం

35.6°/24.8°

32.3°/23.6°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.1	28.5
కోల్‌కతా	32.7	27.3
బెంగళూరు	28.0	21.1
ముంబై	31.3	22.2
చెన్నై	31.8	27.3

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
ఒంగోలు	36.9/25.3	కర్నూలు	34.0/24.8
గుంటూరు	35.6/24.8	రాజమండ్రి	34.0/24.5
విజయవాడ	35.4/25.2	నల్లగొండ	33.6/26.0
నెల్లూరు	35.1/26.1	శ్రీకాకుళం	33.1/26.0
ఖమ్మం	34.8/22.0	విజయనగరం	33.1/26.0
వరంగల్	34.6/25.0	హైదరాబాద్	32.9/23.1
అనంతపురం	34.6/24.5	రంగారెడ్డి	32.9/23.1
కాకినాడ	34.4/26.5	విశాఖపట్నం	32.3/26.8
తిరుపతి	34.4/24.0	మహబూబ్‌నగర్	32.3/23.6
కడప	34.3/25.0	కరీంనగర్	31.8/23.5
చిత్తూరు	34.3/24.0	నిజామాబాద్	30.6/22.5
ఏలూరు	34.0/27.5	మెదక్	30.4/20.5
తాడేపల్లిగూడెం	34.0/27.5	ఆదిలాబాద్	29.6/20.8

బుల్లితెర

W

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 ఎలక్షన్ డే
ఉ.09.30 ఎలక్షన్ డే
ఉ.10.00 ఎలక్షన్ డే
ఉ.10.30 ఎలక్షన్ డే
మ.02.30 ఎలక్షన్ డే
సా.04.30 ఎలక్షన్ డే
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 అయ్యప్ప దీక్ష
ఉ.09.30 స్నేహగీతం
మ.12.00 రగడ
మ.03.00 నా ఇష్టం
రా.09.00 ఇడియట్



మూవీస్ నౌ
ఉ.06.30 ల్యాండ్ ఆఫ్ ద డెడ్
ఉ.08.20 ద బౌర్న్ అల్టిమేటం
ఉ.10.30 బిగ్ హీరో 6
మ.02.25 యాంట్-మ్యాన్
సా.06.25 సూపర్‌మ్యాన్ 3




హెచ్‌బీవో
ఉ.06.16 ప్యాసింజర్ 57
ఉ.09.25 ఫూల్స్ గోల్డ్
ఉ.11.28 స్టెప్ అప్
సా.06.55 10,000 బి.సి.
రా.09.00 గెట్ స్మార్ట్



స్టార్ గోల్డ్
ఉ.09.30 చాందినీ చౌక్ టు చైనా
మ.12.45 కృష్ణా కాటేజ్
మ.03.30 ప్రేమ్ రతన్ ధన్ పాయో
సా.06.55 సింగం
రా.10.00 విధ్వంసక:ద డెస్ట్రాయర్



మా మూవీస్
ఉ.07.00 మళ్లీ మళ్లీ ఇది రానిరోజు
ఉ.09.00 మాస్
మ.12.00 జోకర్
మ.03.00 అల్లరి బుల్లోడు
సా.05.00 100% లవ్



జీ సినిమా
ఉ.04.45 క్యోం! హో గయా నా
ఉ.07.57 ఫటా పోస్టర్ నిఖ్‌లా హీరో
మ.02.45 ఆర్జూ
సా.06.05 మేరా బద్లా: రివెంజ్
రా.09.00 ఇంటర్నేషనల్ రౌడీ



పత్తికి గులాబీ పురుగు బెడద

- సమగ్ర సస్యరక్షణ చర్యలు
- రేవల్లి మండల వ్యవయాధికారి అనిల్‌కుమార్



తల్లి రెక్కల పురుగు



పత్తి కాయను పాడుచేస్తున్న పురుగు

గోపాల్‌పేట: ప్రస్తుతం పత్తి 45 రోజుల నుంచి 60 రోజుల మధ్యలో ఉంది. ఈ దశలో గులాబీ రంగు పురుగు ఆశించి నష్ట పరుస్తుంది. పురుగు ఉధృతి, పంట నష్టం రోజు రోజుకు పెరుగుతుంది. ఈ క్రమంలో పురుగు నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలు, సస్యరక్షణ చర్యలు గురించి రేవల్లి మండల వ్యవసాయాధికారి అనిల్‌కుమార్ రైతులకు వివరిస్తున్నారు.

అధికారి సలహా



అనిల్‌కుమార్ వ్యవయాధికారి

పురుగు లక్షణాలు..

తల్లి పురుగు లేత ఆకుల అడుగు భాగాన, లేత కొమ్మలపైన, పువ్వు మొగ్గలపైన, లేత కాయలపైన, రక్షక పత్రాలపైన గుడ్లను గుంపులుగా లేదా విడివిడిగా పెడుతుంది. గుడ్ల నుంచి బయటికి వచ్చి కంటికి కనిపించని చిన్న లార్వాలు, పువ్వు మొగ్గలోకి తొలుచుకొనిపోయి లోపలి పదార్థాలను తింటాయి. చిన్న లార్వాలు కాయలపై కనిపించనంత చిన్న రంధ్రాలు చేసి లోపలికి ప్రవేశిస్తాయి. తర్వాత కాయలకు చేసిన రంధ్రం పూడిపోయి పురుగు కాయలోనే ఉండి గింజలను తింటు, దూదిని బాగా నష్ట పరుస్తుంది. దూది రంగు, నాణ్యత దెబ్బ తింటాయి. పురుగు లార్వా దశ మొత్తం కాయలోనే గడపడం వల్ల కాయ పగిలిన తర్వాత మాత్రమే నష్టాన్ని గుర్తించగలం. పురుగు ఆశించిన కాయలు పూర్తిగా వృద్ధి చెందక త్వరగా పక్వానికి వస్తాయి.

నష్ట పరుచు విధానం..

గులాబి రంగు పురుగు వల్ల కలిగే నష్టం పైకి కనిపించదు. కాయలు పగిలినప్పుడు మాత్రమే కనిపిస్తుంది. ఈ పురుగు యొక్క లార్వాలు లేత మొగ్గలను ఆశించి ఎదిగే పువ్వులోని పదార్థాలను తినడం వల్ల ఆకర్షణ పత్రాలు విప్పుకోకుండా ముడుచుకోకుండా ఉంటాయి. ఈ పురుగు తొలి దశలో ఆశించినపుడు మొగ్గలు, పువ్వులు రాలిపోతాయి. లేత కాయలను ఆశించినపుడు అవి రాలిపోవడం కాని, కాయ పరిమానం పెరగకపోవడం కాని జరుగుతుంది.


నివారణ చర్యలు..

సమగ్ర యాజమాన్య పద్దతులను అనుసరించి గులాబి రంగు పురుగును నివారించవచ్చును. ఎండాకాలంలో లోతు దుక్కులు చేసుకోవడం వల్ల పురుగు యొక్క కోశస్థ దశలను సమర్ధవంతగా నాశనం చేయవచ్చు. ప్రతి రెండు మూడు సంవత్సరాలకు ఒకసారి పంట మార్పిడి పద్దతులను పాటించాలి. జూన్ మొదటి 15 రోజుల్లో పత్తి విత్తుకున్నట్‌లెత్తై ఈ పురుగు ఉధృతిని అధిక మించవచ్చు. బీటీ పత్తిని విత్తేటప్పుడు నాన్ బీటీ పత్తిని విడిగా విత్తుకోవాలి. పత్తి పోలంలో చేను చుట్టూ కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలి. పత్తి పంట విత్తిన 45 రోజుల నుంచి గులాబి రంగు పురుగు ఉధృతిని గమనించడానికి ఎకరానికి నాల్గు లింగాకర్షణ బుట్టలను అమర్చాలి. పత్తిలో పూత మొగ్గలు వచ్చే సమయంలో మొదటి పిచికారిగా ప్రోసెనోపాస్ 2 మిల్లీ లీటర్లు లేదా థయోడికార్బ్ 1.5 గ్రాముల ఒక లీటర్ నీటికి కలిపి పిచుకారీ చేయినట్‌లెత్తై పురుగు యొక్క గుడ్డు దశను నాశనం చేయవచ్చు. పంటకాలంలో రెండవ పిచుకారీగా సైపర్‌మెత్రిన్ 25 శాతం, ఈసీ ఒక లీటర్ లేదా లామ్డాసైహలోత్రిన్ 5 శాతం, ఈసీ ఒక లీటర్ నీటికి పిచుకారీ చూసుకున్నట్‌లెత్తై ఈ పురుగును సమర్ధవంతంగా నివారించవచ్చును.

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆరోగ్యసమస్యలు. దూరప్రయాణాలు. సోదరులతో విభేదాలు. శ్రమ తప్ప ఫలితం ఉండదు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: బంధువర్గం నుంచి ఒత్తిడులు. ఆధ్యాత్మిక చింతన. పనులు ముందుకు సాగవు. ప్రయాణాల్లో మార్పులు. దైవదర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.



మిథునం: నూతన వ్యక్తుల పరిచయం. శుభవార్తలు వింటారు. కొత్త విషయాలు తెలుస్తాయి. విద్యార్థుల కలలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

కర్కాటకం: శ్రమ తప్పకపోవచ్చు. కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆకస్మిక ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

సింహం: సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆహ్వానాలు అందుతాయి. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

కన్య: రుణదాతల ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువులతో తగాదాలు. అనారోగ్యం. ఊహించని ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

తుల: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం. ఆస్తి విషయాలలో ఒప్పందాలు. వాహనయోగం. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఒడిదుదుకులు తొలగుతాయి.

వృశ్చికం: చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. పలుకుబడి పెంచుకుంటారు. విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.

ధనుస్సు: పనుల్లో ఆటంకాలు. దుబారా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దూరపు బంధువుల కలయిక. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

మకరం: ఆదాయానికి మించి ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. పనులలో ఆటంకాలు. స్నేహితులతో కలహాలు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

కుంభం: శుభకార్యాలలో పాల్గొంటారు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలలో పురోభివృద్ధి. ఉద్యోగులకు ఒత్తిడులు తొలగుతాయి.

మీనం: చిరకాల మిత్రులను కలుసుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. వాహనయోగం. వ్యాపారాలు సజావుగా సాగుతాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ ‘ాగా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 5 కంపార్టుమెంట్లు మాత్రమే నిండాం.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	– 3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు	– 15 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు	– 25 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు	– 10 ఖాళీ ఉన్నాయి
సేవలు	
సహస్రదీపాలంకరణ సేవ	– 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం	–200 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం	–230 ఖాళీ ఉన్నాయి

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం




ఎరుపురంగు తెగులుతో పత్తిరైతుల ఆందోళన



మాద్వార్‌లో పత్తిపంటకు మందును పిచుకారీ చేస్తున్న రైతు

మక్తల్: ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పత్తి పంటకు ఎరుపు రంగులు తెగులసోకి రైతన్నలు తీవ్రంగా నష్టపోతున్నారు. పత్తి పంట కాపుకొచ్చిన సమయంలో పూత రాలిపోతుండటంతో రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. ఎన్ని సార్లు మందు పిచిచారీ చేస్తున్నా పంటకు సోకిన తెగుళ్లు తగ్గకపోవడం లేదు. తెగుళ్ల వల్ల ఆకులు రంగుమారి రాలిపోవడం, వాడిపోవడం జరుగుతుంది. పంటలకు తెగుళ్లు సోకిన సమయంలో ఏ మందులను పిచికారీ చేయాలో సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు సరైన సూచనలు ఇవ్వకపోవడంతో పంట దిగుబడి తగ్గిపోయి అప్పుల ఊబిలో కురుకునే ప్రమాదం ఉందని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని గుడిగండ్ల, జక్లేర్, కాచ్‌వార్, అనుగొండ, సోమేశ్వర్ బండ, చందాపూర్, తిరుమలాపూర్, దాసర్‌దొడ్డి, మాద్వార్, మంథన్‌గోడ్, ఖానాపురం, రుద్రసముద్రం, గోలపల్లి గ్రామాల్లో సాగుచేసిన పత్తి పంటకు తెగుళ్లు సోకుతుండటంతో రైతులు తీవ్ర నష్టపోతున్నారు. మండలంలోని 6550ఎకరాల్లో పత్తి పంటను గత సంవత్సరం కంటే ఈసంవత్సరం అధికంగా సాగుచేశారు. మాద్వార్ గ్రామానికి చెందిన లింగప్ప 3ఎకరాల్లో పత్తి పంటను సాగుచేశాడు. పత్తి పంటకు చిన్నచిన్న పురుగులు చెట్లపై వాలుతుండటంతో ఆకులకు రంధ్రాలు పడి రంగు మారుతుంది. దీంతో పత్తికి కాయలు రంగులు మారి కుళ్లి పోతుండటంతో పంట దిగుబడి పూర్తిగా తగ్గిపోయే ప్రమాదం ఉందని సదరు రైతు దిగాలు చెందుతున్నాడు.



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	136	160

ఇరుకు బస్టాండ్‌తో ఇక్కట్లు

నాలుగు జిల్లాలకు కేంద్రమైన మహబూబ్‌నగర్‌కు ప్రయాణికుల తాకిడి అధికంగా ఉంది. వీరికి సరిపోను బస్సులూ ఉన్నా వాటిని పార్కింగ్‌చేయడానికి సరిపోను బస్టాండ్‌లేదు. దీన్ని దృష్టిలో ఉంచుకొని వేరొక బస్టాండ్ నిర్మించాలని అధికారులు నిర్ణయించినా నేటికీ కొలిక్కి రాలేదు. దీంతో అటు ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి ఇరుకు బస్టాండ్‌తో ఇబ్బందులు తప్పడంలేదు.



- ఇంకా మొదలు కానీ ఫ్లాట్ ఫాం పనులు
- మహబూబ్‌నగర్ పార్కింగ్ స్థలం లేక ఇబ్బందులు
- రెండవ ప్రయాణ ప్రాంగాణానికి మోక్షం ఎప్పుడో?

మహబూబ్‌నగర్ క్రైం: జిల్లాకు పక్కనే ఉన్న ఇతర జిల్లాలో రెండు ప్రయాణ ప్రాంగణాలు ఉండి.. ప్రయాణికుల అవసరాలు తీరుస్తున్నాయి. అధిక ప్రయాణికులు ఉన్న మహబూబ్‌నగర్‌కు మాత్రం ఏళ్లనాటినుంచి ఒకే బస్టాండ్ ఉంది. రెండో నూతన ప్రయాణ ప్రాంగణం నిర్మించాల్సిన అవసరం ఎంతో ఉన్నా.. ఆ ప్రక్రియ మాత్రం ఏమాత్రం ముందుకు సాగడం లేదు. వచ్చి పోయే బస్సులు ఒక్కోక్కసారి రైలు పెట్టెలను తలపిస్తున్నాయంటే అతిశయోక్తి కాదు. ఇదే క్రమంలో ఫ్లాంట్ ఫాంలు దొరక్కపోవడంతో డ్రైవర్లు ఇబ్బందులు పడటం వారిని ఆర్టీసీ అధికారులు సముదాయించడం పరిపాటిగా మారింది.

నిత్యం 600 బస్సులు

మహబూబ్‌నగర్ బస్టాండ్ నుంచి నిత్యం వందల సంఖ్యలో హైదరాబాద్, వరంగల్, జనగామ, యాదగిరిగుట్ట, నిజామాబాద్, రాయిచూర్, కర్ణాటక, గుల్బార్గ, తాండూర్, కర్నూల్ తదితర తెలంగాణ జిల్లాలకు వెళ్తుంటారు. నిత్యం దాదాపు 600 బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. దాదాపు 30వేల ప్రయాణికులు వాటి ద్వారా గమ్యస్థలాలకు చేరుతుంటారు. నియోజకవర్గంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రయాణికులు బస్టాండ్‌కు వచ్చిన తర్వత కూర్చోవడానికి కనీసం అవసరం అయిన సీట్లు లేకపోవడంతో చాలా మంది ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండ్‌లో ఉన్న 14ఫ్లాట్ ఫాంలలోనే బస్సులు నిలుపుకోవాల్సి ఉంటుంది. ఒక బస్ ఫ్లాట్‌ఫాం ఉన్న సమయంలో అదే గ్రామానికి వెళ్లాల్సిన మరో బస్సు వస్తే ఆవరణంలో పార్కింగ్ చేయడానికి స్థలం లేకపోవడంతో డ్రైవర్లు సతమతమవుతున్నారు. చాలా సందర్భాల్లో పాయింట్ నుంచి బస్సులు తీయడానికి డ్రైవర్లు ఇబ్బందులు పడిన సందర్భాలు ఉన్నాయి.

స్థలం ఉన్నా నిర్మించరే..?

మరో ప్రయాణ ప్రాంగణ నిర్మాణం చేయాలనేది ప్రయాణికుల చిరకాల వాంఛ. ఈ ప్రాంతాంలో బస్టాండ్ ఏర్పాటు చేస్తే తాండూర్, కోస్గి, పరిగి, నవాబ్‌పేట, కొయిలకొండ, హన్వాడ, కొడంగల్ వైపు వెళ్లే ప్రయాణికులకు అనువుగా ఉంటుందని ప్రయాణికులు కోరుతున్నారు. ప్రస్తుతం పాత బస్టాండ్ ఉన్న ప్రాంతంలో మరో బస్టాండ్ నిర్మాణం చేయడానికి అనువైన ప్రాంతామని ఇక్కడ రెండవ బస్టాండ్ ఏర్పాటు చేయడంతో కొంతభారం తగ్గుతుంది.

రెండు నెలలక్రితం శిలాఫలకం...

ఫ్లాట్ ఫాం విస్తరణకు రెండు నెలల క్రితం రాష్ట్ర రవాణ శాఖ మంత్రి మహేందర్ రెడ్డి చేతుల మిదగా శిలఫలకం వేసి ప్రారంభించారు. రెండు నెలలు గడిచినా ఇప్పటికీ పనుల గురించి అధికారులు పట్టించుకోడంలేదు. ఆరు ఫ్లాట్ ఫాంలను విస్తారణ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.40లక్షల నిధులు కేటాయించింది. ప్రస్తుతం టాయిలెట్స్ ఉన్న ప్రాంతంలో కొత్త ఫ్లాట్ ఫాం నిర్మాణం చేయాలని అధికారులు ఇదివరకే ప్రతిపాదనలు పంపారు.

ప్రతిపాదన పంపాం



జిల్లా కేంద్రంలో ఉండే బస్టాండ్‌కు సంబంధించిన పూర్తి మార్పులు చేర్పులు చేసే విషయంలో ప్రతిపాదనలు పంపించాం. పక్కన ఉన్న డ్రెయినేజీ వ్యవస్థను, బస్టాండ్‌లో పూర్తి ఫ్లోరింగ్ చేయాలి, కార్పోరేట్ స్థాయిలో తీసుకురావడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. దీనికి ప్రజాప్రతినిధులు కూడా సహాకరిస్తున్నారు. మూడు ఫ్లాట్‌ఫాంలను విస్తరించడంలో ఉపయోగం లేదు పూర్తిగా మార్పు చేస్తేనే బాగుంటుంది.

–వినోద్‌కుమార్, ఆర్టీసీఆర్ఎం

జూరాలకు కొనసాగుతున్న వరద



ధరూరు(గద్వాల): ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న ఇన్‌ఫ్లో కొనసాగుతున్నట్లు పీజేపీ అధికారులు తెలిపారు. సోమవారం ఎగువ ప్రాంతం నుంచి ప్రాజెక్టుకు 2,330 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా మంగళవారం నాటికి 2,557 క్యూసెక్కులకు చేరినట్లు వారు తెలిపారు. ప్రాజెక్టు నీటిమట్టం 9.66 టీఎంసీలు కాగా ప్రాజెక్టులో సాయంత్రం వరకు 6.19 టీఎంసీలు నిల్వ ఉందని, కుడి కాల్వ ద్వారా 824 క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 1,265 క్యూసెక్కులు, సమాంతర కాల్వ ద్వారా 45 క్యూసెక్కులు మొత్తం 2,230 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నట్లు పీజేపీ అధికారులు తెలిపారు. ఎగువన ఉన్న నారాయణపూర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 37.64 టీఎంసీలు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 34.21 టీఎంసీల నీరు నిల్వ ఉందని చెప్పారు. ప్రాజెక్టుకు 5,817 క్యూసెక్కు ఇన్‌ఫ్లో ఉండగా, 230 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఆల్మట్టి ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 129.72 టీఎంసీలు కాగా ప్రాజెక్టులో 121.40 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు, ఇన్‌ఫ్లో ఏమి లేవని, విద్యుదుత్పత్తి కి 7291 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

డబుల్ ధమాకా..!

అచ్చంపేట రూరల్: మండలంలోని పలకపల్లికి చెందిన కలమ్మ, దేవదానం గౌడ్‌కు చెందిన ఆవు మంగళవారం ఒకే ఈతలో రెండు లేగ దూడలకు జన్మనిచ్చింది. అరుదుగా ఒకే ఈతలో రెండు దూడలు జన్మిస్తాయని పశువైద్యాధికారులు చెబుతున్నారు.



ఆవుతో లేగదూడలు

గుడుంబా బాధితులను ఆదుకోవాలి

మన్ననూర్: రాష్ట్ర వ్యాప్తంగా గుడుంబా తయారీని మానేసిన అర్హులైన వారికి ప్రభుత్వం రూ.2లక్షల ఆర్థిక సహాయం అందజేసి ఉపాధి చూపాలని గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మానాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆసంఘం ఆధ్వర్యంలో శ్రీశైలం – హైదరాబాద్ ప్రధాన రహదారిలో ర్యాలీ, మహాధర్నా నిర్వహించారు. ఈ సంధర్భంగా ధర్మానాయక్ మాట్లాడారు. గుడుంబాపైనే ఆధార పడి జీవిస్తున్న వారు సుమారు 6 లక్షల మంది ఉన్నారని అన్నారు. వీరిలో 3 లక్షల మందిపై ఇప్పటికే కేసులు నమోదయ్యాయన్నారు. సీఎం హామీమేరకు వీరికి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. బాధితులకు ప్రత్యామ్నయ జీవనోపాధి కోసం ప్రతి ఒక్కరికి రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందజేయాలన్నారు. జిల్లా కార్యదర్శి శంకర్‌నాయక్ మాట్లాడుతూ జిల్లాలో 3వేల మందిపై కేసులు నమోదు చేయగా కేవలం 160 మందికి మాత్రమే ఆర్థిక సహాయం చేయడం న్యాయం కాదన్నారు. అనంతరం డీటీడీఓ మంగ్యానాయక్‌కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లేష్, మహిళా సంఘం నాయకురాలు పార్వతమ్మ, విధ్యార్థి సంఘం నాయకుడు చంధర్‌నాయక్, జగ్న, సోని, బుజ్జి, చిన్నలతో పాటు సుమారు 200 మంది గుడుంబా బాధితులు ధర్నాలో పాల్గొన్నారు.



ధర్నాలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి ధర్మానాయక్

‘అంబేద్కర్ సాక్షిగా వర్గీకరణ సాధిస్తాం’



సభలో మాట్లాడుతున్న మందకృష్ణమాదిగ

నర్వ(మక్తల్): రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబెద్కర్ విగ్రహ సాక్షిగా ఏబీసీడీ వర్గీకరణ సాధించి తీరుతామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగా అన్నారు. మంగళవారం కల్వాల్‌లో సాయంత్రం ఏర్పాటు చేసిన అంబెద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. సమాజంలో మార్పు కోసం అంటరాని తనాన్ని రూపుమాపేందుకు అంబెద్కర్ కృషి చేశారన్నారు. ఆ మహనీయుడు రాజ్యాంగ పలాలను నిరుపేదలకు అందకుండా ఇప్పటి ప్రభుత్వాలు అపహాస్యం చేస్తున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పార్లమెంటులో వర్గీకరణ బిల్లును పెట్టేవరకు ఉద్యమాన్ని ఆపబోమని స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణ సాధనకు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం టీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాజుల ఆశిరెడ్డి మాట్లాడారు. రాష్ట్ర ప్రచారకార్యదర్శి గుడిసె.వెంకటయ్య, సర్పంచ్ ప్రమీలవెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ రత్నమ్మవిజయ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, నాయకులు శంకర్, దండు అయ్యప్ప, శరణప్ప, కురుమూర్తి ఉన్నారు.

అన్నదానం గొప్పది

మాగనూర్(మక్తల్): అన్ని దానాల కన్న అన్నదానం గొప్పదని, మనిషి చేసే పుణ్య కార్యల్లో అన్నదానం మహా ఉన్నతమైనదని నేరడగం పక్షిమాద్రి విరక్త మఠం పీఠాధిపతి శ్రీ పంచమ సిద్ధలింగమహస్వామి అన్నారు. సోమవారం రాత్రి మఠంలో శివానుభవ గోస్టి అనే ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హజరైన వందలాది మంది భక్తులకు మక్తల్ పట్టణానికి చెందిన కావాలి తాయప్ప దంపతులు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారు ఆ దంపతులను సన్మానించి మాట్లాడారు. ప్రతి మనిషి కొంత సమయంను దైవభక్తి కొరకు కేటాయించాలని సూచించారు. కొంత సమయంను దైవభక్తికి కేటాయించాలన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు శ్రీహరి, మాజీ ఎంపీపీ చంద్రకాంత్‌గౌడ్, సర్పంచు ఉసెనప్ప, లైన్స్‌క్లబ్ సభ్యులు ఆశిరెడ్డి, డాక్టర్ శ్రీరాం,జైపాల్‌రెడ్డి,ఎల్లారెడ్డి, ఎంపీటీసీ మౌలాలీ, నాయకులు ఆశోక్‌గౌడ్, విద్యాసాగర్ ఉన్నారు.



అన్నదానం నిర్వహిస్తున్న మఠం పీఠాధిపతి

బోధన సిబ్బందిని పర్మినెంట్ చేయాలి



మంత్రి కడియంశ్రీహరికి వినతిపత్రం అందజేస్తున్న కేజీవీపీ సిబ్బంది

గద్వాల అర్బన్: కస్తూర్బాగాంధీలో పని చేసే బోధన, బోధనేతర సిబ్బందిని పర్మినెంట్ చేయాలని కోరుతూ మంగళవారం ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరికి వినతిపత్రం అందజేశారు. జీఓ నెంబర్ 14ప్రకారం కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ బోధనేతర సిబ్బందికి రూ.14,500లు వేతనం ఇవ్వాలని కోరారు. రోజుకు 8గంటల పనిదినం, వారానికి ఒక రోజు సెలవు, జాతీయ పండుగలకు సెలవులు, ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని కోరారు. ఇద్దరు ఏఎన్ఎంలను నియమించి, వంట పాత్రలు, గ్యాస్ సిలిండర్, స్టౌవ్‌లు ఇప్పించాలన్నారు. సుప్రీం కోర్టు తీర్పును అమలు చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం, రాష్ట్ర ఉపాధ్యక్షులు పద్మ, అరుణకుమార్, సాంబశివుడు, హనుమంతు, అంబదాస్, అరుణ, షహేద, మంగమ్మ పాల్గొన్నారు.

బుధవారం
ఆగస్టు | 23 | 2017
సాక్షి

- పచ్చదనం పరుచుకున్న ఇంటి ఆవరణ
- 100రకాల పూలు, పండ్లతోటల పెంపకం
- ఆకుకూరలు, కూరగాయల సాగు
- సేంద్రియ ఎరువులే వాడుతున్న వైనం
- ఆదర్శంగా నిలుస్తున్న విశ్రాంత ఉద్యోగి జి.కృష్ణయ్య

కూరగాయలు, ఆకుకూరల సాగు

ఇంటి వెనకాల బెండకాయ, వంకాయ, చౌలకాయ, చిక్కుడు, టమాట, మిరప, ఉల్లిగడ్డ, పాలకూర, ఆకుకూర, మెంతెంకూర, పుండికూర, కొత్తిమీర, పుదీన వంటివి సాగుచేస్తున్నారు. బయటినుంచి కూరగాయలు కొనుగోలు చేయడం లేదు. వీటిని సేంద్రియ పద్ధతిలోనే పండిస్తున్నారు.


ఇంటి ఎదుట సాగుచేసిన బొడ్డుమల్లెలు


ఆకట్టుకుంటున్న లక్షవరాల చెట్టు

ఇంటి ఆవరణ ఇలా..



ఇష్టపడి చేసే పని ఏదైనా మంచి ఫలితం ఇస్తుంది. ఓ విశ్రాంత ఉద్యోగి సరిగ్గా ఇదే ఫార్ములాను అనుసరించాడు. తన అభిరుచికి తగినట్లుగా ఇంటి పరిసరాలను వ్యవసాయ క్షేత్రంగా మార్చుకున్నాడు. తన భార్యతో కలిసి వంద రకాల మొక్కలను పెంచుతున్నాడు. పూలు, పండ్లు, కూరగాయలు వంటి ఎన్నో పండిస్తున్నాడు. ఇంటిని పచ్చనివనంగా మార్చుకున్నాడు.

అనేక రకాల మొక్కలు

ఇంటి ఆవరణల ఖాళీ స్థలాన్ని తోటగా మార్చుకున్నారు. ఎక్కడ కొత్తరకం మొక్క కనిపించినా ఇంటి ఆవరణలో పెంచేందుకు తెచ్చుకుంటున్నారు. మల్లెపూలు, చామంతి, బొడ్డుమల్లె, కనకాంబరం, రోజా, లక్ష వరాల మొక్కలతో పాటు శివునికి ఇష్టమైన బిల్వపత్రి వంటి వందకు పైగా మొక్కలు ఉన్నాయి. బొడ్డుమల్లె, సన్నమల్లె మొక్కలు 200 మొక్కలు ఉన్నాయి. ఇంటి పరసరాల్లో ఉసరి, దానిమ్మ, చిన్ననిమ్మ, బత్తాయి, శ్రీగంధం, అంజూర, సపోట, నేరేడు, జామ వంటి 30రకాల పండ్ల చెట్లను పెంచుతున్నారు. ఐదు నెలల క్రితం 100ఎర్రచందనం మొక్కలు నాటించారు. ఒక్కోటి రూ.280కు కొనుగోలు చేశారు. దాదాపు 30వేలు ఈ మొక్కల కోసమే వ్యయం చేశారు.


కనువిందు చేస్తున్న గులాబి

ఇల్లే హరితవనం!

గద్వాలఅర్బన్ : ఇంటి ఆవరణలో అడుగుపెడితే ఎటు చూసినా.. పచ్చని పండ్లు, పూలమొక్కలు. ఒకటికాదు, రెండు కాదు.. వందల రకాల మొక్కలు కనిపిస్తాయి. చిన్నప్పటి నుంచి వ్యవసాయంపై ఉన్న మక్కువతో పదవీ విరమణ తర్వాత తన అభిరుచికి తగ్గట్టు ఇంటి పరసరాలను పచ్చని మొక్కలతో నింపి పర్యావరణ ప్రేమికుడిగా జి.కృష్ణయ్య పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. గద్వాలలోని కలెక్టరేట్ కార్యాలయం వెనుక భాగంలో గల హమాలీకాలనీకి చెందిన జి.కృష్ణయ్య పీజేపీలో టెక్నికల్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ 2007లో పదవీ విరమణ పొందారు. ప్రస్తుతం ఆయన వయస్సు 69ఏళ్లు. వ్యవసాయంపై మక్కువ, ఆరోగ్యంపై శ్రద్ధతో ఇంటి ఆవరణను వ్యవసాయ క్షేత్రంగా మార్చుకున్నాడు. పూలు, పండ్లు, ఔషధ మొక్కలు, ఆకుకూరలు సాగు చేస్తున్నాడు. బయట నుంచి ఇంట్లో వెళ్లడానికి కాంపౌండ్ వాల్ నుంచి ఇంటివరకు బండలు వేసి మిగతాస్థలం నేలతోనే ఉంచి మొక్కల పెంపకానికి ప్రాధాన్యం ఇచ్చారు. ఇంటి ఆవరణలోకి వెళ్లగానే పచ్చని చెట్లు, పూలమొక్కలు స్వాగతం పలుకుతాయి. భార్య జి.లక్ష్మీదేవితో కలిసి వీటిని సంరక్షిస్తున్నాడు. అలాగే బొడ్డుమల్లెలు, కనకాంబరాల పూలను తెంచేందుకు వీరు ముగ్గురు మహిళా కూలీలను నియమించుకున్నారు.


విరగకాసిన దానిమ్మ

వ్యవసాయంపై యావతోనే..



రైతు కుటుంబం కావడంతో చిన్నప్పటి నుంచి వ్యవసాయంపై మక్కువ. ఉద్యోగం చేసే సమయంలోనూ వ్యవసాయం పనులను చేసేవాన్ని. పదవీ విరమణ తర్వాత ఖాళీగా ఉండకూడదని మూడేళ్లుగా ఇంటి పరిసరాల్లోనే పండ్లు, పూలు, కూరగాయల మొక్కలు పెంచుతున్నాం. సేంద్రియ ఎరువులతో పండించిన కూరగాయలే ఉపయోగిస్తాం. ఇంటి పరిసరాల్లో ప్రశాంతతతో పాటు ఆరోగ్యం లభిస్తుంది.

– *జి.కృష్ణయ్య, విశ్రాంత పీజేపీ ఉద్యోగి, గద్వాల*

చివరి బోనాలని వచ్చిన..



పాలమూరు రిజర్వాయర్‌లో ఊరు పోతుందని తెలిసినప్పటినుంచి బాధగా ఉంది. ప్రతి పండగకు అమ్మవాళ్లింటికి వచ్చి చేసుకునేటోళ్లం. వచ్చే బోనాల పండగ ఏడ జరుపుకుంటమో తెల్వదు. తలుచుకుంటేనే కన్నీళ్లొస్తున్నాయి. ఇవే చివరి బోనాలని వచ్చినం. రెండేళ్లయినా ఇక్కడ ఉంటామని చెబుతున్నా లోలోపల ఆందోళనగానే ఉంది.

– *సునిత, ఆడపడుచు, ఉదండాపూర్ సర్పంచ్ కూతురు, షాద్‌నగర్*

ఏమని చెప్పాలి



పోచమ్మ బోనాలు ఇవే ఆఖరువని అనుకోవడం లేదు. మరో రెండేళ్లయినా ఇక్కడ జరుపుకుంటామని అనుకుంటున్నాం. ఇకపై వచ్చే ప్రతి పండగ మాకు ఆఖరు పండగలాగే జరుపుకోవాల్సి వస్తుంది. పోచమ్మ తల్లి దయతో మా గ్రామం ముంపునకు గురికాకుండా ఉంటుందని ఈ సారి పెద్దగా చేస్తున్నాం. ఊరుపోతే పిల్లలను ఎక్కడికి పిలుచుకోవాలో బెంగగా ఉంది. ఊరు నిర్మించి ఇస్తే బాగుంటుంది.

–*మణెమ్మ, సర్పంచ్, ఉదండాపూర్*

గ్రామంలో బోనాల ఊరేగింపు



ఉదండాపూర్‌లో దుఃఖం కలబోసిన పోచమ్మ బోనాలు

- ‘పాలమూరు’ ముంపు గ్రామంలో ఉద్విగ్న వాతావరణం
- వచ్చే ఏడాది ఎక్కడ జరుకుంటామో తెలియదని ఆందోళన
- ఊరూవాడా ఉత్సాహంగా బోనాల పండగ

ఆఖరుబోనం!

జడ్చర్ల టౌన్: ‘‘పోచమ్మ తల్లీ నీకిదే మా ఆఖరు బోనం.. ఈ ఊరుతో మాకు రుణం తీరబోతుంది. మేం పుట్టిన నుంచి మమ్మల్ని, మా పిల్లల్ని, మా పాడిపంటను కంటికిరెప్పలా కాపాడావు. చచ్చేదాకా రుణం తీర్చుకోవాలనుకున్నాం. కానీ మాకు ఆ అవకాశం లేకుండాపోయింది. అందరూ బాగుండాలని సర్కారు కట్టబోతున్న రిజర్వాయర్ కోసం నీతోపాటు మా యావదాస్తిని ఇక్కడే వదిలేసిపోతున్నాం.. వచ్చే ఏడాది ఎవరు ఎక్కడుంటారో తెలియదు. చెట్టును విడిచిన పిట్టలం కాబోతున్నాం.. మేం ఎక్కడ ఉన్నా చల్లంగా చూడమ్మా !’’ ఇదీ మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల ఉదండాపూర్‌లో ఉద్విగ్న వాతావరణం. మంగళవారం పోచమ్మ బోనాలు.. గ్రామంలో వేపాకుల తోరణాలతో ముస్తాబుచేశారు.


ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్మాణంతో

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మిస్తున్న ఉదండాపూర్ రిజర్వాయర్‌లో గ్రామం ముంపునకు గురికానుంది. ఇప్పటికే భూసేకరణ కోసం సర్వే ప్రారంభం కావటంతో మరో ఏడాదిలో గ్రామాన్ని ఖాళీచేయాలని అధికారులు హెచ్చరికలు జారీచేశారు. ఈ నేపథ్యంలో చివరి బోనాలకు ప్రాధాన్యం సంతరించుకుంది. మునుపెన్నడూ లేనివిధంగా పోచమ్మ బోనాల ఉత్సవానికి గ్రామం యావత్తు కదిలింది. మేళతాళాల మధ్యబోనాల ఊరేగింపు ఉత్సాహంగా సాగింది.

చివరి జ్ఞాపకంగా ఉత్సవాలు

మామిడాకు, వేపాకు తోరణాలతో ప్రతి ఇళ్లు ముస్తాబైంది. ఈ పచ్చదనం, ముగ్గులు, పసుపు ఇకపై కనిపించదు. అన్నిఇళ్ల ఆడపడుచులు, కొత్త కోడళ్లు, బంధుమిత్రులతో కళకళలాడుతున్నాయి. ఇవే చివరిబోనాలు అని వారికి గుర్తుకురాగానే దుఃఖాన్ని దిగమింగుకుని సంబురం చేసుకుంటున్నారు. వచ్చే ఏడాది ఆ ఇళ్లు, ఊరు, పోచమ్మ వారిది కాదు. అయినా వారు అమ్మవారికి బోనాలు చేశారు. ఆడబిడ్డలను పిలుచుకున్నారు. అమ్మవారికి నైవేద్యం వండారు. బోనం నిండా నింపుకుని పోచమ్మ వద్దకు బైలెల్లారు..


ముంపు గ్రామం ఉదండాపూర్ పోచమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న మహిళలు



గత ఐదేళ్లలో సింగరేణి కాలరీస్ సంస్థలో ప్రమాదాల వివరాలు

సింగరేణిలో బొగ్గు వెలికితీత కోసం వందల కోట్ల రూపాయలు వెచ్చించి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నా ప్రమాదాలు మాత్రం తగ్గడం లేదు. ఐదు జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీ పరిధిలో 17 ఓపెన్ కాస్ట్ గనులు, 30 భూగర్భ గనులు ఉండగా, వీటిలో 56 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. యేటా 600 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాగించే ఈ సంస్థ ఆదాయం 2015–16లో రూ. 1066 కోట్లు.

దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బొగ్గు ఉత్పత్తి సంస్థ కోల్ ఇండియా లిమిటెడ్ పరిధిలో బీసీసీఎల్, సీసీఎల్, ఈసీఎల్, ఎంసీఎల్, ఎన్‌సీఎల్, ఎస్ఈసీఎల్, డబ్ల్యూసీఎల్, సీఎంపీడీఐతోపాటు నార్త్ ఈస్టర్న్ కోల్ ఫీల్డ్స్ కంపెనీలు వివిధ రాష్ట్రాల్లో బొగ్గు ఉత్పత్తి చేస్తున్నాయి.

ప్రమాదాల సింగరేణి!

- ★ అధునాతన పరికరాలు వినియోగించినా తగ్గని ప్రమాదాలు
- ★ కోల్ ఇండియా పరిధిలోని 8 కంపెనీల్లో తక్కువ ప్రమాదాలు
- ★ గడిచిన ఐదేళ్లలో ఏటా సగటున 10 మరణాలు
- ★ వందల సంఖ్యలో గాయాల పాలవుతున్న కార్మికులు
- ★ కోల్ ఇండియాలో ప్రతి 3 లక్షల మందిలో గాయాలైన వారు 0.2%
- ★ సింగరేణిలో ప్రతి 3 లక్షల మందికి 7 శాతానికి పైగా నమోదు




మంచిర్యాల నుంచి పోలంపల్లి ఆంజనేయులు:

సింగరేణి సంస్థలోని 30 భూగర్భ గనుల్లో 34వేల మంది కార్మికులు పనిచేస్తుండగా, బొగ్గు ఉత్పత్తి యేటా 106 లక్షల టన్నులు. ఈ భూగర్భ గనుల్లో నుంచి బొగ్గును వెలికితీసే క్రమంలోనే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. భూగర్భ గనుల్లో రూఫ్ వాల్, సైడ్ వాల్ ప్రమాదాలతోపాటు విషవాయువులు వెలువడడం, హాలేజ్ ప్రమాదాలు ఎక్కువ. వీటి నివారణకు సంస్థ అధునాతన టెక్నాలజీతో గత కొంతకాలంగా లాంగ్‌వాల్, కంటి న్యూయస్ మైనర్, బ్లాస్టింగ్ గ్యాలరీ, ఎస్డీఎల్, ఎల్‌హెచ్‌డీ పద్ధతులను వినియోగిస్తోంది. అయినా అడపాదడపా ప్రమాదాలు జరుగుతూ పదుల సంఖ్యలో కార్మికులు మరణిస్తుండగా, వందల సంఖ్యలో కార్మికులు గాయాలపాలై ఇంటికే పరిమితమవుతున్నారు.

సింగరేణి సంస్థలో భద్రత కోసం పాటిస్తున్న ప్రమాణాలు..

- ❒ సిమ్‌టార్స్, ఆస్ట్రేలియా కంపెనీ సహకారంతో సేఫ్టీ మేనేజ్‌మెంట్ సిస్టం అభివృద్ధిపై సింగరేణిలో శిక్షణ ఇప్పిస్తున్నారు.
- ❒ సేఫ్టీ వీక్, ఫస్ట్ ఎయిడ్, రెస్క్యూ కాంపిటేషన్స్‌ను కంపెనీ స్థాయిలో నిర్వహిస్తున్నారు. అలాగే సేఫ్టీ కాన్ఫరెన్స్‌ల నిర్వహణ, బొగ్గు గనుల్లో భద్రతపై స్టాండింగ్ కమిటీ సూచనలను తీసుకోవడం, ట్రెపార్టీ భద్రతా సమీక్ష సమావేశాలు జరుపుతున్నారు.
- ❒ జియో టెక్నికల్ స్టడీస్‌కు అనుగుణంగా గనుల పైకప్పు ఏర్పాటు చేయడం.
- ❒ మైనర్, లాంగ్ వాల్ టెక్నాలజీస్‌ను ప్రవేశపెట్టి పనుల సమయంలో భద్రతను పెంచడం
- ❒ రెసిన్ క్యాప్సుల్ బోల్టింగ్‌ల కోసం రూఫ్ బోల్టర్స్‌ను ఏర్పాటు చేయడం
- ❒ అన్ని భూగర్భ గనుల్లో 'మెన్ సపోర్ట్ సిస్టమ్స్' ఏర్పాటు
- ❒ భూగర్భ గనుల్లో మిథేన్, కార్బన్ మోనాక్సైడ్ వాయువుల వల్ల ప్రమాదం జరగకుండా మానిటరింగ్ సిస్టం ఏర్పాటు.
- ❒ రాడార్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో భద్రతను పర్యవేక్షించే దిశగా ఆలోచనలు చేయడం.



కళతప్పిన 'సాగరం'

కామారెడ్డి నుంచి సేపూరి వేణుగోపాలచారి:

వరుస కరువులతో అల్లాడిన ఇందూరు ప్రజల సాగు, తాగు నీటి కష్టాలను తీర్చేందుకు నిజాంల కాలంలో నిర్మించిన జలాశయం నిజాం సాగర్ ప్రాజెక్టు. సుమారు 2.75 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించాలన్న లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు తెలంగాణలోనే మొదటి బహుళార్ధసాధక ప్రాజెక్టు. సాగర గర్భం నిండా పూడిక నిండడం, ఎగువన ఆనకట్టలు కట్టడంతో ఈ ప్రాజెక్టు జీవకళ కోల్పోతోంది. పూర్తిస్థాయిలో రెండు పంటలకు నీరందించలేకపోతోంది.

మంజీరా ఉపనదిపై నిజాంసాగర్ మండలం అచ్చంపేట గ్రామం వద్ద 1923లో ప్రారంభమైన నిజాంసాగర్ నిర్మాణం 1931లో పూర్తయింది. ప్రస్తుత కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాలతోపాటు నిజామాబాద్ జిల్లాకు ప్రధాన నీటి వనరుగా ఈ ప్రాజెక్టు నిలుస్తోంది. ఆయకట్టు విస్తీర్ణం 2.75 లక్షల ఎకరాలు. బోధన్, నిజామాబాద్ పట్టణాల ప్రజల తాగునీటి అవసరాలనూ తీరుస్తోంది.

వైఎస్ హయాంలో రూ. 459.5 కోట్లు..



చివరి ఆయకట్టు వరకు నీరందించాలన్న లక్ష్యంతో నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువ ఆధునికీకరణ పనుల కోసం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రూ.459.5 కోట్లు మంజూరు చేశారు. ఆ నిధులతో ప్రధాన కాలువకు సిమెంట్ లైనింగ్ చేపట్టారు. పనులు చివరిదశలో ఉన్నాయి. ప్రధాన కాలువ పటిష్టం అవుతుండడంతో ప్రాజెక్టు ఆధునికీకరణపై దృష్టి సారించాలని, నీటినిల్వ సామర్థ్యం పెంచాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

భారీగా పేరుకుపోయిన మట్టి..



కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దుల్లో కురిసిన వర్షాల వల్ల వరదలతోపాటు మట్టిరావడంతో ప్రాజెక్టులోకి పూడిక చేరి నీటి నిల్వ సామర్థ్యం తగ్గింది. దీంతో ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరందించడం కష్టంగా మారింది. వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసి పూర్తిస్థాయిలో నిండినా.. రబీకి బెంగ తప్పడం లేదు. ఎగువన మంజీర నదిపై ప్రాజెక్టులు నిర్మించడంతో ప్రాజెక్టు నిండడమే గగనమవుతోంది.

ప్రాజెక్ట్ రిపోర్టు

ప్రాజెక్టు : నిజాంసాగర్	ఆయకట్టు : 2.75 లక్షల ఎకరాలు
సమయం : 1923 -1931	ప్రధాన కాలువ : 155 కిలోమీటర్లు
నిర్మాణం : మంజీర నది	డిస్ట్రిబ్యూటరీలు : 84
వ్యయం : రూ. 3.15 కోట్లు	
నీటినిల్వ(అప్పట్లో): 1,400 అ.	
1975లో నిల్వ : 11.89 టీఎంసీలు	
1978లో నిల్వ : 1,405 అ.	

"ప్రాజెక్టు వద్ద జల విద్యుదుత్పత్తి కేంద్రం, అచ్చంపేటలో చేపపిల్లల ఉత్పత్తి కేంద్రం ఉన్నాయి. *1978లో ఈ ప్రాజెక్టు ఎత్తు 4.5 అడుగుల మేరకు పెంచారు.*

సర్వే చేసి రెండేళ్లైనా..

రెండేళ్ల క్రితం రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల మాదిరిగా నిజాంసాగర్ ప్రాజెక్టులో నీటినిల్వ సామర్థ్యంపై ఆంధ్రప్రదేశ్ ఇంజినీరింగ్ రిసోర్స్‌సెంటర్ అధికారులు పదిహేను రోజులపాటు సర్వే చేశారు. సర్వే పూర్తై రెండేళ్లు కావస్తున్నా.. నిజాంసాగర్ ప్రాజెక్టులో నీటినిల్వ సామర్థ్యం ఎంత ఉందన్న లెక్కను అధికారులు తేల్చలేకపోతున్నారు.

4.5 అడుగులు ఎత్తు పెంచినా..

1975 సంవత్సరంలో ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యంపై ఇంజినీరింగ్ అధికారులు సర్వే చేశారు. 11.89 టీఎంసీలకు నీటి సామర్థ్యం పడిపోయినట్లు గుర్తించి, ప్రాజెక్టు ఎత్తు పెంచాలని సిఫారసు చేశారు. దీంతో ఎఫ్ఆర్ఎల్ లెవన్‌ను 4.5 అడుగులకు పెంచారు. 1978 సంవత్సరం నుంచి ప్రాజెక్టు నీటిమట్టం 1,405 అడుగులతో 17.8 టీఎంసీలకు చేరింది.



"నిజాంసాగర్‌కు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అయిన సింగూరు నుంచి నీటిని హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాలకు వినియోగిస్తుండడం, తాజాగా సింగూరు ప్రాజెక్టు పరీవాహక ప్రాంతాలకు సాగునీటిని అందించే కార్యక్రమాలు చేపట్టడంతో నిజాంసాగర్ జలకళ కోల్పోయింది.

సంవత్సరం	నీటిమట్టం	వదిలిన నీళ్లు (టీఎంసీల్లో)
2008-09	17.8	13.6
2009-10	1.6	-
2010-11	17.8	12.8
2011-12	16.7	8.2
2012-13	4.0	-
2013-14	15	-
2014-15	3.8	-
2015-16	0.4	-
2016-17	17.8	33.07
2017-18	1.3	-

చరిత్రపై ఆరా

అలంపూర్ ఆలయాల చారిత్రక ఆధారాలు కోరిన కలెక్టర్

- సమగ్ర సమాచార సేకరణపై అర్చకులతో మాటామంతి



అలంపూర్‌లోని శ్రీ జోగుళాంబ దేవస్థానం

అలంపూర్‌రూరల్ : తెలంగాణ రాష్ట్రంలోని ఏకైక శక్తిపీఠం అలంపూర్ శ్రీ జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వరస్వామి దేవస్థానాలతో పాటు 24ఆలయాల సముదాయమైన శ్రీ పాపనాశేశ్వరం, సంగమేశ్వరం, యోగనారసింగ, సూర్యనారాయణ, కంచికామాక్షి, వేంకటేశ్వర, దత్తాత్రేయ స్వామి ఆలయాల చరిత్రపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేసేందుకు కలెక్టర్ రజత్‌కుమార్ సైనీ మంగళవారం అలంపూర్ వచ్చారు. జోగుళాంబగద్వాల జిల్లాలో అలంపూర్ వంటి పుణ్యక్షేత్రాలే కాకుండా చారిత్రక నేపథ్యం కలిగిన పర్యాటక ప్రదేశాలు మరేమైనా ఉన్నాయా?అని తెలుసుకుని వాటిని ప్రపంచానికి తెలిపేందుకు, ఒక ప్రాజెక్టును తయారు చేసేందుకు తనకు పూర్తిస్థాయి సమాచారం కావాలని క్షేత్ర పురోహితులు, చారిత్రక ఆధారాలు కలిగిన అనుభవజ్ఞులను కోరారు. ఈ సందర్భంగా ఆయన అలంపూర్‌లో సుమారు రెండుగంటల పాటు సుధీర్ఘ చర్చలు జరిపారు. తనకు పౌరాణికంగా కాకుండా ఆధార పూరితమైన సమాచారం కావాలని కోరారు.

చరిత్రను తెలియజేసే పుస్తకాలను అందించిన గురుదేవ్ కరస్పాండెంట్

గురుదేవ్ స్కూల్ కరస్పాండెంట్ నందు 'శతవ్రతం' అనే పుస్తకాన్ని కలెక్టర్‌కు అందజేశారు. ఇది చారిత్రక పుస్తకమా? అని కలెక్టర్ ప్రశ్నించగా అలంపూర్ ఆలయాల పరిశోధకులు డాక్టర్ గడియారం రామకృష్ణశర్మ రాసిన స్వీయచరిత్ర పుస్తకం అని తెలిపారు. ఈ పుస్తకానికి కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు వచ్చిందని చెప్పారు. అదేవిధంగా వీటితోపాటు అమెరికాలోని పెన్సిల్‌వేనియ యూనివర్సిటీకి సంబంధించిన పరిశోధకురాలు సెల్లా క్యామరిచ్ పుస్తకం, మరియు వాహబ్ ఖాన్ రాసిన 'అలంపూర్ శాసనాలు', అలంపూర్ శిథిలాలు, అలంపూర్ క్షేత్ర పరిచయం అనే పుస్తకాలను కూడా అందజేశారు. కేంద్ర పురవస్తు శాఖ వారి అర్కిటెక్షర్‌కు సంబంధించిన మరికొన్ని పుస్తకాలను అందించారు.

అన్నింటిని వెలికితీయాలి

అలంపూర్ అనగానే కేవలం ఒక జోగుళాంబ ఆలయం ఒకటే కాదు ఎంతో చారిత్రకత కలిగిన అనేక ఆలయాలు ఇక్కడ ఉన్నాయి. వాటి చరిత్ర మరుగున పడకుండా అన్నింటిని సమాజానికి అందజేయగలగాలని కలెక్టర్ రజత్‌కుమార్ సైనీ అన్నారు. పర్యాటకుడు జోగుళాంబగద్వాల జిల్లాలో అడుగుపెడితే బీచుపల్లి మొదలుకొని చూడదగ్గ అన్ని పర్యాటక క్షేత్రాలను సందర్శించుకునే విధంగా సమాజానికి తెలియజేయాలన్నదే తన తపన అన్నారు. పూర్తి సమాచారాన్ని తీసుకొని పర్యాటకునికి సూక్ష్మంగా ఎక్కడ కూడా చరిత్ర తరగకుండా తెలియజేసే విధంగా ఒక ప్రాజెక్టును రూపొందించదలిచినట్టు క్షేత్ర పురోహితులు, ప్రముఖులతో తన అభిప్రాయాన్ని తెలిపారు.

ప్రెస్‌కు ఎవరు సమాచారం ఇచ్చారు?

కలెక్టర్ వచ్చిన విషయాన్ని తెలుసుకున్న ఒక ప్రింట్ మీడియా లోపలికి వెళ్లి న్యూస్ కవరేజ్ చేసే ప్రయత్నం చేయగా ఫొటో తీసుకొని వెళ్లమని సూచించారు. అనంతరం అక్కడ ఉన్న అధికారులతో ప్రెస్‌కు సమాచారం ఎవరు ఇచ్చారు? అని ప్రశ్నించారు. కలెక్టర్ వెంట డీఆర్ఓ వేణుగోపాల్ తహసీల్దార్ లక్ష్మి, ఆర్.ఐ రవిప్రకాష్, వీఆర్వో భానుమూర్తి ఉన్నారు.

నేడు మందకృష్ణ మాదిగ రాక

నాగర్‌కర్నూల్‌రూరల్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ బుధవారం నాగర్‌కర్నూల్ వస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లానేత గూట విజయ్, ఎంఎస్ఎఫ్ జిల్లా సీనియర్ నాయ కులు పోగుల రాజేష్, ధర్మరాజు, సిద్ధు, రమణ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీవర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ, ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు ఇక్కడి కార్యకర్తలను చైతన్యపర్చేందుకు వస్తున్నారని తెలిపారు. స్థానిక సాయిగార్డెన్స్‌లో బుధవారం 11గంటలకు నిర్వహించే సమావేశంలో పాల్గొంటారని పేర్కొన్నారు.

7వ వేతన సంఘం సిఫార్సులు అమలుచేయాలి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: ఏడవ వేతన సంఘం సిఫార్సులు అమలు చేయాలని జీసీజీటీఏ రాష్ట్ర కోశాధికారి వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎంవీఎస్ కళాశాలలో అఖిల భారత యూనివర్సిటీ కళాశాలల అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈమేరకు ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం దీనిని అమలు చేయడంలో పూర్తి నిర్లక్ష్యం వహిస్తుంద్నునారు. అంతేకాకుండా కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు పద్మావతి, రవిందర్ రావు, సతీష్‌రెడ్డి, సురేష్, అనిత, సుభాషిణి పాల్గొన్నారు.

విదేశీ పర్యటనకు మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల: రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి మంగళవారం రాత్రి విదేశీ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. సింగపూర్ దేశానికి ఆయన అధికారిక పర్యటన నిమిత్తం తరలి వెళ్లారు. తిరిగి ఈనెల 27న ఆయన స్వదేశానికి రానున్నారు.

వైద్య విద్యార్థులు బాధ్యతతో చదవాలి

- లక్ష్యంలో విజయం సాధించాలి
- పాలమూరు అభివృద్ధికి వైద్యకళాశాల ఏర్పాటు ఓ మెట్టు
- వైద్య కళాశాలలో ప్రథమ సంవత్సరం తరగతులు ప్రారంభం
- నూతన విద్యార్థులతో సందడిగా కనిపించిన కళాశాల



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ప్రిన్సిపల్ అశోక్‌రెడ్డి తదితరులు


మహబూబ్‌నగర్ క్రైం: వైద్య వృత్తిని అభ్యసించడానికి వచ్చిన ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత లక్ష్యం చేరుకోవాలని, భవిష్యత్‌లో వైద్య రంగంలో ఉన్నతస్థానం చేరుకుని పేదలకు మంచి వైద్యం అందించాల్సిన బాధ్యత వారిపై ఉందని పాలమూరు వైద్య కళాశాల ప్రిన్సిపల్ అశోక్‌రెడ్డి అన్నారు. పాలమూరు అభివృద్ధి చెందడానికి మొదటి మెట్టు వైద్య కళాశాల ఏర్పాటు చేయడం అవుతుందని, దీనిద్వారా జిల్లాలో ఆరోగ్యపరంగా సమస్యలు ఉండవన్నారు. పాలమూరు వైద్య కళాశాలలో మంగళవారం నూతన విద్యార్థులకు తరగతులు ప్రారంభం ఉన్న సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. నేడు వైద్య కళాశాలలో ఓ పండగ వాతావరణం ఉండటం చాలా సంతోషకరంగా ఉందన్నారు. స్థానికంగా వైద్య కళాశాల ఉండటం వల్ల రోగులకు నాణ్యమైన వైద్యసేవలతో పాటు మెరుగైన సేవలు అధికంగా అందుతాయని తెలిపారు. ప్రతి చిన్న విషయానికి హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. కళాశాల రావడం వల్ల వైద్యుల సంఖ్య, సిబ్బంది పెరగడంతో పాటు అత్యాధునిక టెక్నాలజీ పరికరాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఇ క్కడికి వైద్య కోర్సు చేయడానికి వచ్చిన ప్రతి విద్యార్థి కళాశాలకు వచ్చిన మొదటి రోజును మరిచిపోరాదని, వ్యక్తిత్వంపరంగా మొదటిరోజు ఎలా ఉన్నావో కళాశాలలో కోర్సు పూర్తిచేసి వెళ్లే రోజు అలాగే ఉండాలన్నారు. వైద్య కోర్సు అభ్యసిస్తూ స్థానిక రోగులతో అప్పుడప్పుడు మాట్లాడుతూ ఆస్పత్రిలో అందుతున్న వైద్యంపై ఆరా తీయాలన్నారు. ప్రస్తుతం 300మంది విద్యార్థులతో ప్రారంభమైన కళాశాలలో వచ్చే ఏడాదికి 500మందితో నిండిపోతుందన్నారు. భవిష్యత్‌లో ఉత్తమ కళాశాలగా పా లమూరు మెడికల్ కళాశాలను తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. గాంధీ, ఓయూ, వరంగల్ తర్వాత స్థానం మహబూబ్‌నగర్‌కు దక్కడ చాలా సం తోషంగా ఉందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సునందిని పాల్గొన్నారు.

చేప పిల్లలు పంపిణీకి సిద్ధం

- నెలాఖరులోగా వివరాలు పంపాలి
- మత్స్యశాఖ రాష్ట్ర కమిషనర్ డాక్టర్ సువర్ణ

మహబూబ్‌నగర్ న్యూటౌన్: జిల్లాలో మొత్తం 156 చెరువుల్లో, ప్రాజెక్టుల్లో 76లక్షల చేప పిల్లలను పంపిణీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ డాక్టర్ సువర్ణ తెలిపారు. వారం రోజుల్లో జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో చేపపిల్లలను వదిలే కార్యక్రమాన్ని ప్రారంభించాలని అధికారులకు సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి వీసీలో జిల్లా మత్స్యశాఖ అధికారులతో సమీక్షించారు. జిల్లాలో కురిసిన వర్షాలకు నిండిన చెరువుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో నిండిన చెరువుల్లో చేపపిల్లలను పంపిణీ చేసేందుకు ప్లాన్ చేసుకోవాలని సూచించారు. ఈ నెలాఖరులోగా వివరాలు సేకరించి పంపాలని చెప్పారు. వీసీలో మత్స్యశాఖ ఏడీ ఖదీర్‌అహ్మద్, ఎఫ్‌డీఓ అంజయ్య పాల్గొన్నారు.

ఘనంగా రంగనాయకస్వామి రథోత్సవం





రథంపై అలంకరణలో రంగనాయకస్వామి, స్వామివారి రథాన్ని లాగుతున్న భక్తులు

దేవరకద్ర రూరల్: దేవరకద్ర మండలం వెంకటాయపల్లిలో మంగళవారం తెల్లవారుజామున శ్రీ రంగనాయకస్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఏటా శ్రావణమాసం చివరిరోజు గ్రామశివారులో ఉన్న ఊరగుట్టపై వెలసిన స్వామివారి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ. అందు లో భాగంగానే ఉత్సవాల్లోని ప్రధాన ఘట్టమైన స్వామివారి రథోత్సవాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా అలంకరించిన పల్లకిలో స్వామివారిని గుట్టపై నుంచి దిగువ కొండవద్దకు తీసుకొచ్చారు. అనంతరం రకరకాల పూలు, మామిడితోరణాలు, విద్యుత్ బల్బులతో శోభాయమానంగా అలంకరించిన రథోత్సవంపై స్వామివారిని ఉంచి గ్రామంలో ఊరేగించారు. సన్నాయి వాయిద్యాలు, భక్తుల హరినామస్మరణ, టపాసుల పేలుళ్ల మధ్య రథం ముందుకు కదిలింది. రథాన్ని లాగడానికి భక్తులు పోటీపడ్డారు. గ్రామ రచ్చ కట్ట వద్దకు రథాన్ని తీసుకువచ్చి ప్రత్యేక పూజలు చేశారు. కట్టవద్ద ఉన్న వేప ఆకును తెంపడానికి పోటీపడ్డారు. రథం వెళ్లే మార్గంలో గ్రామ స్తులు నిండుకుండ నీళ్లు చల్లి రథానికి ఘనం గా స్వాగతం పలికారు. గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో వెంకటాయపల్లి గ్రామం భక్తిపారవశ్యంతో పులకించిపోయింది.

నెట్‌బాల్, త్రోబాల్ జట్ల ఎంపికలు

పాలమూరు: మహబూబ్‌నగర్ జోనల్ స్థాయి నెట్‌బాల్, త్రోబాల్ అండర్ 14, అండర్ 17 బాలబాలికల క్రీడకారుల జట్లను మంగళవారం జెడ్పీ మైదానంలో ఎంపిక చేశారు. దీంట్లో దాదాపు 350మంది క్రీడకారులు హాజరుకాగా దీంట్లో జట్లను ఎంపిక చేయడం జరిగింది. ఆనంతరం ఎంపికైన క్రీడాకారులను స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో గెలుపొంది మంచిపేరు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాపిరెడ్డి, రాంచందర్, జగన్‌మెహన్‌గౌడ్, నిరంజన్, విలియం, సాదత్ ఖాన్, శ్రీనివాస్, బాలరాజు, నిరంజన్‌రావు, వేణు, శ్రీనివాస్‌గౌడు, రాజు, సత్యనారాయణ, అయ్యూబ్‌ఖాన్, రమేష్, పరశురాం, జ్యోతి, ఉమ పాల్గొన్నారు.

మత్తుకు బానిస కావొద్దు

మహబూబ్‌నగర్ క్రైం: యువత మత్తు పదార్థాలకు బానిస కాకూడదని, నిండు జీవితం నాశనం చేసుకోవద్దని ఎక్సైజ్ సీఐ బాలన్నగౌడ్ అన్నారు. ప్రస్తుతం రాష్ట్రాన్ని డ్రగ్స్ వ్యవస్థ పట్టిపీడిస్తోందని, దీనిని నిర్మూలించడానికి యువతరం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. నాటుసారా అరికట్టినట్లే జిల్లాలో మత్తు పదార్థాలు ఏమాత్రం ఉండరాదని ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ అకున్ సబర్వాల్ ఇచ్చిన ఆదేశాల ప్రకారం జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. డ్రగ్స్ వల్ల చాలా మందికి ఆరోగ్యం క్షీణించి ప్రాణాపాయస్థితికి చేరుకుంటున్నారని అన్నారు. ఇలాంటి మత్తు పదార్థాల వల్ల నేడు ఎన్నో కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని అన్నారు. ఇకనుంచి జిల్లాలో డ్రగ్స్‌పై ప్రత్యేక చైతన్య కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు తనిఖీలు చేస్తామన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ యాదగిరి, సీఐ నర్సిరెడ్డి, ఎస్ఐ విజయ్‌కుమార్, కళానందం, రవీందర్ పాల్గొన్నారు.

భళా.. కళా వైభవం!

- ఆకట్టుకున్న జానపద కళారూపాలు
- గద్వాలలో అట్టహాసంగా ఉత్సవాలు

గద్వాల: ఘల్లుఘల్లుమనే గజ్జెల సవ్వడితో కళాకారులు ప్రదర్శించిన జానపద నృత్యాలు ప్రేక్షకులను రంజింపజేశాయి. తెలుగువారి సంప్రదాయ జానపద కళావైభవం మరోసారి గద్వాలలో వెల్లివిరిసింది. జానపద, కోలాటం, డప్పు, యక్షగానం, నాటికలు, చెక్కభజన తదితర అంశాలను కళాకారులు చక్కని ప్రదర్శనలు ఇచ్చి కరతాళ ధ్వనులను అందుకున్నారు. అద్భుత అభినయంతో, అదరగొట్టే ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ప్రపంచ జానపద కళాకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జోగులాంబ జిల్లాలో జానపద జాతరను నిర్వహించారు. మంగళవారం సాయంత్రం స్థానిక కృష్ణవేణి చౌరస్తాలో సమాచారశాఖ, జానపద కళాకారుల సంఘం సంయుక్తంగా నిర్వహించిన ర్యాలీని డీఆర్వో వేణుగోపాల్ జెండా ఊపి ప్రారంభించారు.


మాట్లాడుతున్న కలెక్టర్ రజత్‌కుమార్‌సైని


ర్యాలీలో పాల్గొన్న తోలుబొమ్మ కళాకారులు

కళలను కాపాడుకుందాం

రాష్ట్రంలో జానపద కళాకారులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ రజత్‌కుమార్‌సైని పేర్కొన్నారు. మంగళవారం రాత్రి 8గంటలకు స్థానిక బాలభవన్‌లో ఏర్పాటు చేసిన జానపద కళాకారుల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జానపద కళాకారులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గద్వాల ప్రాంతం కళలకు, కళాకారులకు పుట్టినిల్లులాంటిదని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ బండ్ల లక్ష్మీదేవి, డీపీఆర్ఓలు సీతారాం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


నృత్యం చేస్తున్న కళాకారులు

తుమ్మిళ్ల రైతులకు న్యాయం చేయండి


తుమ్మిళ్లలో రైతులతో మాట్లాడుతున్న అధికారులు

రాజోళి: తుమ్మిళ్ల ఎత్తిపోతల నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న తమకు అన్యాయం చేయొద్దని తుమ్మిళ్ల రైతులు కోరారు. మంగళవారం తుమ్మిళ్లలో రెవెన్యూ అధికారులు పర్యటించి భూములు సర్వే చేపట్టారు. ఎత్తిపోతల పథకంలో భాగంగా మొదటి దశగా రూ.161.19కోట్లు పనులు మొదలు పెట్టనున్నారు. 90ఎకరాల భూమిని రైతులు కోల్పోనున్నట్లు తెలిపారు. అనంతరం అధికారులు రైతులతో సమావేశం నిర్వహించారు. ఎకరాకు రూ.25లక్షలు ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. దానితో పాటుగా పథకంలో భూమి కోల్పోయిన వారికి ఉద్యోగం, ప్రభుత్వం నుంచి అందుతున్న సబ్సిడీ ట్రాక్టర్లు, డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరనే రైతులకు ఇస్తామని అధికారులు చెప్పారు. రైతుల డిమాండ్లను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. పరిహారం విషయంలో మాత్రం రైతులకు అన్యాయం జరగకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్‌డీసీ కిషోర్ కుమార్, గద్వాలడీటీ శ్రీనివాసులు, తహసీల్దార్ వరలక్ష్మి, సర్వే సిబ్బంది, ఆర్ఐ ప్రశాంత్ , వేణుగోపాల్ నాయుడు ఉన్నారు.

బీసీలపై చిన్నచూపు వద్దు


మాట్లాడుతున్న రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కాటం నర్సింహ

మహబూబ్‌నగర్ న్యూటౌన్: బీసీలపై చిన్నచూపు వద్దని బీసీల సబ్ ప్లాన్‌కింద రూ.25కోట్లు కేటాయించాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కాటం నర్సింహ కోరారు. మంగళవారం బీజేపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామం, మండలంలో కమిటీలు పూర్తిచేయాలని నర్సింహ పిలుపునిచ్చారు. జనాభాలో అధిక శాతం ఉన్న బీసీల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని ఆరోపించారు. బీసీల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు పద్మజారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాకుల బాల్‌రాజ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నంబిరాజు, కార్యదర్శి వినయ్‌కుమార్, నాయకులు వెంకట్రాములు, నర్సింలు హన్మంతు పాల్గొన్నారు.

అభివృద్ధికి అందరూ సహకరించాలి

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్
- రూ. 50 లక్షల వివిధ పనులకు శంకుస్థాపన

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): పాలమూర్ అభివృద్ధి ప్రతి ఒక్కరు సహకరించాలని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం స్థానిక 31 వార్డులో 50 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వార్డులో సీసీ రోడ్లతోపాటు డ్రెయినేజీలు నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రజలు తమకు ఏమైనా సమస్యలు ఉంటేతన దృష్టికి తీసుకువాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రాధఅమర్, మున్సిపల్ కమిషనర్ దేవ్‌సింగ్, కౌన్సిలర్లు లింగమయ్య, రాశేద్, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

హరిత హారాన్ని విజయవంతం చేయాలి..

పర్యవరణాన్ని కాపాడలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. మంగళవారం 31 వార్డులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగ ఆయాన మాట్లాడుతు మొక్కలు నాటడంలో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. నాటిన ప్రతి మొక్కేను కాపాడాల్సిన భాధ్యతను పౌరులుగా ప్రతి ఒక్కరు తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి ముందు ఒక్క మొక్కను నాటాలని కోరారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

దేవరకద్ర: సీపీఎస్ పెన్షన్ విధానం వెంటనే రద్దు చేసి ఉద్యోగులందరికి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం దేవరకద్ర ఎమ్మార్సీ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సెప్టెంబర్ ఒకటో తేదీన చేపట్టే ఉపాధ్యాయ, ఉద్యోగుల సామూహిక సెలవు కార్యక్రమానికి టీయూపీఎస్ మద్దతు ఇస్తోందని తెలిపారు.

రాజ్యాధికార సాధనకు ఉద్యమించాలి


పార్టీలోకి ఆహ్వానిస్తున్న నాయకులు

అచ్చంపేట రూరల్: బహుజనులు రాజ్యాధికారమే ధ్యేయంగా ఉద్యమించాలని బీఎస్పీ ఉమ్మడి జిల్లాల జోనల్ ఇన్‌చార్జ్ యేసేఫ్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో బీఎస్పీ జిల్లా స్థాయి సమావేశాన్ని అధ్యక్షుడు రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా యేసేఫ్ మాట్లాడుతూ సెప్టెంబర్‌నుంచి ప్రతి గ్రామంలో ఇంటింటికీ తిరిగి బీఎస్పీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం వివిధ పార్టీల నాయకులు బీఎస్పీలో చేరారు. చేరిన వారిలో రవీందర్‌నాథ్, అనిల్, అరుణ్‌కుమార్, లక్ష్మినారాయణ, బాలకృష్ణ ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు రామయ్య, శంకర్, రాజేష్, నాగన్న, వెంకటయ్య, విష్ణు, శివ పాల్గొన్నారు.

విద్యారంగాన్ని విస్మరించిన ప్రభుత్వం

దేవరకద్ర రూరల్: విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర ఓబీసీ అధ్యక్షుడు నిర్సింహయాదవ్ ఆరోపించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు ఏ నాయకుడికి పట్టడంలేదన్నారు. మంగళవారం పట్టణంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. ప్రభుత్వ డిగ్రీకళాశాలను ఏర్పాటు చేయాలని నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. కొత్త బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ వరకు విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. నర్సింహయాదవ్ మాట్లాడుతూ దేవరకద్రదలో ప్రభుత్వ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎగ్గని నర్సింహులు మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడంలేదన్నారు. రాయిచూర్ అంతరాష్ట్ర రహదారిపై బీజేపీ నాయకులు విద్యార్థులతో కలిసి రాస్తారొకో చేయడానికి యత్నించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో నాయకులు పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. డిప్యూటీ తహసీల్దార్ సిరాజొద్దీన్‌కు వినతిపత్రం ఇచ్చారు. బీజేపీ మండల అద్యక్షుడు నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు బుచ్చన్న, సాయిరాజు, నాయకులు ఆంజనేయులు, ఊశన్న,గోవిందు, ఆనంద్, శివరాజ్, ఏబీవీపీ నాయకుడు రవితేజ తదితరులు ఉన్నారు.


రాయిచూర్ రహదారిపై విద్యార్థులతో కలిసి రాస్తారోకో చేస్తున్న బీజేపీ నాయకులు

మహిళా బిల్లు ఆమోదించాలి: ఐద్వా

నాగర్‌కర్నూల్‌రూరల్: పార్లమెంట్ సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదింపజేయాలని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి కందికొండ గీత డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు నాగమణి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రధాన రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి లేకపోవడంతోనే బిల్లు నేటికీ పార్లమెంట్ లోపలికి వెళ్లడం లేదని, పెరుగుతున్న కుల దురహంకార హత్యలు, మహిళలపై పెరుగుతున్న అత్యాచారాలు, లైంగిక వేధింపులు, హింస సమాజాన్ని సవాల్ చేస్తున్నాయని అన్నారు. ఆర్థిక సరళీకరణ విధానాలతో పెరుగుతున్న నిరుద్యోగం, రక్షణ లేకపోవడం, వరకట్నం తదితర కారణాలతో ఆడపిల్లలను వద్దనుకునే స్థాయికి సమాజం నెట్టబడిందని, ఫలితంగా స్త్రీ, పురుష నిష్పత్తి పడిపోయిందన్నారు. పేదరికాన్ని ఆసరాగా చేసుకుని అద్దె గర్భాల వ్యాపారం పెచ్చుమీరుతుందన్నారు. బిల్లు ఆమోదింపజేయాలని లేదంటే సమరశీల పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు నిర్మల, నాయకురాళ్లు, లక్ష్మిప్రియ, శోభ ఉన్నారు.

కళాకారులను ఆదుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న అనిల్‌కుమార్

పెబ్బేరు: మంగళ వాయిద్య కళాకారులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొడ్ల అనిల్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కన్యక పరమేశ్వరి ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవాదాయ శాఖలో మంగళవాయిద్య కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. వారికి గుర్తింపు కార్డులు, 50 సంవత్సరాలు దాటిన వారికి రూ. 4వేలు పింఛన్ వర్తింపజేయాలన్నారు. బడ్జెట్‌లో రూ.250 కోట్లు కేటాయించి అన్ని విధాలుగా అదుకోవాలని కోరారు. కార్యక్రమంలో చంద్రయ్య, నాగభూషన్, శ్రీనివాసులు, బీచుపల్లి, రమేష్, రాజు, గాలేన్న, రంగస్వామి తదితరులు ఉన్నారు.



వెండితెర



నాగర్‌కర్నూల్‌లో

రవి: జయ జానకి నాయక
రామకృష్ణ:నేనే రాజు నేనే మంత్రి
రమణ: లై

తహసీల్దార్‌కు 'హరితమిత్ర' అవార్డు

మ్యాజిపేట: తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డికి జిల్లా స్థాయి హరితమిత్ర అవార్డు వచ్చింది. గతేడాది మండలంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటి నందుకు ప్రభుత్వం తహసీల్దార్‌ను హరితమిత్ర అవార్డుతో సత్కరించింది. ఈ నెల 15న కలెక్టర్ చేతుల మీదుగా అందుకోవాల్సి ఉండగా అనివార్య కారణాలతో అందుకోలేకపోయారు. మంగళవారం ఆర్డీఓ శ్రీనివాసులు చేతులమీదుగా ఈ అవార్డును అందుకున్నారు. అవార్డు రావడంతో ఎంపీపీ జయలక్ష్మి, తిమ్మాజిపేట సర్పంచ్ కవిత, నాయకులు వేణుగోపాల్‌గౌడ్, హుస్సేని, తారాసింగ్ హర్షం వ్యక్తం చేశారు.



అవార్డు అందుకుంటున్న తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డి

Zone Guide

ఓపెన్ టెన్త్, ఇంటర్‌కు ఫీజులు చెల్లించాలి

తెలకపల్లి: పదో తరగతి ఓపెన్ టెన్త్, ఇంటర్ చదివేందుకు ఫీజు చెల్లించాలని పాఠశాల హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్టడీ సెంటర్ కొనసాగుతోంది. బడి మధ్యలో మానేసిన 18 ఏళ్ల పైబడిన వారు 'పాస్'ద్వారా టెన్త్, ఇంటర్ పరీక్షలు రాసేందుకు ఈ నెల 17 నుంచి పూర్తి వివరాలకు తెలకపల్లి స్టడీ సెంటర్‌ను సంప్రదించాలని కోరారు.

నేడు మందకృష్ణ మాదిగ రాక

తిమ్మాజిపేట: మందకృష్ణ మాదిగ జిల్లాకేంద్రానికి బుధవారం రానున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దానం జగన్‌రాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగకర్నూల్ సాయి గార్డెన్‌లో నిర్వహించే సమావేశానికి దళితులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

విద్యార్థులకు టీకా పంపిణీ

నాగర్‌కర్నూల్: తట్టు, రుబెల్లా సోకకుండా ప్రభుత్వం అందిస్తున్న టీకాను బిజినేపల్లి మండలంలోని ఆయా తండాలలో లట్టుపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. తండాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరోగ్యకార్యకర్తల ద్వారా పంపిణీ చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ శరత్ చంద్ర తెలిపారు. గంగారం, పెద్దతండా, వసురాంతండా, అలుగు తండాలో 9నెలల నుంచి15 సంవత్సరాలలోపు పిల్లలకు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఆరోగ్యపర్యవేక్షకులు ప్రమీళా, కిష్టమ్మ పర్యవేక్షించారు. అనంతరం విద్యార్థులకు ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది జకియా బేగం, వరలక్ష్మి, విజయలక్ష్మి, హెల్త్‌అసిస్టెంట్ నాగేష్, సలీం, గిరి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బిజినేపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో..

మీజిల్స్, రుబెల్లా టీకా కార్యక్రమాన్ని నాల్గో రోజు విజయవంతంగా మంగళవారం పూర్తి చేసినట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి దశరథం తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది వై.శ్రీను, భీమయ్య, ఏఎన్‌ఎం శ్రీదేవి, రమ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ టీకా

కందనూలు : తట్టు, రుబెల్లా వ్యాధుల నివారణకు 9 నెలల నుంచి 15 ఏళ్ల వారికి వేసే ఎంఆర్ వాక్సిన్ టీకాల కార్యక్రమం మంగళవారం జిల్లా కేంద్రంలో జోరుగా సాగుతుంది. పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, సీఎస్ఆర్ పాఠశాలలో విద్యార్థులకు డా.గాయత్రి ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఇంతకు ముందు సుమారు 300 మంది విద్యార్థులకు, టీకాలు వేయించారు. మొబైల్ వాహనం ద్వారా పట్టణంలో వివిధ పాఠశాలలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి టీకాలు వేశారు. ప్రతిఒక్కరూ తమ పిల్లలకు టీకాలు వేయించాలి. అంటు వ్యాధుల దరిచేరకుండా అప్రమత్తంగా ఉండాలని వైద్యులు అన్నారు. కార్యక్రమంలో డా.బికె లాల్, మంగమ్మ, రమాదేవి, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రభుత్వాస్పత్రిలో..

టీకా కార్యక్రమంలో భాగంగా పట్టణంలో నేడు ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో టీకా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ గాయత్రి ఒక ప్రకటనలో తెలిపారు.



నాగర్‌కర్నూల్: ధ్రువపత్రాలను అందజేస్తున్న వైద్యాధికారి శరత్‌చంద్ర



కందనూలులో...

ముమ్మరంగా రుబెల్లా టీకా

తాడూరు: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో రుబెల్లా టీకా కార్యక్రమాన్ని మంగళవారం ముమ్మరం చేశారు. ప్రతి పాఠశాలలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయుల టీకాలను బాల, బాలికలకు ఇచ్చారు. సర్పంచ్ రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విద్యార్థులకు రుబెల్లా టీకాపై అవగాహన కల్పించారు.

'వయ్యారిభామ'ను నిర్మూలించాలి



రైతులకు అవగాహన కలిగిస్తున్న విద్యార్థులు

తిమ్మాజిపేట: రైతులు తమ పంట పొలాల్లో వయ్యారిభామ మొక్కలను నిర్మూలించాలని రావేఫ్ విద్యార్థులు సూచించారు. మంగళవారం గుమ్మకొండలో వారు రైతులతో సమావేశమయ్యారు. పంటచేల్లో వయ్యారిభామ పెరగడం వలన పంట ఎదుగుదల ఆగిపోతుందన్నారు. పంటకు చీడపీడలు ఆశించి తెగుళ్లు వస్తాయని, మనుషులకు సైతం రోగాలు వస్తాయన్నారు. ఆస్తమా, జలుబు, శ్వాస సంబంధ వ్యాధులు వస్తాయన్నారు. అందుకోసం రైతులు వయ్యారి భామను నిర్మూలించాలన్నారు. అవి పూత పూసి విత్తనాలు కింద పడితే 25నుండి 3000 మొక్కలు వస్తాయన్నారు. దీనిని నివారించాలంటే పూత దశలోనే పెరికి వెయ్యాలన్నారు. పొలం గట్లపై బంతి మొక్కలు నాటడం వలన కూడా నిర్మూలించ వచ్చన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు శ్వేత,కావ్య,శశిప్రియ,ఖుష్బు ఉన్నారు.

కారువంగ విద్యార్థులకు బహుమతులు

తెలకపల్లి: హిందూ ధార్మిక పరీక్షల్లో జిల్లా ద్వితీయ స్థానంలో కారువంగ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు హెచ్‌ఎం రాజశేఖర్‌రావు, ఉపాధ్యాయులు మంగళవారం తెలిపారు. ఉమ్మడి జిల్లాలో 12వేల మందిలో గాయత్రి ప్రతిభ కనబర్చినట్లు పేర్కొన్నారు. ఈ నెల 21న మహబూబ్‌నగర్‌లోని టీటీడీ వారు గాయత్రికి సర్టిఫికెట్లు, బహుమతి అందజేశారని, విద్యార్థులు అంచెలంచెలుగా ఎదగాలని ఉపాధ్యాయులు అభినందించారు.

టీఎస్ పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

తిమ్మాజిపేట: మండలంలోని పలు పాఠశాలల్లో మంగళవారం టీఎస్ పీఆర్‌టీయూ సభ్యత్వాలను సంఘం మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. తిమ్మాజిపేట, ఆర్‌సి తండా, బుద్ధసముద్రం, మారేపల్లి, అమ్మపల్లి, నేరళ్లపల్లి, ఎదిరేపల్లి, అవంచ గ్రామాల్లోని పాఠశాలల్లో ఉపాధ్యాయులకు టీఎస్ పీఆర్‌టీయూ సభ్యత్వాలను అందజేశారు. మొదటి రోజు 60 మంది ఉపాధ్యాయులు సభ్యత్వాలు తీసుకున్నట్లు వెంకట్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో రాజేశ్వర్‌రెడ్డి, సాయిరెడ్డి, రవీంద్రనాథ్‌గౌడ్, శేఖర్, జయరాజు, వెంకటస్వామి పాల్గొన్నారు.



ఆర్‌సి తండాలో సభ్యత్వాలను అందిస్తున్న సంఘం అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి

జెండాతో 'కపిరాజు'



తిమ్మాజిపేట: జెండాతో కపిరాజు(కోతి) ఆటలు మండల కేంద్రంలో అబ్బురపరచాయి. తిమ్మాజిపేటలోని మెకానిక్ శివ ఇంటిపై ఉన్న కాషాయ జెండాను కపిరాజు పట్టుకొని కొద్ది సేపు అలరించింది.ఈ దృశ్యాన్ని చూసిన జనం ఔరా.. కపిరాజు అనుకున్నారు.

బెల్ట్ షాపులను అడ్డుకున్న గ్రామస్తులు

తెలకపల్లి: మండల పరిధిలోని ఆలేరులో బెల్ట్ షాపులను గ్రామ యువకులు అడ్డుకున్నారు. గ్రామంలో మద్యం అమ్మరాదని గతంలో గ్రామం ఏకగ్రీవంగా తీర్మానం చేసుకుంది. కానీ మంగళవారం బెల్ట్ షాపుల వారు అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తున్నారు. గ్రామంలో తీర్మానం చేసినా అందుకు విరుద్ధంగా బెల్ట్ షాపును ప్రారంభించడం చూసి యువకులు వెంటనే అడ్డుకుని వాటిని ధ్వంసం చేశారు. ఎవరైనా మద్యం అమ్మితే ఇలాంటి పరిస్థితే ఎదుర్కొనాల్సి వస్తుందని యువకులు హెచ్చరించారు.

ఘనంగా బోనాలు



బోనాలతో ర్యాలీగా వస్తున్న మహిళలు

తాడూరు: మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా బోనాలను నిర్వహించారు. మధ్యాహ్నం 2గంటలకు స్థానిక బొడ్రాయి నుంచి ప్రారంభమైన బోనాలు ఊరి బయట ఉన్న పోచమ్మ ఆలయం వరకు ర్యాలీగా మేళ తాళాలతో చేరుకున్నారు. అక్కడ భక్తి శ్రద్ధలతో పూజలు చేసి అమ్మవారికి నైవేద్యంతో ఉన్న పాత్రలను సమర్పించుకున్నారు. సర్పంచ్ యాార సుజాత, ఎంపీటీసీ విజయలక్ష్మిల ఆధ్వర్యంలో రంగురంగులతో ఆలయాన్ని అలంకరించి విద్యుద్దీప కాంతులతో ముస్తాబు చేశారు.

తిమ్మాజిపేట: మండలంలోని చేగుంటలో మంగళవారం పోచమ్మ బోనాల పండగ ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి పూజలు చేసి పోచమ్మ గుడికి ర్యాలీ వెళ్లారు. దేవాలయం చుట్టూ ప్రదక్షణలు చేసి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి బువ్వను నైవేద్యం సమర్పించుకున్నారు.సర్పంచ్ అంకాలమ్మ,నాయకులు గాలిరాజు,కిల్లె మల్లేష్,కృష్ణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో పశ్చిమ కనుమల్లో జన్మించని నది ఏది?
   1) గోదావరి 2) కృష్ణా
   3) శరావతి 4) మహానది
2. కృష్ణానది ఏ ప్రాంతంలో సముద్రంలో కలుస్తుంది?
   1) అంతర్వేది 2) దివిసీమ
   3) హంసలదీవి 4) కృష్ణపట్నం
3. కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
   1) కోసి నదిని 'బిహార్ దుఃఖదాయని' అని పిలుస్తారు
   2) దామోదర్ నదిని 'బెంగాల్ దుఃఖదాయని' అని పిలుస్తారు
   3) గండక్ నదిని 'అసోం దుఃఖదాయని' అని పిలుస్తారు
   4) భారత్‌లో అతి పొడవైన నది గంగా
4. ప్రపంచంలో అతిపెద్ద డెల్టా అయిన 'సుందర్‌బన్స్ డెల్టా' ఏ నదుల వల్ల ఏర్పడింది?
   1) సింధూ, బ్రహ్మపుత్ర
   2) బ్రహ్మపుత్ర, గంగా
   3) సింధూ, గంగా
   4) గంగా, యమున
5. కింది వాటిలో ఏ రెండు నదులు దాదాపుగా ఒకే ప్రాంతంలో జన్మిస్తాయి?
   1) గంగా, సింధూ
   2) గంగా, బ్రహ్మపుత్ర
   3) బియాస్, తపతి
   4) సింధూ, బ్రహ్మపుత్ర
6. కృష్ణానది జన్మస్థానం ఏది?
   1) మానస సరోవరం
   2) మహాబలేశ్వరం
   3) త్రయంబకేశ్వర్
   4) చిక్‌బల్లాపూర్
7. కింది వాటిలో ఉత్తరం వైపు ప్రవహించే నది ఏది?
   1) కావేరి 2) నర్మద
   3) చంబల్ 4) బ్రహ్మపుత్ర
8. కింది వాటిలో ఉత్తర భారతదేశం నుంచి దక్కన్ పీఠభూమిని విభజించే నది ఏది?
   1) చంబల్ 2) కృష్ణా
   3) గోదావరి 4) నర్మద
9. 'జయమంగళి' అనేది ఏ నదికి ఉపనది?
   1) కృష్ణా 2) తుంగభద్ర
   3) మంజీర 4) పెన్నా
10. అలక్‌నంద, భాగీరథి నదులు ఏ ప్రాంతంలో కలుస్తాయి?
    1) దేవ ప్రయాగ 2) రుద్ర ప్రయాగ
    3) రిషికేష్ 4) కరణ్ ప్రయాగ
11. బంగ్లాదేశ్‌లో గంగానదిని ఏమని పిలుస్తారు?
    1) కర్ణావతి 2) భాగీరథి
    3) జమున 4) పద్మ
12. కింది వాటిలో గంగానది ఒడ్డున లేని నగరం ఏది?
    1) వారణాసి 2) అలహాబాద్
    3) కాన్పూర్ 4) లక్నో
13. జతపరచండి.
    జాబితా-I
    i) కుమవున్ హిమాలయాలు
    ii) నేపాల్ హిమాలయాలు
    iii) పంజాబ్ హిమాలయాలు
    iv) అసోం హిమాలయాలు
    జాబితా-II
    a) ఇండస్, సట్లెజ్ మధ్య
    b) కాళీ, తీస్తా మధ్య
    c) తీస్తా, బ్రహ్మపుత్ర మధ్య
    d) సట్లెజ్, కాళీ మధ్య
    1) i-c, ii-d, iii-b, iv-a
    2) i-c, ii-b, iii-d, iv-a
    3) i-d, ii-b, iii-a, iv-c
    4) i-d, ii-c, iii-a, iv-b
14. సాత్పురా, వింధ్య పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
    1) నర్మద 2) గండక్
    3) తపతి 4) గోదావరి
15. భారతదేశంలో బ్రహ్మపుత్ర నది మొదట ఏ రాష్ట్రంలో ప్రవేశిస్తుంది?
    1) అసోం 2) త్రిపుర
    3) సిక్కిం 4) అరుణాచల్‌ప్రదేశ్
16. కింది వాటిలో పశ్చిమం వైపు ప్రవహిస్తున్న నది ఏది?
    1) గోదావరి 2) నర్మద
    3) కావేరి 4) కృష్ణ
17. నదులు, వాటి జన్మస్థానాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
    1) జీలం – వెరినాగ్
    2) చీనాబ్ – బారాలప్చాలా
    3) రావి – రోహతంగ్ కనుమ
    4) సట్లెజ్ – రూపానగర్
18. బ్రహ్మపుత్ర నది భారతదేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తుంది?
    1) సిక్కిం, అసోం
    2) అసోం, మేఘాలయ
    3) అసోం, అరుణాచల్‌ప్రదేశ్
    4) అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం
19. 'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?
    1) గంగా 2) కృష్ణా
    3) కావేరి 4) బ్రహ్మపుత్ర
20. 'భీమ' దేనికి ఉపనది?
    1) కృష్ణా 2) గోదావరి
    3) నర్మద 4) కావేరి
21. గోదావరి నదికి మరో పేరు?
    1) ఉత్తర గంగ 2) తూర్పు గంగ
    3) దక్షిణ గంగ 4) పశ్చిమ గంగ
22. కింది వాటిలో బంగాళాఖాతంలో కలవని నది ఏది?
    1) గోదావరి 2) కృష్ణా
    3) తపతి 4) కావేరి
23. లక్నో నగరం ఏ నది ఒడ్డున ఉంది?
    1) గోమతి 2) సట్లెజ్
    3) గంగా 4) సరయు
24. బ్రహ్మపుత్ర నది పొడవు (సుమారుగా)?
    1) 1900 కి.మీ. 2) 2900 కి.మీ.
    3) 3900 కి.మీ. 4) 2800 కి.మీ.
25. కింది వాటిలో గోదావరి నది ఉపనది ఏది?
    1) ఇంద్రావతి 2) స్వర్ణముఖి
    3) చిత్రావతి 4) కుందేరు
26. కింది వాటిలో భారతదేశంలో జన్మించని నది ఏది?
    1) బియాస్ 2) చీనాబ్



    3) రావి 4) సట్లెజ్
27. జోగ్ జలపాతం ఏ నదిపై ఉంది?
    1) తపతి 2) శరావతి
    3) కావేరి 4) భీమ
28. వెంబనాడ్, లోక్‌తక్ సరస్సులు వరసగా ఏయే రాష్ట్రాల్లో ఉన్నాయి?
    1) తమిళనాడు, రాజస్థాన్
    2) కేరళ, మణిపూర్
    3) కేరళ, ఒడిశా
    4) ఒడిశా, రాజస్థాన్
29. ఆరావళి పర్వతాల్లో జన్మించి, కాంభే గల్ఫ్‌లోకి ప్రవహించే నది ఏది?
    1) నేత్రావతి 2) లూని
    3) సబర్మతి 4) తపతి
30. కింది వాటిలో 'లూని' నది దేనిలోకి ప్రవహిస్తుంది?
    1) గంగాడెల్టా 2) కేరళతీరం
    3) కచ్‌తీరం 4) గోదావరి డెల్టా
31. కింది వాటిలో చైనా, భారత్‌లో ప్రవహించే నది ఏది?
    1) గంగ 2) యముమన
    3) బ్రహ్మపుత్ర 4) దామోదర్ నది
32. శ్రీనగర్ ఏ నది ఒడ్డున ఉంది?
    1) రావి 2) సట్లెజ్
    3) జీలం 4) చీనాబ్
33. 'లూనీ' నది జన్మస్థానం ఏది?
    1) సాంబార్ సరస్సు
    2) అష్టముడి సరస్సు
    3) లోనార్ సరస్సు
    4) అన్నాసాగర్ సరస్సు
34. దేశంలోని నగరాలు, అవి ఉన్న నదీ తీరాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
    1) అయోధ్య – సరయు
    2) సూరత్ – తపతి
    3) పనాజి – కావేరి
    4) లుధియానా – సట్లెజ్
35. కావేరి నది ఏయే రాష్ట్రాల్లో ప్రవహిస్తోంది?
    1) ఆంధ్రప్రదేశ్, తమిళనాడు
    2) కర్ణాటక, ఆంధ్రప్రదేశ్
    3) ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర
    4) కర్ణాటక, తమిళనాడు
36. అమరావతి నది ఏ నదికి ఉపనది?
    1) కావేరి 2) కృష్ణా
    3) పెన్నా 4) గోదావరి
37. కింది వాటిలో సరికానిది ఏది?
    1) నర్మదా నది అమర్ కంటక్ వద్ద జన్మిస్తోంది
    2) తపతి నది ముల్తాయి వద్ద జన్మిస్తోంది
    3) తుంగభద్ర నది నందిదుర్గ కొండల్లో జన్మిస్తోంది
    4) మహానది చత్తీస్‌గఢ్ దండకారణ్యం లోని 'శిహావా' ప్రాంతంలో జన్మిస్తోంది
38. తోచి, గిల్గిట్, హుంజా అనేవి ఏ నదికి ఉపనదులు?
    1) సింధూ 2) యమున
    3) గంగ 4) బ్రహ్మపుత్ర
39. నాసిక్ నగరం ఏ నది ఒడ్డున ఉంది?
    1) గోమతి 2) గోదావరి
    3) నర్మద 4) తపతి
40. కింది వాటిలో ఏ నది ప్రఖ్యాతి చెందిన 'మార్బుల్ ఫాల్స్'గా తయారవుతోంది?
    1) నర్మద 2) తపతి
    3) శరావతి 4) కావేరి
41. భారతదేశంలో ఏ నది వల్ల ఎక్కువగా వరదలు సంభవిస్తాయి?
    1) గోదావరి 2) గోమతి
    3) బ్రహ్మపుత్ర 4) కావేరి
42. కింది వాటిలో ఏ నదీతీరం అత్యధిక నీటి పరీవాహక ప్రాంతాన్ని కలిగి ఉంది?
    1) గంగ 2) బ్రహపుత్ర
    3) యమున 4) గోదావరి
43. కింది వాటిలో సరికానిది ఏది?
    1) కోల్‌కతా – హుగ్లీ
    2) మధురై – కావేరి
    3) ఢిల్లీ – యమున
    4) రూర్కెలా – బ్రహ్మణీ
44. అసోంలో ఏ నది వల్ల తీవ్ర వరదలు సంభవిస్తాయి?
    1) గోమతి 2) గంగ
    3) బ్రహ్మపుత్ర 4) యమున
45. బ్రహ్మపుత్ర నది జన్మస్థానం ఏది?
    1) గంగోత్రి 2) పశ్చిమ కనుమలు
    3) టిబెట్ పీఠభూమి
    4) పూర్వాంచల్ పర్వతాలు
46. చిత్రావతి ఏ నదికి ఉపనది?
    1) పెన్నా 2) గోదావరి
    3) కృష్ణా 4) తుంగభద్ర
47. కెన్ నది జన్మస్థానం ఏది?
    1) బండార్ పుంచ్ శిఖరం
    2) జనపావో కొండలు
    3) వరాహ పర్వతాలు
    4) కైమూర్ కొండలు
48. కింది వాటిలో సరికానిది ఏది?
    1) కెన్‌నదిని 'కర్ణావతి' అని పిలుస్తారు
    2) వంశధార నదిని 'లాంగుల్యా' అని పిలుస్తారు
    3) గండక్‌నదిని బిహార్‌లో 'నారాయణి' అని పిలుస్తారు
    4) బ్రహ్మపుత్ర నదిని బంగ్లాదేశ్‌లో 'జమున' అని పిలుస్తారు
49. పూర్ణ, బేతుల్, పాట్కి అనేవి ఏ నదికి ఉపనదులు?
    1) మహానది 2) పెన్నా
    3) తపతి 4) నర్మద
50. 'నాళ్' సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
    1) మహారాష్ట్ర 2) రాజస్థాన్
    3) గుజరాత్ 4) జమ్ము-కశ్మీర్
51. కింది వాటిలో సరికానిది ఏది?
    1) గౌహతి – బ్రహ్మపుత్ర
    2) జంషెడ్‌పూర్ – సువర్ణరేఖ
    3) శ్రీరంగపట్నం – పెన్నా నది
    4) కటక్ – మహానది
52. బరాకర్, కోనార్ ఏ నదికి ఉపనదులు?
    1) మహానది 2) దామోదర్
    3) యమున 4) సబర్మతి
53. కింది వాటిలో ఏ నదిని 'నేత్రావతి' అని పిలుస్తారు?
    1) బెట్వా 2) చంబల్
    3) కోసి 4) యమున
54. చంబల్, బెట్వా, కెన్‌లు ఏ నదికి ఉపనదులు?
    1) నర్మద 2) తపతి
    3) యమున 4) దామోదర్
55. కింది వాటిలో పెన్నా నదికి ఉపనది కానిది ఏది?
    1) కుందేరు 2) సిగిలేరు
    3) లోకపావని 4) చెయ్యేరు
56. సోన్ నది గంగానదిలో ఎక్కడ కలుస్తుంది?
    1) అలహాబాద్ 2) పాట్నా
    3) రుద్ర ప్రయాగ 4) చాప్రా
57. నర్మదానది దేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?
    1) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
    2) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్
    3) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
    4) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్
58. దిబాంగ్, లోహిత్ ఏ నదికి ఉపనదులు?
    1) గంగా 2) సింధు
    3) యమున 4) బ్రహ్మపుత్ర
59. గంగా నది ఏ రాష్ట్రంలో అత్యధిక దూరం ప్రవహిస్తోంది?
    1) పశ్చిమ బెంగాల్
    2) ఉత్తరప్రదేశ్ 3) బిహార్
    4) ఉత్తరాఖండ్
60. కింది వాటిలో సరైంది ఏది?
    1) దామోదర్ నది చోటానాగ్‌పూర్ పీఠ భూమిలోని 'టోరి' అనే ప్రాంతంలో జన్మిస్తోంది
    2) చంబల్ నది మధ్యప్రదేశ్‌లోని 'మౌ' అనే ప్రదేశంలో జన్మిస్తోంది
    3) పెన్నా నది కర్ణాటకలో నంది దుర్గ కొండల్లో జన్మిస్తోంది
    4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 4	2) 3	3) 3	4) 2	5) 4
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 4	12) 4	13) 3	14) 1	15) 4
16) 2	17) 4	18) 3	19) 4	20) 1
21) 3	22) 3	23) 1	24) 2	25) 1
26) 4	27) 2	28) 2	29) 3	30) 3
31) 3	32) 3	33) 4	34) 3	35) 4
36) 1	37) 3	38) 1	39) 2	40) 1
41) 3	42) 1	43) 2	44) 3	45) 3
46) 1	47) 4	48) 2	49) 3	50) 3
51) 3	52) 2	53) 1	54) 3	55) 3
56) 2	57) 3	58) 4	59) 2	60) 4

What is the percentage earning..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No. 1 - 5) In each of these questions two equations are given. You have to solve these equations and give answer.

a) If $x < y$ b) If $x > y$
c) If $x = y$ d) If $x \geq y$
e) If $x \leq y$

1. I. $x(x + 7) = 30$
II. $y = \left(\frac{100}{9}\right)^{1/2}$

2. I. $3x^2 - 16x + 21 = 0$
II. $6y^2 + 25y + 21 = 0$

3. I. $2x^5(x^{-2}) = 128$
II. $\frac{1}{3}y^9 = \frac{1}{24}y^{11}$

4. I. $20x^2 - 108x + 144 = 0$
II. $25y^2 - 90y + 72 = 0$

5. I. $2x^2 + 18x + 36 = 0$
II. $y^2 - 3y - 18 = 0$

6. Ram sold an article with 2.5% loss. If he sold it 100/- more then Ram get 7.5% profit. What will be the selling price of article if Ram wants to earn 12.5% profit?
a) 1200 b) 1000
c) 1205 d) 1125
e) None of these

7. A takes 4 days to complete 1/3rd of a job. B takes 3 days to complete 1/6th of the same work and C takes 5 days to complete half of the job. If all of them work together for 3 days and A & C quit, how long will it take for B to complete the remaining work done?
a) 6 days b) 8.1 days
c) 5.1 days d) 7 days
e) None of these

8. Arun borrowed a sum of money from Jayant at the rate of 8% per annum simple interest for the first four years, 10% per annum for the next 6 years and 12% per annum for the period beyond 10 years. If he pays a total of Rs. 12160 as interest only at the end of 15 years, how much money



IBPS
RRB
Special
Quantitative Aptitude

did he borrow?
a) Rs. 8000
b) Rs. 10000 c) Rs. 12000
d) Rs. 9000
e) None of these

9. Kalyani took a loan at simple interest rate of 6% in the first year with an increase of 0.5 % in each subsequent year. She paid interest of Rs. 3375 after 4 years. How much loan did she take?
a) Rs. 15000
b) Rs. 12500 c) Rs. 16000
d) Rs. 12000
e) None of these

10. Peter earned 50% more than sum of Ravi and Rajesh whereas Rajesh earnings are one third of that of Peter. What is the percentage earning of Ravi more than Rajesh?
a) 10% b) 15%
c) 50% d) 0%
e) 100%

11. In one litre of mixture of alcohol and water, water is 30%. The amount of alcohol that must be added to the mixture, so that the part of water in the mixture becomes 15%, is:
a) 1000 ml b) 700 ml
c) 300 ml d) 900 ml
e) None of these

12. A box contains 2 blue caps, 4 red caps, 5 green caps and 1 yellow cap. If one cap is picked at random, what is the probability that it is either blue or yellow?
a) $\frac{2}{9}$ b) $\frac{1}{4}$
c) $\frac{3}{8}$ d) $\frac{6}{11}$
e) None of these

13. A and B enter into a partnership with their capitals in the ratio 3 : 5. At the end of 4 months, A withdraws his capital. If they receive the profits in the ratio 4 : 5, find how long B's capital was used?
a) 2 months
b) 5 months c) 4 months
d) 3 months
e) None of these

14. The cost price of article B is 20% more than that of article A. Articles A and B were marked up by 50% and 25% respectively. Article A was sold at discount of 5% and article B was sold at a discount of 9%. If the selling price of article A was Rs. 30/- more than the selling price of article B, what was the cost price of article A?
a) Rs. 600/- b) Rs. 400/-
c) Rs. 500/- d) Rs. 540/-
e) None of these

Directions (Q. No. 15-19) : What should came in place of the question mark (?) in the following number series?

15. 6, 7, 16, 51, 208, ?, 6276
a) 1045 b) 941
c) 836 d) 1254
e) None of these

16. 3, 5, 8, 12, 17, ?, 30
a) 25 b) 27
c) 22 d) 24
e) None of these

17. 1, 8, 27, 64, ?, 216, 343
a) 145 b) 160
c) 125 d) 180
e) None of these

18. 4, 6, 12, ?, 90, 315, 1260
a) 42 b) 36
c) 24 d) 30
e) None of these

19. 18, 21, 16, 23, 12, 25, ?
a) 24 b) 8
c) 14 d) 10
e) None of these

Key & Solutions

1. I. $x^2 + 7x - 30 = 0$
$x^2 + 10x - 3x - 30 = 0$
$x(x + 10) - 3(x + 10) = 0$
$x = -10, 3$
II. $y = \sqrt{\frac{100}{9}} = \frac{10}{3} = 3.33$
Hence, $x < y$ ***Ans: a***

2. I. $3x^2 - 16x + 21 = 0$
$3x^2 - 9x - 7x + 21 = 0$
$(3x - 7)(x - 3) = 0$
$x = 3, \frac{7}{3}$
II. $6y^2 + 25y + 21 = 0$
$6y^2 + 18y + 7y + 21 = 0$
$y = -\frac{7}{6}, -3$
Hence, $x > y$ ***Ans: b***

3. I. $2x^5(x^{-2}) = 128$
$2x^3 = 128$
$x = 4$
II. $y^9 = \frac{y^{11}}{8}$
$8 = y^2$
$y = 2\sqrt{2}$
Hence, $x > y$ ***Ans: b***

4. I. $20x^2 - 108x + 144 = 0$
$20x^2 - 60x - 48x + 144 = 0$
$20x(x - 3) - 48(x - 3) = 0$
$x = 3, 2.4$
II. $25y^2 - 90y + 72 = 0$
$25y^2 - 60y - 30y + 72 = 0$
$5y(5y - 12) - 6(5y - 12) = 0$
$y = 2.4, 1.2$
Hence, $x \geq y$ ***Ans: d***

5. I. $2x^2 + 18x + 36 = 0$
$x^2 + 9x + 18 = 0$
$x^2 + 6x + 3x + 18 = 0$
$x(x + 6) + 3(x + 6) = 0$
$x = -6, -3$
II. $y^2 - 3y - 18 = 0$
$y^2 - 6y + 3y - 18 = 0$
$y(y - 6) + 3(y - 6) = 0$
$y = 6, -3$
Hence, $x \leq y$
Ans: e

6. $\frac{107.5}{100}C - \frac{97.5}{100}C = 100$
∴ C = 1000
∴ Selling price
$= \frac{112.5}{100} \times C \Rightarrow \frac{112.5}{100} \times 1000 \Rightarrow 1125$
Ans: d

7. A ⇒ $\frac{1}{3}$ rd work in 4 days
A ⇒ total work in
3 × 4 = 12 days.
B ⇒ $\frac{1}{6}$th work in 3days
B ⇒ total work in
6 × 3= 18 days
C ⇒ half the work in 5 days
C ⇒ total work in
2 × 5 = 10 days
LCM of 12, 18, 10 is 180 units
A's 1 day's work = 15 units
B's 1 day's work = 10 units
C's 1 day's work = 18 units
A, B and C's 3 day's work = 3 (15 + 10 + 18) = 129 units
Remaining work = 180 – 129 = 51 units
B completes the remaining work in 5.1 days.
Ans: c

8. (4 years) (6 years) (5 years)
8 × 4 + 10 × 6 + 12 × 5
32 + 60 + 60 = 152%
152% ⇒ 12,160
Principle ⇒ 100%
$= 12160 \times \frac{100}{152} = 8000$
Ans: a

9. Total interest % = 6 + 6.5 + 7 + 7.5 = 27%
∴ 27% ⇒ 3375
Principle ⇒ 100%
$= \frac{3375 \times 100}{27} = 12500$
Ans: b

10. Peter = $\frac{150}{100}(\text{Ravi} + \text{Rajesh}) \rightarrow (1)$
Rajesh = $\frac{\text{Peter}}{3} \rightarrow (2)$
By substituing eq. (2) in (1)
3Rajesh = 1.5 Ravi +1.5 Rajesh
1.5 Ravi = 1.5 Rajesh
Ravi = Rajesh
Their earnings are equal.
Ans: d

11. In 1000 ml of mixture
Alcohol = 700 ml
Water = 300 ml
Let x ml of alcohol is mixed
According to question
$= \frac{300}{1000 + x} \times 100 = 15 \Rightarrow x = 1000\text{ml}$
Ans: a

12. 2B, 4R, 5G, 1Y
$P(B \text{ or } Y) = \frac{2C_1}{12C_1} + \frac{1C_1}{12C_1} = \frac{2}{12} + \frac{1}{12}$
$= \frac{3}{12} \Rightarrow \frac{1}{4}$
Ans: b

13. A : B
3 × 4 : 5 × t
Profit ratio = $\frac{4}{5}$
$\Rightarrow \frac{12}{5t} = \frac{4}{5}$
t = 3 months ***Ans: d***

14. Let the cost price of article A = Rs. x
Cost price of article
$B = x \times \frac{120}{100} = \frac{6x}{5}$
Marked price of article
$A = x \times \frac{150}{100} = \frac{3x}{2}$
Marked price of article
$B = \frac{6x}{5} \times \frac{125}{100} \Rightarrow \frac{3x}{2}$
According to question,
$\frac{3x}{2} \times \frac{95}{100} - \frac{3x}{2} \times \frac{91}{100} = 30$
$\frac{3}{2}x \times \frac{4}{100} = 30$
∴ x = Rs.500/- ***Ans: c***

15. 6 7 16 51 208 **?=1045** 6276
(+1)×1 (+1)×2 (+1)×3 (+1)×4 (+1)×5 (+1)×6
∴ ? = (208 + 1) × 5 = 1045
Ans: a


16. 3 5 8 12 17 **? = 23** 30
+2 +3 +4 +5 +6 +7
∴ ? = 17 + 6 = 23 ***Ans: e***

17. 1 ⇒ 1^3, 8 ⇒ 2^3, 27 ⇒ 3^3,
64 ⇒ 4^3, ? = 5^3 ⇒ 125
216 ⇒ 6^3, 343 ⇒ 7^3
∴ ? = 5^3 = 125 ***Ans: c***

18. 4 6 12 **?=30** 90 315 1260
×1.5 ×2.0 ×2.5 ×3.0 ×3.5 ×4
∴ ? = 12 × 2.5 = 30
Ans: d

19. 18 21 16 **23** 12 25 ?=8
+3 -5 +7 −11 +13 −17
Here 3, 5, 7, 11, 13, 17 are prime numbers
∴ ? = 25 – 17= 8 ***Ans: b***

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





నాన్నా చెప్పవా?

ఒంటె పాలను తాగవచ్చా?



ఆవుల పాలకన్నా ఒంటె పాలు పుష్టిని, ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. అందుకే ఒంటెలను పెంచే ప్రాంతాలలో చాలా మంది తమ పిల్లలకు ఒంటె పాలను తాగిస్తుంటారు. ఆవు పాలతో పోల్చినప్పుడు ఒంటె పాలకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఒంటెలు ఎడారుల వంటి చాలా కఠోరమైన పరిసరాలలో జీవించే కారణంగా అవి తమ సంతానం కోసం అనేకవిధాలుగా మేలు చేసే పాలను ఉత్పత్తి చేసి అందిస్తాయి. ఆవుపాలు కేవలం 12 గంటలలోనే పులిసిపోతే ఒంటె పాలు మాత్రం రెండు రోజులపాటు (48 గంటలు) పాడవకుండా ఉంటాయి. రుచిలో ఆవుపాల కొంచెం ఉప్పగా ఉండే ఒంటె పాలు పోషకాల విషయంలో మాత్రం చాలా సుసంపన్నంగా ఉంటాయి. ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో సి–విటమిను 3 రెట్లు ఎక్కువగాను, ఇనుము 10 రెట్లు ఎక్కువగాను ఉంటాయి. అదేవిధంగా ఆరోగ్యకరమైన ఆమ్లాలు బి–విటమిన్ కూడా ఒంటె పాలలో పుష్కలంగాఉంటాయి. వ్యాధి కారక సూక్ష్మజీవులకు, వైరస్‌లకు వ్యతిరేకంగా పని చేసే స్వభావం ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో పది రెట్లు ఎక్కువగా ఉంటుంది. అయితే ఆవుపాలలో కొవ్వు శాతం 4.5% ఉంటే ఒంటె పాలలో అది కేవలం 2% మాత్రమే ఉంటుంది. ఇలా ఒక పక్క వివిధ పోషకాలను, విటమిన్లను పుష్కలంగా కలిగి ఉంటూ మరోపక్క హానికారకమైన కొవ్వులాంటి పదార్థాలు తక్కువగా ఉండే కారణంగా డయాబెటిస్, గుండె జబ్బులు వంటివి ఉన్న వారికి గతంలో పోషకాహార లోపంతో శరీరం క్షీణించిన వారికి, రోగ రోధక శక్తి తక్కువగా ఉండి అది పెంచుకోవలసిన అవసరం ఉన్న వారికి ఒంటెపాలు చాలా మంచివని వైద్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు. కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ... జీర్ణకోశంలో వచ్చే గడ్డలు, ఇతర అపసవ్యతలు, జలుబు, క్షయ, ఉబ్బసం, రికెట్స్, హెపటైటిస్ వంటి పలు రుగ్మతలను నయం చేసుకునేందుకు ఒంటెపాలను ఓ చక్కటి ఔషధంలా వాడుకుంటారు.

మీకు తెలుసా?

మిడత వెనకకాళ్లను తరుచూ తడిమితే మనతో స్నేహం చేస్తుంది



బ్రిటన్‌లో 90% జనాభా వారంలో కనీసం ఒక్కసారైన పిజ్జా తింటారు



1939లో సంభవించిన ఒక్క ఉరుముతోనే 835 గొర్రెలు చనిపోయాయి




నీడలను గుర్తించండి


పైన కొన్ని బొమ్మలు ఉన్నాయి. కింద వేరు వేరు స్థానాల్లో వాటి నీడలు ఉన్నాయి. ఏ బొమ్మ నీడ దేనిదో గుర్తించి బొమ్మలతో వాటి నీడలను జతచేయండి.




లెక్కించండి.. రంగులు వేయండి

ఇక్కడ ఉన్న బొమ్మల్లో ఏవి ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





కింద ఇచ్చిన ఏనుగు బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



నాగర్‌కర్నూల్ | బుధవారం
ఆగస్టు | 23 | 2017
సాక్షి

చిన్నారుల ప్రతిభకు పట్టం

SAKSHI arena one School fest
Brought to you by Dukes Waffy
Associate Sponsor DELHI PUBLIC SCHOOL

త్వరలో 'సాక్షి ఎరీనా వన్ స్కూల్ ఫెస్ట్'

రిజిస్ట్రేషన్లకు గడువు సెప్టెంబర్ 10

స్కూల్ విద్యార్థులారా! మీలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు చక్కటి అవకాశాన్ని 'సాక్షి' కల్పిస్తోంది. చదువుతో పాటు, క్రీడలు, సృజనాత్మక అంశాల్లో మీ టాలెంట్‌ను నిరూపించుకోవచ్చు.'సాక్షి ఎరీనా వన్ స్కూల్ ఫెస్ట్'లో మీ సామర్థ్యాన్ని ప్రదర్శించవచ్చు. అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ, మిమ్మల్ని ప్రపంచానికి సాక్షి పరిచయం చేస్తుంది. ముందుగా మీరు చేయాల్సిందల్లా జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రదర్శన ఇవ్వడమే. ఆపై రాష్ట్ర స్థాయిలో పోటీ పడతారు. విజేతలకు మెడల్స్/ట్రోఫీలతో పాటు పాల్గొన్న ప్రతీ విద్యార్థికి ప్రశంసాపత్రం అందజేస్తారు. ఒక్కో పోటీ అంశానికి సోలో/ గ్రూప్‌ని బట్టి రూ. 50 నుంచి 1000 వరకు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

పోటీలు

సాక్షి ఇండియా స్పెల్‌బీ, మ్యాథ్ బీ

SAKSHI INDIA SPELL Bee 2017 · SAKSHI MATH BEE

ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులు అర్హులు. ఈ పోటీలు నాలుగు కేటగరీలుగా జరుగుతాయి. మొదటి విజేతకు గోల్డ్‌మెడల్‌తో పాటు రూ. 15 వేలు, ద్వితీయ విజేతకు రజత పతకంతో పాటు రూ. 10 వేలు, తృతీయ విజేతకు కాంస్య పతకంతో పాటు రూ. 5 వేలు నగదు అందజేస్తారు.

- క్రియేటివ్ ఎరీనా - 'పోస్టర్ మేకింగ్'
- లిటరరీ - 'ఆర్టికల్ రైటింగ్, హ్యాండ్ రైటింగ్, ఎల్లోకేషన్
- ఫైన్ ఆర్ట్స్ - 'పెయింటింగ్'
- పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ - 'డ్యాన్స్ (సోలో/గ్రూప్)', సింగింగ్
- స్పోర్ట్స్ - 'క్రికెట్ (టీమ్), క్యారమ్స్ (సింగిల్/డబుల్స్), చెస్, బాడ్మింటన్ (సింగిల్/డబుల్స్), టేబుల్ టెన్నిస్ (సింగిల్/డబుల్స్)

రిజిస్ట్రేషన్, మరిన్ని వివరాలకోసం...

Sakshi City Office, H.No:15-92/3, C/o Teegal Venkata Swamy Complex, Near BSNL Office, Nagarkurnool.

9951602833కు కాల్ చేయవచ్చు.

డిసెంబర్‌లోగా పూర్తిచేయాలి


గుడిపల్లి వద్ద కొనసాగుతున్న మిషన్ భగీరథ సంప్‌హౌజ్ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీధర్

కొల్లాపూర్ రూరల్: డిసెంబర్‌లోగా మిషన్ భగీరథ పనులను పూర్తిచేయాలని కలెక్టర్ శ్రీధర్ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. మంగళవారం కొల్లాపూర్ మండలంలోని ఎల్లూరు సమీపంలో చేపడుతున్న భగీరథ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పంపు హౌజ్, సర్జిపుల్, ఇంటెక్‌వెల్, పైపులైన్, ట్యాంకుల పనులను కలెక్టర్ పరిశీలించారు. డిసెంబర్ చివరి నాటికి పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. పనులను నాణ్యతగా చేసి పూర్తి చేయాలని ఆదేశించారు. ఎలాంటి అలసత్వం వహించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలన్నారు. ఇప్పటికే పనులు పూర్తికావాల్సి ఉన్నా ఇంకా ఆలస్యంగా పనులు జరుగుతుండడంపై అసహనం వ్యక్తం చేశారు. పనులు పూర్తయిన వెంటనే ఇంటింటికి తాగునీరు ఇవ్వడానికి ప్రభుత్వం సుముఖంగా ఉందన్నారు. పైపులైన్ పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కాంట్రాక్టర్లు పనులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా వెంటనే వారిపై ఒత్తిడి తెచ్చి పనులు పూర్తి చేయడానికి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ హన్మంతునాయక్, ఈఈ జయభాయి, డీఈ అంజద్‌పాష, కాంట్రాక్టర్లు, మిషన్‌భగీరథ సిబ్బంది పాల్గొన్నారు.

కేఎల్‌ఐ లిఫ్ట్ సందర్శన

నాగర్‌కర్నూల్‌రూరల్: మండల పరిధిలోని గుడిపల్లి వద్ద కొనసాగుతున్న మిషన్ భగీరథ పనులను మంగళవారం కలెక్టర్ ఈ.శ్రీధర్ పరిశీలించారు. ఈసందర్భంగా పక్కనే ఉన్న కేఎల్‌ఐ లిఫ్ట్‌ను సందర్శించి అక్కడ కొనసాగుతున్న పనులను కూడా పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్‌మాట్లాడుతూ మిషన్ భగీరథ, కేఎల్‌ఐ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల్లో వేగం పెంచడంతో పాటు సకాలంలో పనులు పూర్తి చేస్తే కేఎల్‌ఐ ద్వారా శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను లిఫ్ట్ ద్వారా తోడుకునే వీలుంటుందని అన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌చార్జ్ ఈఈ జయభాయి, తదితరులు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలవాలని సుంకులమ్మకు ప్రత్యేక పూజలు


ఉత్సవాల్లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పెంట్లవెల్లి: నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి శిల్పామోహన్‌రెడ్డి అధిక మెజార్టీతో గెలవాలని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంభూపాల్‌రెడ్డి మంగళవారం మంచాలకట్టలోని సుంకులమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నంద్యాల ఉపఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీ వైఎస్సార్ సీపీ భయభ్రాంతులకు గురిచేసేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ఓటర్లను కూడా భయపెడుతూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని ఆరోపించారు. సుంకులమ్మ సాక్షిగా వైఎస్సార్ సీపీ అభ్యర్థి గెలవడం తథ్యమని ధీమా వ్యక్తంచేశారు. తెలంగాణలో కూడా వైఎస్సార్ సీపీ బలమైన శక్తిగా ఎదిగేందుకు కృషి చేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నరేందర్‌రెడ్డి, మంచాలకట్ట సర్పంచ్ బోయ గోపి, డబ్బ రాముడు, కుర్మయ్య, బాల స్వామి, రఘురాం, నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

హరితహారంలో సగం లక్ష్యం పూర్తి


వీసీలో పాల్గొన్న కలెక్టర్ ఈ.శ్రీధర్

నాగర్‌కర్నూల్‌టౌన్: హరితహారంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని సగం పూర్తి చేశామని కలెక్టర్ ఈ.శ్రీధర్ అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రిన్సిపాల్ సెక్రెటరీ రజత్‌కుమార్, అటవీ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ పీకే శర్మతో కలిసి హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హరితహారం కార్యక్రమంలో లక్ష్యాన్ని చేరుకునేందుకు శాఖల వారీగా లక్ష్యాన్ని నిర్దేశించి పూర్తి చేయించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో 1.25కోట్ల మొక్కలు లక్ష్యం కాగా 65.10లక్షల మొక్కలు నాటామని, శాఖల వారీగా లక్ష్యాలను నిర్దేశించి ముందుకు వెళ్తున్నామన్నారు. ఇందులో డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో 50.95లక్షలు, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో 97,500, అటవీశాఖ ఆధ్వర్యంలో 2.01లక్షలు, ఇతర శాఖల ఆధ్వర్యంలో 10లక్షలకు పైగా మొక్కలు నాటినట్లు కలెక్టర్ వివరించారు. 65.10లక్షల మొక్కలు నాటగా అందులో 27.99లక్షలు ఆన్‌లైన్‌లో నమోదు చేశామని, ప్రతి సోమవారం హరితహారంపై సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. అంతకుముందు ప్రిన్సిపాల్ కార్యదర్శి రజత్‌కుమార్ మాట్లాడుతూ వర్షాలు పడుతున్న జిల్లాలో వీటిని పూర్తి చేసేందుకు ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేసేందుకు, గ్రీన్ గ్రిగేడియర్ బృందాల సేవలు వినియోగించుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వీసీలో డీఎఫ్ఓ జోజీ పాల్గొన్నారు.

లోపించిన పారిశుద్ధ్యం



వాటర్ ట్యాంక్ వద్ద గేట్‌వాల్స్ వద్ద లోపించిన పారిశుద్ధ్యం

బల్మూర్: మండలంలోని కొండారెడ్డిపల్లి పంచాయతీలోని కొత్తపల్లిలో పారిశుద్ధ్యం లోపించింది. వాటర్ ట్యాంక్ వద్ద గేట్‌వాల్స్‌లో మురుగు పేరుకు పోయి పైపుల ద్వారా సరఫరా అవుతుంది. రోగాలకు గురయ్యే అవకాశం ఉంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సి ఉంది.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440032423

నడకయాతన

- వర్షం వస్తే రోడ్లన్నీ బురదమయం
- ఇబ్బందుల్లో నర్సాయపల్లి గ్రామస్తులు
- సీసీలుగా మార్చాలని విన్నపం
- పట్టించుకోని అధికారులు, పాలకులు



ఇళ్ల మధ్యన నిలిచిన మురుగు

బల్మూర్: మండలంలోని నర్సాయపల్లిలో అంతర్గత రోడ్లు అధ్వానంగా మారాయి. వర్షం వస్తే చాలు బురదమయంగా మారుతోంది. నడవడానికి కూడా వీలు లేకుండా ఉండడంతో గ్రామస్తులు పలు ఇబ్బందులు పడుతున్నారు. సీసీలుగా మారుస్తామని ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీలు నీటి మూటలుగానే మిగులుతున్నాయి. సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు.

రోడ్లపైనే మురుగు

అలాగే డ్రెయినేజీలు లేకపోవడంతో మురుగంతా రోడ్లపై పారుతోంది. అలాగే పలు కాలనీలలో ఇళ్ల మధ్యలో నిలుస్తుంది. దాంతో దుర్వాసన భరించలేక గ్రామస్తులు పలు అవస్థలు పడుతున్నారు. ఈగలు, దోమలు వృద్ధి చెంది రోగాలకు నిలయంగా మారే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



బురదమయమైన నర్సాయపల్లి ప్రధాన రహదారి

హామీలు ఇస్తారు.. అమలు చేయరు



ఎన్నికల సమయంలో నాయకులు గ్రామంలో పర్యటించి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీలు ఇస్తున్నారు. వాటి అమలులో శ్రద్ధ చూపించడం లేదు. సీసీ రోడ్లు నిర్మించడానికి చర్యలు తీసుకోవాలి. ఇందుకు నిధులు మంజూరు చేయాలి.

– శంకర్, నర్సాయపల్లి, బల్మూర్

ప్రతిపాదనలు పంపాం



నర్సాయపల్లిలో అన్ని రోడ్లకు ఎస్టీ సబ్‌ప్లాన్ కింద సీసీ రోడ్లు, డ్రెయినేజీల కోసం ప్రతిపాదనలు పంపాం. గతేడాది గ్రామంలో కొంత మేర ఒక రోడ్డు వేశాం. త్వరలోనే నిధులు మంజూరవుతాయి.. మిగతా రోడ్లన్నీ సీసీలుగా మారుస్తాం.

– రాబర్ట్, ఏఈ, పీఆర్, బల్మూర్

న్యూస్ బాక్స్

లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయాలి

ఉప్పునుంతల: మండలంలోని మర్రిపల్లి, ఉప్పరిపల్లి గ్రామాల్లో అధికారులు లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయాలని ఎంపీటీసీ భూపాల్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. వృద్ధులు, వికలాంగులను దృష్టిలో పెట్టుకుని అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.

అమ్రాబాద్ సీఐ బదిలీ

అమ్రాబాద్: అమ్రాబాద్ సీఐ పల్లె శ్రీనివాస్ నల్లగొండ జిల్లా తుంగతుర్తి మం డలానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సైబరాబాద్ నుంచి సీఐ రమేష్ కొత్వాల్ రానున్నట్లు ఎస్ఐ జహంగీర్‌యాదవ్ తెలిపారు.

జాతీయస్థాయిలో ఉత్తమ హెచ్ఎంగా నారాయణ

అమ్రాబాద్: అచ్చంపేట మండలం పల్కపల్లి యూపీఎస్ పాఠశాల హెచ్ఎం మంతటి నారాయణకు జాతీయస్థాయిలో ఉత్తమ అవార్డు రావడంపై డీటీఎఫ్ మండల అధ్యక్షుడు మల్లికార్జున్‌రావు, కమిటీ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 5న రాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కారం అందుకోనున్నట్లు వారు తెలిపారు.

సీపీఎస్ మహాధర్నా వాల్‌పోస్టర్ విడుదల

ఉప్పునుంతల: సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని సెప్టెంబర్ ఒకటిన హైదరాబాద్‌లో నిర్వహించే మహాధర్నా వాల్‌పోస్టర్లను మంగళవారం స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయకులు విడుదల చేశారు. కార్యక్రమంలో సీపీఎస్ సంఘం రాష్ట్ర సహాధ్యక్షుడు నాగేశ్వర్‌రావు కమలేకర్ కోరారు.

కొనసాగుతున్న పోస్టల్ ఉద్యోగుల సమ్మె

అచ్చంపేట రూరల్: పట్టణంలోని పోస్టాఫీసు ఎదుట తపాల ఉద్యోగులు నిర్వహిస్తున్న సమ్మె కొనసాగుతోంది. మంగళవారం నాటికి ఏడో రోజుకు చేరింది. కార్యక్రమంలో తపాల ఉద్యోగుల సంఘం వనపర్తి డివిజన్ ఉపాధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, ఉద్యోగులు రాము, వెంకటయ్య, తిరుపతయ్య, గోవిందు, జాహంగీర్, నవీన్, సుభాన్, రషీద్, శంకర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అందని నాణ్యమైన భోజనం

అచ్చంపేట: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న నాణ్యతగా ఉండడం లేదని బీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మద్దెలబండ సాయిబాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బియ్యం నాసిరకంగా ఉన్నాయని, ఒకే రకమైన కూరగాయలు వడ్డిస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేసినట్లు చెప్పారు. భోజనం రుచికరంగా లేదని, తాగునీటి కోసం ఏర్పాటు చేసిన ట్యాంకు అపరిశుభ్రంగా ఉండటం వల్ల కుళాయిల ద్వారా పాకరపట్టిన నీళ్లు వస్తున్నాయని చెప్పారు. అధికారులు మధ్యాహ్న భోజనం పరిశీలించిన సమస్యల పరిష్కారంకోసం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సంజీవ, నాగార్జున, సుమన్, లక్ష్మన్, నరేష్, భీముడు, రామాంజనేయులు విద్యార్థులు పాల్గొన్నారు.



భోజనం పరిశీలిస్తున్న బీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సాయిబాబు

మూఢనమ్మకాలను తరిమికొట్టాలి

అచ్చంపేట రూరల్: సమాజాన్ని పట్టి పీడిస్తున్న మూఢనమ్మకాలను తరిమికొట్టాలని ప్రముఖ సైకాలజిస్టు బైరి నరేష్ పిలుపునిచ్చారు. అచ్చంపేటలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె.బాలగౌడ్ అధ్యక్షతన శాస్త్రీయ అవగాహన, వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా బైరి నరేష్ మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయంగా ఆలోచించుకోవడం అలవాటు చేసుకోవాలని కోరారు. ప్రశ్నించి పరీక్షించిన తర్వాతే ఆచరించాలన్నారు. ఈ కాలంలోనూ మూఢ నమ్మకాలను విశ్వసించడం ఎంతో బాధాకరమన్నారు. భారత నాస్తిక సమాజం ఉమ్మడి జిల్లాల కన్వీనర్ పల్లె కరుణ్ మాట్లాడుతూ వాస్తు, జ్యోతిష్యం, న్యూమరాలజీ, జాతకాలు, పచ్చి బూటకం నమ్మి మోసపోవద్దని కోరారు. అంతకుముందు ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సత్యశోధక్ బృందం చేసిన మ్యాజిక్ విద్యార్థులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి శివ, నాయకులు శ్రీకాంత్, పవన్, గణేష్, శేఖర్, శరత్‌కుమార్, అనిత, అరుణ, సుజాత పాల్గొన్నారు.



మూఢనమ్మకాలపై వివరిస్తున్న బైరి నరేష్

లోకల్ వాయిస్

లీకేజీలు సరిచేయాలి



బల్మూర్: మండలంలోని నర్సాయపల్లిలో తాగునీటి సరఫరా పైపులైన్లు నాలుగు చోట్ల నీరు లీకేజీ అవుతుంది. నాలుగు నెలల నుంచి కార్యదర్శికి, సర్పంచ్‌కు చెప్పినా పట్టించుకోవడం లేదు. అధికారులు పరిశీలించాలి. ఎవరికీ చెప్పినా ఫలితం లేదు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి.

– రాజు, నర్సాయపల్లి, బల్మూర్

నిధులు మంజూరు చేయాలి



బల్మూర్: మండలంలోని మైలారం సమీపంలోని పురాతన శివాలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి. కాకతీయుల కాలం నాటి శివాలయానికి తగలో చుట్టు పక్కల గ్రామాల నుంచి వందలాది భక్తులు వస్తారు. దాతల సహాయంతో గోపుర నిర్మాణం చేశాం. చుట్టూ ప్రహరీ, మెట్లు, తాగునీటి వసతి లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.

– ప.లింగయ్య, మైలారం, బల్మూర్

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో



వెండితెర



అచ్చంపేటలో

సాయిరాం : జయ జానకి నాయక

సత్యలక్ష్మి : లై

గ్యాస్ సమాచారం

అచ్చంపేట రూరల్: భారత్ గ్యాస్ సిలిండర్ కోసం ఈనెల 20న బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు బుధవారం సరఫరా చేస్తారు. వినియోగదారులు తమ సెల్‌ఫోన్ ద్వారా 9440156789 నంబర్‌కు డయల్ చేసి బుకింగ్ చేసుకోవచ్చని భారత్ గ్యాస్ మేనేజర్ గోపాల్ తెలిపారు.

ఎస్టీయూ ఉత్సవాలు విజయవంతం చేయాలి



కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

ఉప్పునుంతల: ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తున్న రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) 70వ సంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈనెల 27న నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని లహరీ గార్డెన్స్‌లో నిర్వహించే ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుదర్శన్ కోరారు. మంగళవారం ఎస్టీయూ సభ్యత్వ నమోదులో భాగంగా సంఘం మండల బాధ్యులతో కలిసి ఉత్సవానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్రావు, విక్రమ్, సింగోటం, సతీష్, జహంగీర్ పాషా, సత్యనారాయణ, విష్ణుమూర్తి, రవీందర్, విశ్వనాథం, రాధారాణి, చాంద్‌పాషా, మహేష్ తదతరులు పాల్గొన్నారు.

శాంతియుతంగా జరుపుకోవాలి

అచ్చంపేట రూరల్: హిందూ ముస్లింలు ఐక్యతగా ఉండి పండుగలను శాంతి వాతావరణంలో జరుపుకోవాలని అచ్చంపేట సీఐ రామకృష్ణ, ఎస్ఐ బి.అనుదీప్ కోరారు. మంగళవారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో వినాయకచవితి పండుగను దృష్టిలో ఉంచుకుని శాంతి సమావేశం నిర్వహించారు. సీఐ, ఎస్ఐ మాట్లాడుతూ వినాయకుడి ఊరేగింపులో డీజేలను వాడొద్దన్నారు. డీజేలను వాడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు బాలాజీ, కొండూరి శేఖర్, అమీనొద్దిన్, సిద్ధిఖ్, కైసర్, గౌరీశంకర్, మంజూర్‌అహ్మద్, అహ్మద్‌భేగ్, జంగయ్య, రఘురాం, కోట కిషోర్ పాల్గొన్నారు.

Zone Guide

చెంచుల వలసపై తహసీల్దార్ ఆరా

లింగాల: మండలంలోని రాయవరం గ్రామానికి చెందిన గుంపు మేస్త్రీ గోబ్రీ చెంచులను వలసలకు పంపిన విషయమై మంగళవారం తహసీల్దార్ శరబందు విచారణ నిర్వహించారు. బల్మూర్ మండలం అంబగిరికి చెందిన 12 మంది చెంచులను గుంపు మేస్త్రీ కర్ణాటకకు తరలించిన సంఘటనపై ఐటీడీఏ పీఓకు సమాచారం అందడంతో పీఓ అచ్చంపేట ఆర్డీఓ దృష్టికి తీసుకొచ్చారు. ఆర్డీఓ ఆదేశాల మేరకు తహసీల్దార్ రాయవరం గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టారు. గుంపు మేస్త్రీతో అందుబాటులో లేకపోవడంతో ఫోన్‌లో మాట్లాడగా వలస పంపినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. తిరిగి రప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. లేనిపక్షంలో గుంపు మేస్త్రీపై కేసు నమోదు చేస్తామని తహసీల్దార్ తెలిపారు.

కోమటికుంట పాఠశాల సందర్శన

లింగాల: మండలంలోని కోమటికుంట ప్రాథమికోన్నత పాఠశాలను మంగళవారం జిల్లా మానిటరింగ్ సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఎల్ఈపీ కార్యక్రమంలో భాగంగా 3ఆర్ఎస్ అమలును కమిటీ సభ్యులు గోవర్ధన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పరిశీలించారు. ప్రతి విద్యార్థికి కనీస పరిజ్ఞానం ఉండేలా బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం అంజిలాల్ పాల్గొన్నారు.

బ్యాంకుల బంద్

- సమ్మె చేపట్టిన ఉద్యోగులు
- నిలిచిన లావాదేవీలు
- ఇబ్బందుల్లో ఖాతాదారులు



లింగాల: ఎస్‌బీఐ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న బ్యాంకు ఉద్యోగులు

అచ్చంపేట రూరల్: బ్యాంకుల విలీనాల ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ రంగ బ్యాంకు ఉద్యోగులు మంగళవారం సమ్మె చేపట్టారు. దీంతో బ్యాంకులు మూతపడ్డాయి. ఎన్‌పీఏల వసూలుకు పార్లమెంటరీ కమిటీ సూచించిన సిఫారసులను అమలు చేయడం తదితర డిమాండ్లపై ఒక రోజు సమ్మె చేపట్టినట్లు బ్యాంకు ఉద్యోగులు తెలిపారు. ముందస్తుగా ఖాతాదారులకు విషయం తెలియక పోవడంతో ఇబ్బందులు పడ్డారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఖాతాదారులు బ్యాంకులు మూసి ఉండటంతో వెనుదిరిగి పోయారు.

ఖాతాదారులకు అసౌకర్యం

లింగాల: ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా అఖిల భారత బ్యాంక్ ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు మంగళవారం మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఉద్యోగులు ఒక రోజు సమ్మెలో పాల్గొన్నారు. బ్యాంక్ లావాదేవీలు నిలిచి పోవడంతో ఖాతాదారులు కొంత అసౌకర్యానికి గురయ్యారు. బ్యాంక్‌ల ప్రైవేటీకరణ, విలీనం, నష్టాల్లో కొనసాగుతున్న బ్యాంక్‌ల మూసివేత నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సమ్మెలో పాల్గొన్నట్లు బ్యాంక్ ఉద్యోగుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి రఘుపతి అన్నారు. కార్యక్రమంలో మేనేజర్ ప్రసాద్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

మూతపడిన బ్యాంకులు

అమ్రాబాద్: తమ డిమాండ్ల పరిష్కారం కోసం ఎస్‌బీఐ అధికారులు, సిబ్బంది ఒక్క రోజు సమ్మెతో మంగళవారం బ్యాంకులు, ఏటీఎంలు మూతపడ్డాయి. స్థానిక ఎస్‌బీఐ బ్రాంచ్, ఏటీఎం మూసి ఉండటంతో పలు ఖాతాదారులు ఇబ్బందులు పడ్డారు.

ఇంటర్వ్యూ

పారదర్శకంగా పరిశీలన

అంజిరెడ్డి, తహసీల్దార్, బల్మూర్

(అంశం : భూరికార్డులు)



బల్మూర్: ప్రభుత్వం ఇచ్చిన గడువులోగా మండలంలో భూరికార్డుల పరిశీలన పారదర్శకంగా క్షేత్రస్థాయిలో నిర్వహించి అర్హులైన వారికి పట్టాదారు ఈ–పాసుపుస్తకాలు అందజేస్తామని తహసీల్దార్ అంజిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన సాక్షికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు.

ప్రశ్న: మండలంలో భూ పరిశీలన ప్రణాళికలు ఏమిటి.?

జవాబు: భూములకు సంబంధించి అర్హులు ఆధారాలు చూయిస్తే క్రమబద్ధీకరణ చేస్తాం.

ప్రశ్న: మండలంలో ఎన్ని రెవెన్యూ గ్రామాల్లో భూపరిశీలన చేశారు.?

జవాబు: మొత్తం 22రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. 13గ్రామాల్లో ప్రాథమికంగా భూరికార్డుల పరిశీలన చేశాం.

ప్రశ్న: మండలంలో వ్యవసాయ భూవిస్తీర్ణం ఎంత.?

జవాబు: వ్యవసాయ భూముల విస్తీర్ణం 56వేల ఎకరాలు ఉంది. రికార్డుల్లో అధికంగా ఉన్న ఏడు వేల ఎకరాల భూమిని సర్వేలో ప్రక్షాళన చేయనున్నాం. రైతులు పూర్తి ఆధారాలతో గ్రామసభలకు హాజరు కావాలి.

నిలిచిన ఆసరా పింఛన్ల పంపిణీ

లింగాల: ఆలిండయా గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు చేపట్టిన సమ్మె మంగళవారం నాటికి ఏడో రోజుకు చేరుకుంది. గ్రామీణ తపాల ఉద్యోగులు సమ్మెకు పూనుకొనడంతో ఆసరా పింఛన్లు, ఉపాధి పనుల బిల్లుల చెల్లింపులు పూర్తిగా నిలిచిపోయాయి. మండలంలో 25 మంది బీపీఎంలు సమ్మెలో ఉండడంతో దాదాపుగా రూ.50లక్షల వరకు ఆసరా పింఛన్ల చెల్లింపులు నిలిచిపోయాయి. ప్రభుత్వం సమ్మెను విరమింపజేసి పింఛన్లు, ఉపాధి బిల్లులు చెల్లించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

అచ్చంపేట రూరల్: ప్రభుత్వం వెనకబడిన రెడ్డి కులస్తులను ఆదుకుంటోందని వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మల్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు భీమారాణి నర్సింహారెడ్డి, శైలజ విష్ణువర్ధన్‌రెడ్డి, రెడ్డి సేవా సంఘం అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన రెడ్డి హాస్టల్ శతాబ్ది ఉత్సవాలకు అచ్చంపేట నుంచి మంగళవారం భారీగా తరలివెళ్లారు. పట్టణంలోని ప్రధాన రహదారి గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రెడ్డి సేవా సంఘం నాయకులు వంజ మధుసూదన్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి, కృష్ణారెడ్డి, తిర్పతిరెడ్డి, నరేందర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, లక్ష్మణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఓకు ఘన సన్మానం



వీఆర్ఓను సన్మానిస్తున్న నాయకులు

మన్ననూర్: స్థానిక వీఆర్ఓ వెంకటయ్యను గ్రామంలోని వివిధ పార్టీల నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు.దీ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ సంబు శోభ వెంకటరమణ, మాజీ సర్పంచ్ సర్యానాయక్, రమేష్, రహీం, శివాజీ, వెంకటయ్య, కృష్ణయ్య, ఇస్మాయిల్, సుల్తాన్, పాల్గొన్నారు.

గిరిజనులకు ఉపాధి అవకాశాలు పెంచాలి

మన్ననూర్: అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురవుతున్న గిరిజనులకు ఉపాధి అవకాశాలు పెంచాలని అచ్చంపేట నగర పంచాయతీ చైర్మన్ తులసీరాం సమక్షంలో గిరిజన నాయకులు డీటీడీఓ మంగ్యానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఆదివారం మన్ననూర్‌లోని కార్యాలయం ఆవరణలో డీటీడీఓతో సమావేశమైన వారు పలు అభివృద్ధి పనులకు సంభందించిన అంశాలపై సుధీర్ఘమైన చర్చ జరిపారు. కార్యక్రమంలో గిరిజన సేవాసంఘం అధ్యక్షుడు గోపానాయక్, ప్రధాన కార్యదర్శి జైపాల్ నాయక్, నాయకులు రాములు, శ్రీరాం, వసురాం, భాస్కర్, బాల్‌రాం, రాజారాం, నానివర్మ తదితరులు పాల్గొన్నారు.

అధికారమే లక్ష్యంగా పనిచేయాలి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ

మన్ననూర్: రాష్ట్రంలో 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పని చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక చెక్‌పోస్టు సమీపంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణలో ఉత్తుత్తి హామీలు తప్పా అచరణలో ప్రజలకు ఒరిగింది ఏమిలేదన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బుచ్చయ్య, వైస్‌ఎంపీపీ సంబుశోభ వెంకటరమణ, ఎంపీటీసీ అలివేల, నాయకులు చత్రునాయక్, సంతోష్, రేణయ్య, రహీం, శివాజీ, వెంకటయ్య, లింగం, పర్వతాలు, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముళ్లపొదలు తొలగించాలి



కొల్లాపూర్: పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహం నుంచి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వరకూ రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పెరిగాయి. చెత్తాచెదారం రోడ్డుపక్కనే పేరుకుపోతోంది. ముళ్లపొదల్ని తొలగించి, చెత్తను ఎత్తివేయాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9492279709

అస్తవ్యస్తంగా గ్రంథాలయాలు

- గదులు, పుస్తకాలు, ఫర్నీచర్ కొరత
- ఇన్‌చార్జ్ లైబ్రరీయన్లే దిక్కు

కొల్లాపూర్: విజ్ఞాన బాండాగారాలుగా పిలువబడే గ్రంథాలయాలు కొల్లాపూర్ నియోజకవర్గంలో నిరాదరణకు గురవుతున్నాయి. శిథిలావస్థకు చేరిన భవనాల్లోనే గ్రంథాలయాల నిర్వహణ సాగుతోంది. సిబ్బంది కొరత, కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న గదుల పైకప్పులతో పాఠకులు ఆగచాట్లు పడుతున్నారు. వీటికి తోడు పాఠ్యపుస్తకాల కొరత కూడా సమస్యగా మారింది.

ఇరుకుగదుల్లోనే...

కొల్లాపూర్ పట్టణంలో గ్రంథాలయం ఇరుకుగదుల్లోనే కొనసాగుతోంది. గతంలో నిర్మించిన పాత భవనం పూర్తిగా శిథిలమైపోవడంతో స్టోర్‌రూంగా ఉన్న గదులను ప్రస్తుతం లైబ్రరీగా వినియోగిస్తున్నారు. దాదాపుగా 10 వేలకు పైగా పుస్తకాలు ఒక చిన్న గదిలో ఏర్పాటుచేశారు. మరో గదిని పుస్తక పఠనానికి వినియోగిస్తున్నారు. ఇక్కడ కొత్త భవనం నిర్మించాలని చాలా కాలంగా ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పలు సమస్యలు ఎదురవుతున్నాయి. ఇందులో భాగంగా మున్సిపాలిటీ కాంప్లెక్స్‌పై రూ.17 లక్షలతో గ్రంథాలయం కోసమని చెప్పి ఫస్ట్ ఫ్లోర్‌లో ఒక భవనం నిర్మించారు. అయితే ఆభవనంలోకి వెళ్లేందుకు గ్రంథాలయ శాఖ వారు నిరాకరించారు. దీంతో గ్రంథాలయానికి మరో కొత్త భవనం నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేసింది. కానీ ఇంతవరకూ పనులు మాత్రం ప్రారంభం కాలేదు.



కొల్లాపూర్‌లోని గ్రంథాలయం

అన్ని మండలాల్లో ఇదే పరిస్థితి..

నియోజకవర్గంలోని కోడేరు, పెద్దకొత్తపల్లి, పెంట్లవెల్లి మండల కేంద్రాల్లో గ్రామపంచాయతీలు కేటాయించిన భవనాలు పూర్తిగా శిథిల దశకు చేరుకున్నాయి. వీటితో పాటు గ్రామీణ గ్రంథాలయాలుగా కొనసాగుతున్న పెద్దకార్పాముల, సింగోటం, కోం డ్రావుపల్లి, నార్లాపూర్ గ్రామాల్లో కూడా ఇదే పరిస్థితి. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇన్‌చార్జ్ అధికారులే లైబ్రరీయన్లుగా వ్యవహరిస్తున్నారు. సిబ్బంది కొరతతో పాటు, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు లేక విద్యార్థులు, యువత అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి గ్రంథాలయాలను బాగుచేయాలని పాఠకులు కోరుతున్నారు.

గ్రంథాలయాన్ని బాగుచేయాలి



పెంట్లవెల్లి గ్రంథాలయం పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. గది పైకప్పులు పూర్తిగా దెబ్బ తిన్నాయి. గదిలో కరెంట్ లేదు. లైబ్రరీయన్ కూడా లేడు. ఇన్ని సమస్యలతో ఉన్న గ్రంథలయానికి నూతన భవనం నిర్మించాలి. పాఠకులకు సౌకర్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

– తలారి హన్మంతు వైస్ ఎంపీపీ, కొల్లాపూర్

పుస్తకాలు సరఫరా చేయాలి



గ్రంథాలయాల్లో సంవత్సరాల క్రితం వచ్చిన పుస్తకాలు ఉన్నాయి. కొత్త పుస్తకాలతో పాటు, విద్యార్థులు, యువతకు ఉపయోగపడేలా పోటీ పరీక్షల పుస్తకాలను ఏర్పాటుచేయాలి. ఇందుకోసం గ్రంథాలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి. కొల్లాపూర్‌లో ప్రస్తుతం ఉన్నచోటనే కొత్త భవనం నిర్మించాలి.

– ధర్మతేజ, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి

న్యూస్ బాక్స్

కొనసాగుతున్న తపాలా ఉద్యోగుల సమ్మె



దీక్ష చేస్తున్న ఉద్యోగులు

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో గత ఏడురోజుల నుంచి గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె కొనసాగుతోంది. వారి డిమాండ్లను నెరవేర్చాలని రెండు రోజులుగా సమ్మె చేపడుతున్నారు. కమలేష్ చంద్ర కమిటీని అమలు చేయాలని, గ్రామీణ తపాలా ఉద్యోగుల పని ఎనిమిది గంటలుగా గుర్తించి సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని, ఉద్యోగులకు టార్గెట్ల పేరుతో వేధించడం మానుకోవాలని సమ్మె చేస్తున్నారు. తమ డిమాండ్లను అంగికరించి నెరవేర్చాలని కోరారు. సమస్యకు సీపీఎం మండల కార్యదర్శి కుర్మయ్య, 98 జీఓ జిల్లా అధ్యక్షుడు గాజుల ఖాజామైనోద్దీన్ తపాలా ఉద్యోగులకు మద్దతు పలికారు. సమ్మెలో యూనియన్ నాయకులు శేఖర్, జాఫర్, భవానీగౌడ్, అడివన్న, వెంకటలక్ష్మి, రాము, వాల్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

విధులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

కోడేరు: ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ప్రతి ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మండల విద్యాధికారి ఇలియాస్ హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు ఉంటుందని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే తప్పవని హెచ్చరించారు. ఆయనతోపాటు సీఆర్పీ సాయికుమార్, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు టీకాల పంపిణీ

కొల్లాపూర్: మండలంలోని ఎల్లూరు జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు వైద్యసిబ్బంది టీకాలు వేశారు. ఎంఆర్ టీకాలను పాఠశాలలోని 150 మంది విద్యార్థులకు వేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం శోభారాణి మాట్లాడారు. ఆరోగ్య పరిరక్షణ అంశాలను విద్యార్థులకు వివరించారు. ప్రభుత్వం ఇస్తున్న టీకాలు, వాటివల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నిమ్మల నర్సింహ్మా, ఎంపీటీసీ స్వామి, ఈజీఎంఎం డైరెక్టర్ శేఖర్‌రెడ్డి, ఏఎన్‌ఎం భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: మండల పరిధిలోని సాతాపూర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రుబెల్లా టీకాలను పంపిణీ చేసినట్లు పాఠశాల హెచ్‌ఎం యూసుఫ్ తెలిపారు. 300మంది విద్యార్థులకు వైద్య సిబ్బంది రుబెల్లా టీకాలను వేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.


కొల్లాపూర్: విద్యార్థులకు టీకాలు వేస్తున్న వైద్యులు

ఎమ్మార్పీఎస్ సమావేశాన్ని విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కోడేరు: ఎస్సీ వర్గీకరణ కోసం చేపడుతున్న నిరసన నిరాహార దీక్షలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దురదృష్టకరమని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. మంగళవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడారు. నేడు జిల్లా కేంద్రంలో నిర్వహించే మ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా రానున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ సమావేశాన్ని విజయవంతం చేసే ందుకు ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున జిల్లా కేంద్రానికి తరలి రావాలని సూచించారు. వెంకటస్వామి, నాయకులు ఆది సోమనాథ్, తదితరులు ఉన్నారు.

లోకల్ వాయిస్

డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలి



కొల్లాపూర్: నగరపంచాయితీ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపులో టైలర్లకు ప్రాధాన్యం ఇవ్వాలి. టైలర్లు ఉపాధి పరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలా మంది టైలర్లకు సొంత ఇళ్లు లేవు. టైలర్లందరికీ గ్రామాలవారీగా ఇళ్లు కేటాయించాలి.

– గోవిందుగౌడ్ టైలర్–కొల్లాపూర్

సీసీ రోడ్లు నిర్మించాలి

కొల్లాపూర్: నగరపంచాయతీ పరిధిలోని చౌటబెట్లలో చాలా కాలనీల్లో సీసీ రోడ్లు లేవు. మురుగు కాల్వలు కూడా అసంపూర్తిగా ఉన్నాయి. అధికారులు గ్రామాభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలి. సీసీ రోడ్లు, మురుగుకాల్వలు పూర్తిస్థాయిలో నిర్మించాలి.

–చంద్రయ్య మాజీ సర్పంచ్, చౌటబెట్ల

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

సాక్షి
నాగర్‌కర్నూల్
బుధవారం l ఆగస్టు l 23 l 2017
మన కొల్లాపూర్
12



వెండితెర



కొల్లాపూర్‌లో
వెంకటేశ్వర: జయ జానకి నాయక
సత్యసాయి: నేనే రాజునేనే మంత్రి

బీసీ సంఘం జిల్లా కార్యదర్శిగా చంద్రశేఖర్



పెద్దకొత్తపల్లి: జిల్లా బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శిగా కట్ట చం ద్రశేఖర్‌గౌడ్‌ను నియమించినట్లు రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. బీసీల సంక్షేమం కోసం పాటు పడాలని సూచించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నా యకులు సుదర్శన్‌గౌడ్, యుగేందర్‌గౌడ్, ఉదయ్‌గౌడ్ పాల్గొన్నారు.

హాస్టల్ నిర్వహణపై విచారణ చేపట్టాలి



విద్యార్థులకు వడ్డిస్తున్న బోజనాన్ని పరిశీలిస్తున్న నాయకులు

కొల్లాపూర్: స్థానిక బీసీ హాస్టల్ నిర్వహణపై అధికారులు విచారణ చేపట్టాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎం.గాలియాదవ్, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్‌యాదవ్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కిషన్‌నాయక్ హాస్టల్‌ను విజిట్ చేశారు. విద్యార్థులకు వడ్డించిన భోజనాన్ని వారు పరిశీలించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. హాస్టల్ నిర్వహణపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదన్నారు. రికార్డుల్లో 120 మంది విద్యార్థులు పేర్లు ఉండగా, హాస్టల్‌లో కేవలం 60 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారన్నారు. సన్నబియ్యానికి బదులుగా పాలిష్‌చేసిన దొడ్డుబియ్యంతో అన్నం వండుతున్నారన్నారు. మరుగుదొడ్లు పూర్తిగా పాడైపోయాయని, విద్యార్థులు మలవిసర్జనకు బహిరంగ ప్రదేశాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. ఉన్నతాధికారులు హాస్టళ్ల నిర్వహణపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాటం జంబులయ్య, కిసాన్ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు బరిగెల సత్యనారాయణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

పెద్దకొత్తపల్లి: మండల పరిధిలోని దేవల్‌తిర్మలాపూర్‌లో మంగళవారం బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. మహిళలు పోచమ్మకు బోనాలతో వెళ్లి నైవేద్యం సమర్పిం చారు. కార్యక్రమంలో సర్పంచ్ సత్యం, ఉపసర్పంచ్ చంద్రశేఖర్, వార్డు సభ్యుడు శ్రీనివాసులు, విజ్ఞయ్య పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో మంగళవారం పోచమ్మబోనాలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలందరూ బోనాలతో ఊరేగుతూ కోళ్లను, పొట్టేళ్లను అమ్మవారికి బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. పోచమ్మకు సర్పంచ్ కోట్ల సురేందర్ పట్టు వస్త్రాలు సమర్పించారు. మండల పరిధిలోని మంచాలకట్ట, కొండూరు, జటప్రోల్ తదితర గ్రామాల్లో ఆయా గ్రామాల ప్రజ లు గ్రామ దేవత అయిన పోచమ్మకు బోనమెత్తి ఘనంగా ఉత్సవాలు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నరేందర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజేష్, సర్పంచ్ ఉస్సేన్, ఎంపీటీసీ పల్లె నాగరాజు, వార్డుమెం బర్ ఎర్ర శ్రీను పాల్గొన్నారు.

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి



దీక్షల్లో కూర్చున్న కార్మికులు

కొల్లాపూర్:ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని తెలంగాణ ఎంప్లాయిస్ యూని యన్ డిపో కార్యదర్శి శశికుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం డిపో గేట్ వద్ద కార్మికులు ఒక్కరోజు రిలేనిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా శశికుమార్ గౌడ్‌తో పాటు డిపో అధ్యక్షుడు కృష్ణనాయక్ మాట్లాడారు. ఆర్టీసీని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆర్టీసీలో అద్దె బస్సులను తీసివేయాలన్నారు. కొత్తగా ఆర్టీసీ బస్సులనే ఏర్పాటుచేయాలన్నారు. కార్మికులపై పనిభారం తగ్గించి ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. గత ఏప్రిల్ నెలనుంచి పెండింగ్‌లో ఉంచిన పేస్కేల్‌ను అమలుపర్చాలని వారు కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఖాజ, వెంకటస్వామి, సాయిఈశ్వర్, గని, రెహమాన్, కురుమయ్య, రవీందర్, నాగలక్ష్మి, మైనొద్దీన్, బీ.ఎస్,శెట్టి తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడాపోటీలు ప్రారంభం



విద్యార్థులతో కరాచలనం చేస్తున్న సర్పంచ్ సురేందర్

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎస్జీకే స్కూల్ స్పోర్ట్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి సెలక్షన్ కోసం పోటీలు నిర్వహించారు. అండర్–14, 17 విభాగాల్లో భాగంగా సెలక్షన్‌కు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, వాలీబాల్ పోటీలను బాలుర, బాలికలకు నిర్వహించారు. మండలంలోని అన్ని పాఠశాలల నుంచి ఈ పోటీలలో పాల్గొన్నారు. క్రీడల ప్రతిభ కనబర్చిన వారిని నియోజకవర్గ స్థాయికి ఎన్నుకున్నారు. ఈ నెల 28న కూడా నియోజకవర్గ స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మంగళవారం పెంట్లవెల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో సర్పంచ్ కోట్ల సురేందర్ విద్యార్థులతో కరచాలనం చేసి పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కోట్ల సురేందర్, వార్డు మెంబర్ ఎర్ర శ్రీను, వెంకటస్వామి, ఉపాధ్యాయులు అర్జున్ గౌడ్, కుర్మయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలు పెంచాలి

పాన్‌గల్: విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారి సామర్థ్యాలు పెంచేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు రిజిష్టర్లు, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ప్రతి విద్యార్థి ప్రార్థనకు హాజరుకావాలన్నారు. మధ్యాహ్నభోజనం నాణ్యతగా అందించేలా హెచ్‌ఎంలు పరిశీలించాలన్నారు. హెచ్‌ఎం భీమయ్య, సీఆర్పీ గోవింద్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

వీపనగండ్ల: సీపీఎస్ విధానం రద్దు చేసి పాతపెన్షన్ విధానం అమలు కోసం సెప్టెంబర్ 1న సామూహిక సెలవు మంజూరు చేయాలని కోరుతూ పంచాయతీ సిబ్బంది, కార్యదర్శులు మంగళవారం ఎంపీడీఓ అఫ్జలుద్దీన్‌కు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర పంచాయ తీరాజ్ ఉద్యోగుల పిలుపు మేరకు సెప్టెంబర్ 1న సామూహిక సెలవు పెట్టి తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఇన్‌చార్జ్ ఈఓఆర్డీ బద్రీనాథ్, కార్యదర్శులు కవిత, కలీద్, కృష్ణయ్య, మనోహర్‌గౌడ్, అమీర్,శ్రీకాంత్, ఇక్బాల్ తెలిపారు.

ఘనంగా రాజాబహదూర్ వెంకట్రామిరెడ్డి జయంతి



చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కొల్లాపూర్: స్థానిక రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రాజాబహదూర్ వెంకట్రామిరెడ్డి జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు వసంతరెడ్డితో పాటు పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెడ్డికులస్తుల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని వారు కొనియాడారు. వెంకట్రామిరెడ్డి ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని వారు కోరారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ఎం.నర్సింహ్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి, వెంకటనర్సింహ్మారెడ్డి, నాయకులు బండి వెంకటరెడ్డి, మల్లారెడ్డి, నిరంజన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

నేడు పీఈటీల సమావేశం

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో బుధవారం పీఈటీల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ శ్రీనివాసులు తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న పీఈటీలు హాజరు కావా లని సూచించారు. మండల కేంద్రంలో మండల స్థాయి క్రీడాపోటీలు నిర్వహించేందుకు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

నేటి నుంచి ఆటల పోటీలు

కోడేరు: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం నుంచి విద్యార్థినీ, విద్యార్థులకు మం డల స్థాయి ఆటల పోటీల కార్యక్రమం నిర్వహించనున్న ట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు కృష్ణయ్య తెలి పారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులు తమ బోనంఫైడ్ సర్టిఫికెట్లను సంబంధిత ఉపాధ్యాయులతో తీసుకు రావాలన్నారు. కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, ఖోఖో, తదితర పోటీలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. కనుక మండలంలోని విద్యార్థినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

ఇంటర్వ్యూ

డంపింగ్ యార్డుకు స్థల పరిశీలన

తహసీల్దార్ , పెద్దకొత్తపల్లి



పెద్దకొత్తపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో చెత్త డంపింగ్ యార్డుల కోసం స్థలాలను పరిశీలించినట్లు తహసీల్దార్ అశోక్ తెలిపారు. మంగళవారం ఆయన 'సాక్షి'కి ఇంటర్వ్యూ ఇచ్చారు.

ప్రశ్న: మండలంలో ఎన్ని డంపింగ్ యార్డులు ఏర్పాటు చేశారు.

జ: మండలంలో 17గ్రామ పంచాయతీల్లో 17చెత్త డంపింగ్ యార్డులకు 14వాటికి స్థలాలను గుర్తించాం. మూడు గ్రామాల్లో స్థలాలను గుర్తించాల్సి ఉంది.

ప్రశ్న: సాదాబైనామాలకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి?

జ: సాదాబైనామాకు 1380 దరఖాస్తులు వచ్చాయి. 1040 దరఖాస్తులను పరిశీలించాం. మిగతా వాటిని తిరస్కరించాం.

ప్రశ్న: వీఆర్‌ఓలు అందుబాటులో లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

జ: గ్రామాల్లో వీఆర్‌ఓలు అందుబాటులో లేకుంటే తన దృష్టికి తీసుకువస్తే ఆ వీఆర్‌ఓలపై శాఖపరమైన చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న: మండలంలో ఎన్ని ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది.

జ: మండలంలోని 34 గ్రామాల్లో 101ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది.ఆక్రమణకుగురికాకుండా వీఆర్‌ఓలు రాళ్లను పాతించాలి.

ప్రశ్న: తహసీల్దార్ కార్యాలయానికి సొంత భవనం లేక ఇబ్బందులు పడుతున్నారు?

జ: భవన నిర్మాణానికి జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైన వెంటనే భవన నిర్మాణం చేపడుతాం.

వృథాగా నీరు



సంపు నుంచి వృథాగా కారుతున్న నీరు

కల్వకుర్తి రూరల్: కల్వకుర్తి పట్టణంలో తీవ్ర నీటి కొరత ఏర్పడడంతో రూ.లక్షలు వెచ్చించి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. ట్యాంకర్ల ద్వారా తెచ్చిన నీటిని సంపులో నింపి వదులుతున్నారు. సంపులో పోసిన నీరు కారుతూ వృథాగా పోతున్న పంచాయతీ సిబ్బంది పట్టించుకోకపోవడం బాధాకరం.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440779792

మట్టి గణపతే మేలు

- పీఓపీ, రసాయనాలు, రంగుల విగ్రహాలు వద్దు
- చిన్నలోపం.. ప్రకృతికి శాపం
- పర్యావరణానికి ముప్పు
- కొరవడిన అధికారుల ప్రచారం

కల్వకుర్తి రూరల్: అత్యంత వైభవంగా నిర్వహించే వినాయకచవితి ఉత్సవాలకు పట్టణం ముస్తాబవుతోంది. గల్లిగల్లీలో ఏర్పాటు చేస్తున్న వేడుకల్లో వినాయక విగ్రహాలు కొలువుదీరుతాయి. ఈ ఉత్సవాలు జరిగేంత వరకు ఊరంతా పండుగే. ఇంటింటి సందడే. ఎంతో సందడిగా సాగే ఈ సంబరాన్ని మాటలతో వర్ణించలేం. అయితే ఇంత పెద్ద పండుగ నిర్వహణలో ఒక చిన్న లోపం. ఇది కాస్తా పెరిగి పెద్దదై ప్రకృతికీ శాపంగా మారుతోంది. విగ్రహాల తయారీకి రంగులు, రసాయనాలు వాడుతున్నారు. ఈ విగ్రహాలు ప్రతిష్ఠిస్తే జరిగే అనర్థాలపై అధికారులు ఏమాత్రం ప్రచారం చేయడం లేదు.

తెరమీదకు కాలుష్యం

వినాయక చవితి పండుగ వెనుక ఉన్న ప్రకృతి విధానమైన సూత్రాలు, పర్యావరణ పరమైన విలువలు, ప్రాశస్త్యమే తెర మరుగైపోయి, ప్రకృతి విపత్తులు, కాలుష్యం తెరమీదకు వస్తున్నాయి. ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. సహజసిద్ధమైన ప్రకృతి వినాయకుడి ప్రతిమలను పూజించే భాగ్యం ప్రజలకు ఎప్పుడో దూరమయింది. ప్రస్తుతం రంగులు, రసాయనాలతో హంగులు అద్దిన విగ్రహాలకు పూజలు చేయాల్సిన దుస్థితి. వీటితో నిమజ్జనం చేసే చెరువుల్లోని నీరు కూడా కాలుష్య కాసారంగా మారబోతోంది.

మట్టి విగ్రహాలను పూజిద్దాం

అయితే ఈసారి ఇందుకు భిన్నంగా మ ట్టి వినాయక విగ్రహాలకు పూజలు చేద్దాం. మండపాన్ని పచ్చటి ఆకులతో అలంకరిద్దాం. రణగొణ ధ్వనులను వీడి భజనలు చేద్దాం. ఆధ్యాత్మికను పెంపొందిద్దాం. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతిఒక్కరూ ఇందుకు సహకరిం చాలి. డబ్బులను ఆదా చేయడంతో పాటు భావితరాలకు బతుకుపై భరోసా ఇచ్చిన వాళ్లమవుతాం. అయితే ఆచరణలో మాత్రం ఎవరూ అమలు చేయడం లేదు. వీటిపై అధికారులు ఏమాత్రం ప్రచారం చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి.



అమ్మకానికి సిద్ధంగా గణపతులు

600 విగ్రహాల ఏర్పాటు

కల్వకుర్తి పట్టణంతో పాటు మండలంలోని 21 గ్రామాల్లో 600 నుంచి 1000 వరకు రసాయన వస్తువులతో తయారు చేసిన వినాయక విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. చెరువుల్లో నిమజ్జనం చేసిన గణపతుల నుంచి వెలువడిన రసాయన పదార్థాలతో కూడిన తాగునీటిని తాగిన పశువులు రోగాలబారిన పడిన పరిస్థితులు కల్వకుర్తిలో చోటు చేసుకొన్నాయి.

న్యూస్ బాక్స్

జాతీయస్థాయి కరాటేలో విద్యార్థుల ప్రతిభ



అభినందిస్తున్న ఉపాధ్యాయులు

వెల్దండ: స్థానిక మోడల్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థినులు జాతీయ స్థాయి కరాటే పోటీలో ప్రతిభ కనబరిచారు. ఈనెల 20న జడ్చర్లలో సీఎల్ఆర్ ఆల్‌స్టైల్ కరాటే, కుంగ్‌ఫూ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీలో పాఠశాలలో 9వ తరగతి విద్యార్థిని ఇస్లావత్ అనితకు బంగారు పతకం, ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థినులు అనుషా, మౌనిక వెండి పతకాలను సాధించారు. వీరిని ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పిన్సిపాల్ పుష్పలత, వైస్‌ప్రిన్సిపాల్ రాధాకిషన్, మాస్టర్ కుమార్, పీఈటీ రవీందర్, అధ్యాపకులు ఉన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక

వెల్దండ: మండలంలోని కొట్ర గ్రామంలో మంగళవారం విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సత్యం, ఉపాధ్యక్షులుగా వెంకటేష్, శివకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా పవన్, కోశాధికారిగా శ్రీనువాసులు, సహాయ కార్యదర్శులుగా శేఖరయ్య, అంతయ్య, రామాచారి, ప్రచార కార్యదర్శిగా లక్ష్మణ్‌చారి, హరీశ్, గౌరవ అధ్యక్షులుగా రామలింగం, యాదయ్యతో పాటు మరో10మందిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్, రాజుచారి, అంజయ్యచారి తదితరులు ఉన్నారు.

ఘనంగా రమేష్‌బాబు జన్మదిన వేడుకలు

వెల్దండ: మండల కేంద్రంలో వాసవీక్లబ్, ఆర్యవైశ్య సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం వాసవీక్లబ్ జిల్లా గవర్నర్ జూలురి రమేష్‌బాబు జన్మదిన వేకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్‌కట్ చేసి సభ్యులు పంచుకున్నారు. కార్యక్రమంలో నాయకులు బచ్చు రామకృష్ణ, పూరి రమేష్, వజ్రం, ఉప్పు శ్రీను, రాజయ్య, శివకుమార్, రాజు, శ్రీను, సంతోష్, అనిల్, సంతోష్ తదితరులు ఉన్నారు.

చిన్నారులకు ఎంఆర్ టీకాలు

ఊర్కొండ: మండలంలోని జగబోయిన్‌పల్లి, నర్సంపల్లి, గుణగుంట్లపల్లి, ఇప్పపహాడ్, అమ్మపల్లి తండా, రేవల్లి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలోని 600మంది విద్యార్థులకు మంగళవారం వైద్యసిబ్బంది ఎంఆర్ టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ టీకాలు 9నెలల నుంచి 15ఏళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా వేయించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు వరలక్ష్మి, శోభరాణి, హెల్త్ అసిస్టెంట్ రాంచంద్రారెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కోనేటిపూర్‌లో..

వంగూరు: మండలంలోని కోనేటిపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం వైద్యసిబ్బంది ఎంఆర్ టీకాలు వేశారు. ఈ సందర్భంగా హెల్త్ అసిస్టెంట్ మేషక్ మాట్లాడుతూ ఈ టీకాలను ప్రతి ఒక్కరూ విధిగా వేయించుకోవాలని ఆయన కోరారు.



విద్యార్థులకు టీకాలు వేస్తున్న వైద్యసిబ్బంది

'మిషన్ భగీరథ'పై అవగాహన



ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఊర్కొండ: మిషన్ భగీరథపై సర్పంచులు, కాంట్రాక్టర్లకు మంగళవారం మండల కేంద్రంలో అధికారులు అవగాహన కల్పించారు. ఈ పథకం ద్వారా ప్రజల దాహార్తిని తీర్చేందుకు మహాయజ్ఞంగా చేపడుతున్న ఇంట్రా విలేజ్ పైపులైన్, నీటితో ఇంటర్నెట్ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా డ్యూరాలైన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఈ నాగమణి, వివిధ గ్రామాల సర్పంచులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



కల్వకుర్తి రూరల్: ఫీజురీయింబర్స్‌మెంట్ నిధులు సకాలంలో విడుదల చేయకపోవడంతో సంబంధిత కాలేజీలు విద్యార్థులు కోర్సు పూర్తి చేసినా సర్టిఫికేట్లు ఇవ్వడం లేదు. దీంతో విద్యార్థులు అటు ఉన్నత చదువులకు, ఇటు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకునే అవకాశం లేకుండా పోతోంది. నిధుల విడుదలలో ప్రభుత్వం ఆలస్యం చేయకుండా సకాలం లో నిధులు విడుదల చేయాలి. – శివకుమార్‌రెడ్డి, ఎంబీఏ, విద్యానగర్ కాలనీ

రుణాల మంజూరు ఎప్పుడు?



కల్వకుర్తి రూరల్: బీసీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకొన్నాను. రుణం మంజూరుకు ఎంపికయ్యాను. రెండేళ్లు దాటిపోయింది. ఇంకా రుణం చేతికందలేదు. రుణం ఇస్తారా, ఇవ్వరా. వెంటనే బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రుణాలు విడుదల చేయాలి.– సుమన్, నిరుద్యోగి, తాండ్ర

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో





కల్వకుర్తిలో..

పార్థసారధి :నేనే రాజు నేనే మంత్రి
అశోక : జయ జానకి నాయక
నేషనల్ : లై

ఎస్సీసెల్ గ్రామ కమిటీ ఎన్నిక

కల్వకుర్తి రూరల్: మండలంలోని ముకురాలలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మల్లయ్య, ఉపాధ్యక్షులుగా స్వామి, ప్రధాన కార్యదర్శులుగా పరశురాములు, వెంకటయ్యను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మల్లేపల్లి జగన్, రాహుల్, శ్రీపతి, తిరుపతిరెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



మాట్లాడుతున్న ఎంపీపీ భాగ్యలక్ష్మి

వంగూరు: అన్ని రంగాల అభివృద్ధే టీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ భాగ్యలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గణేష్‌రావు తెలిపారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మిషన్ భగీరథ పేరుతో తాగునీరు, మిషన్ కాకతీయ పేరుతో చెరువుల పునరుద్ధరణతోపాటు ప్రాజెక్టులను పూర్తిచేసి సాగునీరు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్విరామంగా కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు. మండలంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వారు వివరించారు. సమావేశంలో రమేష్‌గౌడ్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం.. ప్రాణదానం

వాసవీ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు



రక్తదానం చేస్తున్న ఆర్యవైశ్యసంఘం నాయకుడు మనోహర్



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న నరేందర్‌రెడ్డి

కల్వకుర్తి: సమాజంలో నేడు ఎంతో మంది ప్రమాదాల బారిన పడిన సమయంలో రక్తం అందక ప్రాణాలు సైతం కోల్పోతున్నారని, అలాంటి వారి ప్రాణాలను నిలిపేందుకు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని వాసవీక్లబ్ వి102ఏ గవర్నర్ రమేష్‌బాబు కోరారు. మంగళవారం వాసవీ క్లబ్ కల్వకుర్తి, ఆమనగల్లు లయన్స్ క్లబ్, ఆర్యవైశ్యసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా రక్తదానంతో జరిగే ప్రయోజనాలను రమేష్‌బాబు వివరించారు. 18ఏళ్ల నుంచి 60ఏళ్లలోపు ఎవరైనా రక్తం దానం చేయవచ్చని చెప్పారు. రక్తదానం చేసిన వారికి అనువైన సమయంలో రక్తమిచ్చేందుకు బ్లడ్‌బ్యాంక్ ద్వారా కార్డును జారీ చేస్తారని చెప్పారు. పట్టణంలోని సాయిడిగ్రీ, సీబీఎం , వైఆర్‌ఎం కళాశాలల విద్యార్థులు, ఆర్యవైశ్య యువజన సంఘం కార్యకర్తలు 102మంది హాజరై రక్తదానం చేశారు. కార్యక్రమంలో వాసవీ, లయన్స్ క్లబ్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, నాయకులు కలిమిచెర్లగోపాల్, సత్యం, ప్రభాకర్, శివజగదీశ్వర్, మనోహర్, రాంచంద్రారెడ్డి, చంద్రయ్య, కొండూరు గోవర్ధన్, మనోహర్, శ్రీనివాస్, శేఖర్, రాజు, నరేష్, రాంబాబు, ఆనంద్, ప్రశాంత్, స్వాతి, రేణుక, నీలవేణి, తదితరులు పాల్గొన్నారు.

తిమ్మరాసిపల్లిలో వైద్యశిబిరం

కల్వకుర్తి రూరల్: మండలంలోని తిమ్మరాశిపల్లిలో ఆమనగల్లు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరాన్ని లయన్స్ డిస్ట్రిక్ గవర్నర్ సందడి నరేందర్‌రెడ్డి ప్రారంభించారు. శిబిరంలో 250మంది షుగర్ పేషెంట్లు, 230మంది కంటిపరీక్షలు, 300మందికి సాధారణ పరీక్షలు, 200మందికి డెంటల్‌పరీక్షలు చేశారు. కార్యక్రమంలో క్లబ్ మాజీ గవర్నర్ రమేష్‌బాబు, చెన్నకిషన్‌రెడ్డి, ఆమనగల్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కండెసత్యం, కార్యదర్శి మోహన్‌రెడ్డి, కోశాధికారి మధుసూదన్ రెడ్డి, లయన్స్ జిల్లా చైర్మన్ అంజయ్య, రాంరెడ్డి, సునంద, హెల్త్‌క్యాంప్ చైర్మన్ దామోదర్‌రెడ్డి, బండెలరాంచంద్రారెడ్డి, జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటాలి.. సంరక్షించాలి



మొక్క నాటుతున్న డీఎస్పీ రమాకాంత్‌రావు

వెల్దండ: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో నాటిన ప్రతి మొక్కను రక్షించాలని కల్వకుర్తి డీఎస్పీ రమాకాంత్‌రావు పేర్కొన్నారు. మంగళవారం చారకొండ పోలీస్‌స్టేషన్ ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ హరితహారంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ పోచయ్య, పోలీస్‌సిబ్బంది తదితరులు ఉన్నారు.

సుద్దకల్‌లో హరితహారం

కల్వకుర్తి రూరల్: మండలంలోని సుద్దకల్, లింగసానిపల్లిలో మంగళవారం హరితహారం నిర్వహించారు. ఎస్‌ఐ జలంధర్‌రెడ్డి ఆయా గ్రామాల పరిధిలోని చెరువుల గట్లు, రైతుల పొలాల్లో 700మొక్కలు నాటారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు విద్యార్థిని ఎంపిక

వెల్దండ: చారకొండ మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని పూజశ్రీ రాష్ట్రస్థాయి కరాటేలో ప్రతిభ కనబర్చింది. ఈనెల 21న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జిల్లాస్థాయి కరాటే పోటీలు నిర్వహించారు. పూజశ్రీ ప్రతిభ కనబర్చడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గురువయ్యగౌడ్, రాము తదితరులు హర్షం వ్యక్తంచేశారు.

'మంత్రిని విమర్శించడం ఎమ్మెల్యేకు తగదు'

కల్వకుర్తి రూరల్: రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి జూపల్లికృష్ణారావుపై కల్వకుర్తి ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి విమర్శలు చేయడం తగదని టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు విజయ్‌గౌడ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు జిల్లెల రాములు అన్నారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే చిల్లరరాజకీయాలు మానుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పం చులు కుర్మిద్ద దామోదర్‌గౌడ్, ఎల్లికట్ట రాకేష్‌శర్మ, పాండుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ: ప్రత్యేక తెలంగాణ వద్దన్న నీకు, ప్రత్యేక రాష్ట్రం కోసం మంత్రి పదవులను త్యాగం చేసిన జూపల్లి కృష్ణారావుపై అసత్య ఆరోపణలు చేయడం విడ్డూరమని కల్వకుర్తి ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డిపై టీఆర్‌ఎస్ నేతలు ఎంపీపీ రాజశేఖర్, మాజీ వైస్‌ఎంపీపీ సాంబయ్యగౌడ్, హైజాక్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఈశ్వరయ్య మండిపడ్డారు. మంగళవారం వెల్దండలో టీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో నాయకులు పుట్టరాంరెడ్డి, హన్మంత్‌నాయక్, హరికిషన్‌నాయక్, ఆనంద్, జంగయ్య, శ్రీనుగౌడు, యాదగిరి తదితరులు ఉన్నారు.

తాగునీటి ఎద్దడి తీర్చాలని నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న యువకులు

వంగూరు: మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొన్నా ఎవరూ పట్టించుకోవడం లేదని మంగళవారం గ్రామ యువకులు ఖాళీ బిందెలతో మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఎస్సీ కాలనీలో నాలుగు నెలల నుంచి నీటిఎద్దడి తీవ్రంగా ఉందని వారు వావేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వెంకటయ్య, శ్రీను, చెన్నయ్య, నిరంజన్, మల్లేష్, క్రాంతి, గెల్వయ్య, శ్రీశైలం పాల్గొన్నారు.

Zone Guide

నేడు నేత్ర వైద్యశిబిరం

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఆమనగల్లు లయన్స్ క్లబ్, కల్వకుర్తి వాసవీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కంటి వైద్యసహాయకులు బావండ్లవెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

సామూహిక సెలవుల కోసం దరఖాస్తు

కల్వకుర్తి రూరల్: రెవెన్యూ డివిజన్, తహసీల్దార్ కార్యాలయంలో పని చేస్తున్న సీపీఎస్ ఉద్యోగులు మంగళవారం సెప్టెంబర్ ఒకటిన సామూహిక సెలవు కోసం తహసీల్దార్ మంజులకు దరఖాస్తు చేసుకొన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో రాఘవేందర్, శిధర్‌రావు, రమేష్, పుల్లయ్య, శైలజ,రాజేష్, రవూఫ్, సత్యం ఉన్నారు.

పోస్టల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

వంగూరు: పోస్టల్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని టీడీపీ అచ్చంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ చారకొండ వెంకటేష్ అన్నారు. మంగళవారం పెన్షన్ విధానం అమలుచేసి, ఉద్యోగభద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తున్న పోస్టల్ ఉద్యోగులకు ఆయన మద్దతు పలికారు. కార్యక్రమంలో నాయకులు బాలస్వామిగౌడ్, జైపాల్‌రెడ్డి, పాండు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

పశువులలో రోగాలు నివారించాలి

శ్రీనివాసరావు, ఏడీ. పశుసంవర్ధక శాఖ

(అంశం : పాడిపరిశ్రమ)



కల్వకుర్తి రూరల్: కల్వకుర్తి ప్రాంతంలో చాలామంది రైతులు పాడిపరిశ్రమను జీవనధారంగా చేసుకొన్నారని పశు సవంవర్ధక శాఖ ఏడీ శ్రీనివాసరావు తెలిపారు. ఆ పశువులకు వివిధ రకాల వ్యాధులు సోకకుండా చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధులు రాకుండా ఉంటాయని ఆయన మంగళవారం సాక్షికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు.

ప్రశ్న: పశువైద్య కేంద్రం పరిధిలో ఎన్ని మండలాలున్నాయి ?

జవాబు: వెల్దండ, కల్వకుర్తి, ఊర్కొండ, చారకొండ, వంగూరు మండలాలు ఉన్నాయి.

ప్రశ్న: పశువైద్య స్థాయిని పెంచారా.?

జవాబు: ప్రస్తుతం కల్వకుర్తి పశువైద్యశాలను ప్రాంతీయ పశువైద్యకేంద్రంగా మార్పు చేశారు.

ప్రశ్న: సిబ్బంది కొరత ఉందా.?

జవాబు: ఏడీతో పాటు ఐదు మంది ఉద్యోగులు ఉండాల్సి ఉంది. ఒక్కరి కొరత ఉంది.

ప్రశ్న: పశువులకు ప్రస్తుతం వచ్చే వ్యాధులేవి ?

జవాబు: ప్రస్తుతం వర్షాకాలం కావడంతో తైలేరియా, పొదువవాపు వ్యాధి సంబంవించే అవకాశాలున్నాయి.